నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

ఆదివారం 1 మార్చి 2026

పేజీలు 21

టి-20 బెట్టింగ్‌కు కొత్త రాజా

బెట్టింగుల్లో నయా ట్రెండ్.. బంపర్ బొనంజా అంటూ యాప్ల ప్రమోషన్.. నిలువునా ముంచుతున్న ఆఫర్లు, ఆకర్షణలు..బెట్టింగ్ యాప్లను నమ్మితే ఉన్నదంతా గోవిందా.. ఆఫర్ల పేరుతో జనాన్ని బురిడీ కొట్టిస్తున్న వైనం.. మ్యాచ్ విన్నింగ్,టాస్, స్కోర్పై పందేలు.. వ్యసనపరులే టార్గెట్.. బెట్టింగ్ మాఫీయాకు కాసుల వర్షం.. ఆర్థిక కష్టాలు తెచ్చిపెడుతున్న టెక్నాలజీ.. ఉమ్మడి జిల్లాలో టీ-20 క్రికెట్ బెట్టింగుల జోరు. చిత్తూరు జిల్లా వి.కోట టీ-20 ప్రపంచ కప్పు వచ్చిందంటే బెట్టింగ్ మాఫియా రెచ్చిపోతుంది. సామాన్య ప్రజలను బెట్టింగ్ ఊబిలోకి నెట్టి ఎంతోమంది ఆత్మహత్యలు చేసుకోవడానికి ఈ బెట్టింగ్ మాఫియా కారణమవుతోంది.ఆన్లైన్ బెట్టింగ్ కారణంగా ఇలాంటి ఘటనలు ప్రతి రోజూ ఉమ్మడి తిరుపతి చిత్తూరు జిల్లాలో ఏదో మూలన జరుగుతూనే ఉన్నాయి. టీ-20 ప్రపంచ పోటీలు ప్రారంభమైన నేపథ్యంలో బెట్టింగ్ మాఫియా దుశ్చర్యలపై ప్రత్యేక కథనం..

5 లో..

కొన్ని బెట్టింగ్ యాప్లు డిపాజిట్పై బోనస్లు,లాస్ అమౌంట్ పై బోనస్లతో ఆకర్షిస్తున్నాయి. బోనస్ పేరు చూడగానే చాలామంది ఓ సారి ట్రై చేద్దామనే ఉద్దేశంతో బెట్టింగ్ ఊబిలోకి దిగుతున్నారు.తాజాగా ఐపీఎల్ సీజన్ రావడంతో 50 శాతం రిఫండ్ పేరుతో కొన్ని యాప్లు ఆఫర్లు ప్రకటిస్తున్నాయి.వాటిని నమ్మితే నిలువుగా మోసపోవడం తప్పా..పావలా లాభం లేదనే విషయాన్ని గుర్తించాలి.ఐపీఎల్ 2026 బోనస్ ఆఫర్లతో ఆకర్షిస్తున్న ఆన్లైన్ బెట్టింగ్ యాప్లు నమ్మితే గోవిందా.. గోవిందా.

రిజిస్ట్రేషన్లకు యజమాని ఆధార్, సెల్ నెంబర్ తప్పనిసరిగా పొందుపరచండి

- డి.కె.టి., ప్రభుత్వ, భూముల రిజిస్ట్రేషన్ లో తగు జాగ్రత్తలు పాటించండి
- కమిషనర్ ఎన్.మౌర్య

తిరుపతి బ్యూరో, మేజర్న్యూస్ : భూములు రిజిస్ట్రేషన్ బదిలీ ప్రక్రియలో సంబంధిత యాజమాని ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య రిజిస్ట్రేషన్, నగరపాలక సంస్థ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కమిషనర్ కార్యాలయంలో నగరంలో భూములు రిజిస్ట్రేషన్, ఆటో మ్యూటేషన్ తదితర అంశాలపై జిల్లా రిజిస్టర్, సబ్ రిజిస్ట్రార్లు, మునిసిపల్ రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బందితో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భూముల రిజిస్ట్రేషన్ ఆటో మ్యూటేషన్ ప్రక్రియలో కొన్ని సాంకేతిక ఇబ్బందులు ఉన్నట్లు మా దృష్టికి వచ్చిందని తెలిపారు. సాధారణంగా భూములు బదిలీ ప్రక్రియలో

మిగతా 5 లో..

8 లో

శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ

సూళ్లూరుపేట ఆర్డీఓ కార్యాలయంలో ఏసీబీ మెరుపు దాడులు: ముగ్గురు అరెస్ట్

సూళ్లూరుపేట, మేజర్న్యూస్: సూళ్లూరుపేట రెవెన్యూ డివిజనల్ కార్యాలయంఆర్డీఓ ఆఫీస్ అవినీతి గుట్టును అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు శనివారం రట్టు చేశారు. గత కొంతకాలంగా ఈ కార్యాలయంలో సాగుతున్న అవినీతి అక్రమాలపై వరుస ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో ఏసీబీ అధికారులు మెరుపు దాడులు నిర్వహించి అధికారుల అవినీతిని సాక్ష్యాధారాలతో పట్టుకున్నారు. అడంగల్ పేరు మార్పు కోసం లంచంవరదయ్యపాలెం మండలానికి చెందిన పూర్ణచంద్ర అనే రైతు, గ్రామ పొరంబోకు భూమికి సంబంధించి అడంగల్లో పేరు మార్పు (కరెక్షన్) కోసం అధికారులను ఆశ్రయించారు. అయితే, ఈ పని పూర్తి చేసేందుకు అధికారులు భారీగా లంచం డిమాండ్ చేశారు. చివరకు సీ.సీ కి మధ్యవర్తిగా వ్యవహరిస్తున్న మెకానిక్ వెంకట సుబ్బయ్య ద్వారా 40 వేల రూపాయల నగదు తీసుకుంటుండగా

మిగతా 2 లో..

5 లో

బయో-మెడికల్ వ్యర్థాల వల్ల ప్రజారోగ్యానికి పర్యావరణానికి కలిగే ప్రమాదాలను తగ్గించాలి

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

8 లో

తెప్పపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారి విహారం

కార్పొరేట్ విద్యా సంస్థల వేధింపులకు అడ్డుకట్ట లేదా?

- శ్రీచైతన్య ఏజీఎం వేధింపులకు ప్రిన్సిపల్ బలి!
- సిబ్బందికి గుదిబండగా రవాణ
- వెలుగులోకి ఆత్మహత్య లేఖ
- ఏజీఎంను తక్షణమే అరెస్ట్ చేయాలి!
- సమగ్ర విచారణ జరపాలి

8 లో..

పిల్లలకు పరిశోధనలపై ఆసక్తి పెంచాలి

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: చిన్నతనం నుంచి పిల్లలలో విద్యతోపాటు నూతన పరిశోధనలపై ఆసక్తిని పెంచా లని ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు, ఇంపాక్ట్ రీజినల్ ప్రెసిడెంట్ తహసునిసా బేగం సూచించారు. కొర్లగుంట లోని మోడల్ ప్రైమరీ స్కూల్‌లో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాదర్ భాష, ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులు 70కి పైగా సైన్స్ నమూనా ప్రయోగాలను ప్రదర్శించారు. విద్యార్థులు తల్లిదండ్రులు ప్రయోగశాలను సందర్శించి పిల్లల సృజనాత్మకతను కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని ఎదుగుతున్న పిల్లల్లో శాస్త్రీయ దృక్పథం అవలంబించేలా చూడాలని, వారిలో మానసిక బలహీనతలు ఏర్పడకుండా సోషల్ మీడియాకు బానిసలు కాకుండా పర్యవేక్షించాలన్నారు. మూఢనమ్మకాలను పోగొట్టి కుల ప్రస్తావన లేకుండా చూడాలన్నారు. మాదక ద్రవ్యాలు నేటి సమాజాన్ని పట్టిపీడిస్తున్నాయని, వాటికి దూరంగా మానవతా శాస్త్రీయ దృక్పథంతో రాబోయే తలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరికీ ఉందన్నారు. ప్రాథమిక దశలోనే విద్యార్థులను ప్రోత్సహించి సైన్సు రంగంలో రాణించేలా చర్యలు తీసుకుంటున్న అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు. అనంతరం అతిథులచే విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఖాదర్ భాషా, పాఠశాల ఉపాధ్యాయులు పి.సరిత, ఎస్ జె శ్రీనివాసన్, ఎస్.సాయి సుష్మ, నిర్మల, జి కుష్బూ, ఏసి సుజాత, ఆర్ కల్పన విద్యార్థులను పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి టైలర్‌లకు అండగా ఉంటాం..ఎమ్మెల్యే బొజ్జల

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముత్యాలమ్మ గుడి వీధి కోర్టు సమీపంలో ఉన్న శ్రీకాళహస్తి టైలర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం వద్ద టైలర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హాజరై, టైలర్స్ కార్యాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం టైలర్ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ టైలర్ సోదర సోదరీమణులు నైపుణ్యాభివృద్ధి సాధించి, ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు. టైలర్స్ సంక్షేమానికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని అధ్యక్షులు తోట్టాంబేడు బాలయ్య, ఉపాధ్యక్షులు చెంజి సుబ్రహ్మణ్యం (మణి), మౌలా, రమేష్, కార్యదర్శి చెంగయ్య, ఖజాంచీ చరణ్ టైలర్, గౌరవ కమిటీ సభ్యులు పోలూరు శ్రీనివాసులు రెడ్డి, జీవి అమర్నాథ్ తదితరులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిథులు లీగల్ అడ్వైజర్ కంద్రిగ ఉమా, పట్టణ టీడీపీ అధ్యక్షులు విజయ్ కుమార్, మునిరాజు నాయుడు, చెంచయ్య నాయుడు, అంజూరు చక్రధర్. జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు. టైలర్ సోదర సోదరీమణులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

శ్రీమాతంగీశ్వరస్వామి సేవలో కూరపాటి శంకర్ రెడ్డి

సత్యవేడు, మేజర్‌న్యూస్: తిరుపతి జిల్లా సత్యవేడు పట్టణంలో శ్రీమాతంగిశ్వరస్వామి ఆలయాన్ని నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డి నేటర్ కూరపాటి శంకర్ రెడ్డి సందర్శించారు. శనివారం స్థానిక టిడిపి నాయకులతో కలిసి శ్రీమాతంగిశ్వరస్వామి వారి సేవలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఆలయ అర్చకులు చంద్ర స్వామి శంకర్ రెడ్డి చేతుల మీదుగా పూజలు జరిపించారు. అనంతరం చంద్రస్వామి కూరపాటి శంకర్ రెడ్డి,నాయకులకు పూలమాలలు వేసి ఆశీర్వదించారు. అయితే ప్రస్తుతం శ్రీమాతంగిశ్వరస్వామి ఆలయంలో పునర్నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. గతంలో ఈ ఆలయం మరమ్మతులకు గురి కావడంతో స్థానిక భక్తులు కొందరు దీనిపై దృష్టి సారించారు. ఈ క్రమంలో దాతల విరాళాల సొమ్ముతో ప్రధాన ఆలయంతో పాటు,ఉప ఆలయాల నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పులిచెర్ల మోహన్ రెడ్డి, బాలసుందరం రెడ్డి,మురళి రెడ్డి,మోహన్ రెడ్డి,సునీల్ జైన్,సింగిల్ విండో చైర్మన్ మోహన్ శివయ్య,శంకరయ్య, పామాంజి వాసు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ టైలర్స్ డే

పుంగనూరు, మేజర్ న్యూస్: పట్టణంలో టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ డే ను శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణ పురవీధులలో టైలర్స్ డే బ్యానర్ తో టైలర్స్ యూనియన్ వర్ధిల్లాలి టైలర్స్ ఐకమత్యంగా ఉండాలంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ సర్కిల్ నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. టైలర్స్ అసోసియేషన్ నాయకుడు మధు మాట్లాడుతూ ఈరోజు అంతర్జాతీయ టైలర్స్ డే ను మా టైలర్ల అందరూఎంతో ఆనందోత్సాహంతోఐక్యమత్యంతో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో టైలర్ అసోసియేషన్ అధ్యక్షుడు శివానంద, కార్యదర్శి, మధు,, శివశంకర్, సూరి, సురేష్, హరి, శ్రీనివాసులు, సుబ్బు, ఓబుల్ రెడ్డి, ముని రాజా, రెడ్డి, సురేంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

తడ పెరియవట్టు జాతీయ రహదారిపై వ్యక్తి దారుణ హత్య

తడ, మేజర్ న్యూస్: తడ మండలం పెరియవట్టు జాతీయ రహదారి వద్ద ప్రభాకర్ అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. తడ పోలీసుల వివరాల మేరకు. పంచర్ షాప్ నిర్వహిస్తున్న ప్రభాకర్ పై దినేష్ అనే వ్యక్తి అతని స్నేహితులతో కలిసి విచక్షణారహితంగా హత్య చేశారని. దినేష్ అనే వ్యక్తి దాబా వద్ద గొడవ చేస్తుండడంతో ప్రభాకర్ సముదాయించి పంపించినందుకు కక్షగట్టి కత్తులతో విచక్షణారహితంగా నరికి హత్య చేశారని. ప్రభాకర్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు . వీరిరువురికి పాత ఘటనలు ఏవైనా కారణమా అని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

ప్రజా సంక్షేమమే మా కూటమి ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: శ్రీకాళహస్తి పట్టణం 8 వ వార్డులో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఎమ్మెల్యే బుద్ధుల వెంకట సుధీర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు జి విజయ్ కుమార్ పంపిణీ చేయడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటో తేదీనే, రూపాయి అవినీతి లేకుండా, లబ్ధిదారుల ముంగిటకే పింఛన్ చేరవేయడం మా బాధ్యతగా భావిస్తున్నాం. ఆ అవ్వాతాతల ముఖంలో కనిపిస్తున్న చిరునవ్వు, వారు ఇచ్చే ఆశీస్సులే మాకు నిజమైన విజయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు. ప్రభుత్వ అధికారులు పాల్గొని ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా చూశారు.

శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా సైన్స్ డే వేడుకలు

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: శ్రీకాళహస్తి పట్టణం జయరాం రావు వీధిలోని శ్రీ చైతన్య పాఠశాలలో సార్ సివి రామన్ ఆవిష్కరించిన రామన్ ఎఫెక్ట్ డే సందర్భంగా సైన్స్ డే ని ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తారు. విద్యార్థులందరూ తమ సైన్స్ ప్రాజెక్ట్ తో క్విజ్ డ్రాయింగ్ వ్యాసరచన, కాంపిటీషన్లోలో సైన్స్ ఎక్స్పోలో పాల్గొని విజేతలుగా బహుమతులు పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ లెక్చరర్స్ లక్ష్మి ప్రసన్న, రుద్రమ్మ, సౌమ్య మరియు నాయక్ తదితరులు పాల్గొని పిల్లలు చేసిన ప్రాజెక్టులను పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం సురేష్ పాల్గొని మాట్లాడుతూ సైన్స్ జీవితంలో భాగం కావాలి సమాజంలో శాస్త్రీయ దృఢత్వం పెరగాలి అని సూచించారు.

సూళ్లూరుపేట ఆర్డీఓ కార్యాలయంలో ఏసీబీ మెరుపు దాడులు: ముగ్గురు అరెస్ట్

మొదటిపేజీ తరువాయి

ఏసీబీ అధికారులు రంగంలోకి దిగి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అధికారుల అదుపులోకి ముగ్గురు ని తీసుకున్నారు. ఈ దాడుల్లో భాగంగా ఏసీబీ అధికారులు కార్యాలయంలోని పలు కీలక ఫైళ్లు, భూ రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ప్రధానంగా ముగ్గురిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు: హేమంత్ (జూనియర్ అసిస్టెంట్) సిరాజ్ సీనియర్ అసిస్టెంట్ వెంకట సుబ్బయ్యమెకానిక్ మధ్యవర్తి)ఉన్నతాధికారుల పర్యవేక్షణఏసీబీ అడిషనల్ ఎస్పీ విమలకుమారి, డీఎస్పీ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ దాడులు కొనసాగుతున్నాయి. కార్యాలయంలోని ఇతర అధికారుల పనితీరుపై కూడా ఏసీబీ నిఘా పెంచింది. ఎవరైనా ప్రభుత్వ అధికారులు లంచం డిమాండ్ చేస్తే వెంటనే ఏసీబీకి ఫిర్యాదు చేసే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లు పంపిణీ

కుప్పం, మేజర్‌న్యూస్: కుప్పం మండల పరిధిలోని కృష్ణదాసనపల్లి పంచాయతి,వరమనూరు గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లను నియోజకవర్గ ఐ.టీడీపి ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలాజీ స్థానిక నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా ప్రధాన కార్యదర్శి నాగజ్యోతి మరియు ఆశ వర్కర్లు పాల్గొనడం జరిగింది.

టాస్క్ ఫోర్స్ ఎస్పీ (ఎన్‌సి) గా కులశేఖర్ బాధ్యతల స్వీకరణ

తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్: ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ (ఆర్ఎస్ఏఎస్టీఎఫ్) ఎస్పీ (ఎన్ సి) గా జె. కులశేఖర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇది వరకే ఎఎస్పీ గా టాస్క్ ఫోర్స్ కు అటాచ్మెంట్ లో విధులు నిర్వహిస్తుండగా, ఖాళీగా ఇన్న ఎస్పీ (ఎన్ సి)ని భర్తీ చేయడంలో భాగంగా నియామక ఉత్తర్వులు ప్రభుత్వం జారీ చేసింది. ఈమేరకు ఆయన శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ పీ. శ్రీనివాస్ ఐపీఎస్ ఆయనను అభినందించారు. ఇంకా డీఎస్పీలు వీ శ్రీనివాసరెడ్డి, ఎండీ షరీఫ్, ఆర్ఐ సాయి గిరిధర్, సీఐ ఖాదర్ భాషా, ఎస్ఐ రఫీ తదితరులు అభినందనలు తెలిపారు. తరువాత ఆయన టాస్క్ ఫోర్స్ హెడ్, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.

శ్రీకాళహస్తిలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు

- సీనియర్ టైలర్లకు సన్మానం, అన్నదానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: శ్రీకాళహస్తి పట్టణంలో 'టైలర్స్ డే' వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీని వాసులు తన కార్యాలయంలో ఈ వేడుక లను లాంఛనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన టైలర్ సోదరులు, సోదరీమణులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వృత్తిలో సుదీర్ఘ అనుభవం ఉన్న సీనియర్ టైలర్లను, మహిళా టైలర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. నవ్యాంధ్ర టైలర్ అసోసియేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు దివంగత విక్కీ నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చాన్ బాషా,కోటి, బాలసుబ్రమణ్యం, ఆవుల శ్రీనివాసులు, టైలర్ ,సుబ్రహ్మ ణ్యం, అశోక్,జప్రుల్లా, రాజా, సెల్వా, నాగ, సుబ్బరాయులు, నాగభూషణం, బాబు, రామాంజనేయులు, దస్తగిరి, కందసామి, చిన్న, మనోహర్, మురళి డి మురళి మస్తాన్ సుధా, వీరాస్వామి, మహిళ టైల ర్స్ పవిత్ర, ముని లక్ష్మి, అనూష,భార్గవి ,శాంతి ,హిమబిందు, మీనా, గిరిజ పాల్గొన్నారు.

వన వేణుగోపాల స్వామికి విశేష పూజలు

వెదురుకుప్పం, మేజర్‌న్యూస్: మండలంలోని దేవర గుడిపల్లి-ఆడారెడ్డిపల్లి సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాల స్వామికి విశేష పూజలు స్వామివారినిశనివారం ప్రత్యేకంగా అలంకరించారు.పాలాభిషేకం అత్యంత వైభవంగా జరిగింది. భక్తులు పాలాభిషేకంతో పాటు అభిషేక పూజలను నిర్వహించారు..స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలుతో పాటు అభిషేకం పూజలు చేశారు.భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. కార్యనిర్వహకుల్లు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయ స్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వహకులు శివకుమార్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ఉపాధి పని దినాలు 125 రోజులకు పెంపు

పాకాల, మేజర్ న్యూస్: ఉపాధి పని దినాలను నూరు రోజుల నుంచి 125 రోజులకు పెంచినట్లు పాకాల ఎంపీడీవో వాసుదేవరావు తెలిపారు. ఎంపీడీవో మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును వికసిత భారత్ జి రామ్ జిగా మార్పు చేశారని మార్చి 25వ తేదీ వరకు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఆధునిక సాంకేతికత ద్వారా సమర్థవంతంగా పథకం అమలు చేస్తామన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ నిబద్ధత పనిచేయాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవన్నారు.

పాకాల సీఐగా గోవిందు బాధ్యతలు

పాకాల, మేజర్ న్యూస్: పాకాల సీఐగా బాధ్యతలు చేపట్టారు. తిరుపతి రూరల్ మండలం ఎం ఆర్ పల్లి పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై పాకాల కు వచ్చారు. సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతలు పరిరక్షణ కోసం తన వంతు కృషి చేస్తానని చట్టాలను అధికమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కోడిపందాలు పేకాట అసాంఘిక కార్య కలాపాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కాగా పనిచేస్తున్న సిఐ సుదర్శన ప్రసాద్ తిరుపతి డిసిఆర్బికి బదిలీపై వెళ్లారు.

ఇంటింటికి పింఛన్ల పంపిణీ

తొట్టంబేడు . మేజర్ న్యూస్: తొట్టంబేడు గ్రామ పంచాయతీలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వంలో ప్రతి నెల ఒకట వ తేదీన పంపిణీ చేసే ఇంటింటికి పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఆదివారం కారణంగా ఒక రోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వారి ఇంటి వద్దకే వెళ్లి మర్యాదపూర్వకంగా నగదు అందజేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో తంగేళ్లపాలెం సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ ముదిరాజ్, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి అలియాస్ సుబ్రహ్మణ్యం,సచివాలయ సిబ్బంది అరుణ,భీమాల వెంకటేశ్వర్లు,టిడిపి యువత ఉపాధ్యాక్షుడు చందు,తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ ఆప్యాయతల మధ్య 'పేదల సేవలో' కార్యక్రమం

– ఏపీఐఐసి డైరెక్టర్ మల్లానూరు ప్రేమకుమార్

కుప్పం, మేజర్‌న్యూస్:ప్రేమ ఆప్యాయతల మధ్య 'పేదల సేవలో' కార్యక్రమంను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పేదల సేవలో కార్యక్రమంకు ప్రజల్లో విశేష ఆదరణ లభిస్తుందని ఏపీఐఐసి డైరెక్టర్ మల్లానూరు ప్రేమకుమార్ పేర్కొన్నారు. కుప్పం మండల పరిధిలోని మల్లానూరు ప్రాంతంలో ఇదివరకు ఇస్తున్న ఫెన్షన్ లతో పాటు క్రొత్తగా మంజూరైన వికలాంగుల ఫెన్షన్ లను వారి వారి ఇంటి వద్ద కే వెళ్లి ఏపీఐఐసి డైరెక్టర్ మల్లానూరు ప్రేమకుమార్ ,స్థానిక నాయకులతో కలిసి ఫించన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కో క్లస్టర్ విభూషన్,యూనిట్ ఇన్చార్జి దామోదర్,పంచాయతీ పార్టీ అధ్యక్షులు రమేశ్,బూత్ ఇంచార్జ్ లు నాగార్జున,జయప్రకాష్,సింగిల్ విండో డైరెక్టర్ అన్నాదురై,కె యస్ యస్ లు కిషోర్, ప్రసన్నకుమార్,కుట్ట,ప్రకాష్,రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ ఫలితాలు విడుదల

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: ఎస్వి ఆర్ట్స్ కళాశాల డిగ్రీ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ ఫలితాలను ఆ కళాశాల కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ పివి చలపతి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ వేణుగోపాల్ రెడ్డి శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈనెల 9 నుంచి 13 వరకు ప్రాక్టికల్, 16 నుంచి 23వ తేదీ వరకు థియరి పరీక్షలు నిర్వహించి మొదటి సెమిస్టర్ ఫలితాలను పది రోజుల వ్యవధిలోనే విడుదల చేయడం కళాశాలకు గర్వకారణం అన్నారు. డిగ్రీ మొదటి సంవత్సరం పూర్తి ఫలితాలలో 87% ఉత్తీర్ణత సాధించడంతోపాటు కొన్ని కోర్సులలో 100% ఫలితాలు నమోదు చేసుకోవడం విశేషం అన్నారు. అనంతరం ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డా॥ పి.వి.చలపతి, డిప్యూటి కంట్రోలర్స్ డా॥ కె. కామేశ్వర రావు, వి.రమేష్ ఎగ్జామినేషన్ సెల్ సభ్యులు చక్రవర్తి, నాగరాజు, శేషాద్రి, ప్రభాకర్, పురుషోత్తం నాయుడు, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బందిని అభినందించారు.

కూటమి ప్రభుత్వం సంక్షేమాభివృద్ధి ప్రభుత్వం : ఎమ్మెల్యే పాశం

గూడూరు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లలా ముందుకు వెళుతున్నట్లు ఎంఎల్ఏ డాక్టర్ పాశం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం ఉదయం పట్టణ పరిధిలోని గాంధీనగర్‌లో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సామాజిక భద్రతా పెన్షన్లు క్రమం తప్పకుండా అందిస్తూ అవ్వాతాతలు, అభాగ్యులకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. గాంధీనగర్‌లో టీడీపీ నాయుకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు బ్రహ్మ రథం పట్టి పూల వర్షం కురిపించి అభిమానం చాటారు. గాంధీ నగర్‌లో ఎమ్మెల్యే చేతుల మీదుగా పింఛన్ లు అందజేశారు. ఒకరోజు ముందుగానే పెన్షన్ అందడంతో అటు లబ్ధిదారుల్లోనూ, సెలవు దినం కలిసొచ్చినందుకు ఇటు ఉద్యోగుల్లోనూ రెట్టింపు ఉత్సాహం కనిపిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. కూటమి ప్రభుత్వం ఒకవైపు అభివృద్ధిని, మరోవైపు సంక్షేమాన్ని సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తోందని ఇది నిజమైన మంచి ప్రభుత్వం అని అయన కొనియాడారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ సంక్షేమ పథకాల అమలులో ప్రజలందరూ భాగస్వాములై సహకరించాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు పులిమి శ్రీనివాసులు, ఇజ్రాయేల్‌కుమార్ అబ్దుల్‌రహీమ్, చంద్రమౌళినాయుడు, మస్తాన్‌నాయుడు, పెంచలయ్య, సురేంద్ర, వాటంబేడి శివకుమార్, హరిబాబు, కార్యకర్తలు, అధికారులు సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఒకరోజు ముందే పింఛన్ల పండగ

చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో ఒక రోజు ముందు గానే పింఛన్ల పండగ వచ్చిందని మేయర్ ఎస్ అముద చెప్పారు. శనివారం చిత్తూరు నగర పాలక సంస్థ 17వ వార్డు మసీదుమిట్టలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవుల నాయుడు, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి తదితరులతో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వార్డులో పలువురు వృద్ధులు, బెడ్ రీడన్ పేషెంట్ల ఇంటి వద్దకే వెళ్లి పింఛను సొమ్ములను పంపిణీ చేశారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి 1వ తేదీ ఆదివారం వస్తే ముందురోజే లబ్ధిదారులకు పింఛను సొమ్ములు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్వో డా.పి.లోకేష్, స్థానిక తెదేపా నాయకులు పచ్చయప్ప, వరలక్ష్మి, రాజేష్, చలపతి, నందు కుమార్, గోపి, స్వర్ణ వార్డు కార్యదర్శులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

టీటీడీకి రూ.10 లక్షలు విరాళం

తిరుమల, మేజర్ న్యూస్: అమెరికాకు చెందిన రావిపాటి శిరీష, శివ ప్రసాద్ దంపతులు శనివారం టీటీడీ బర్డ్ ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా అందించారు.ఈ మేరకు శ్రీవారి ఆలయంలోని రంగ నాయకుల మండపంలో డిప్యూటీ ఈవో లోకనాథంకు విరాళం డీడీని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు పాల్గొన్నారు.

37 వ డివిజన్ పెన్షన్ల పంపిణీ

– 37 వ డివిజన్ ఇంచార్జ్ షణ్ముగం

చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆదేశాల మేరకు ఒకటవ తేదీ ఆదివారం కావడంతో శనివారం ఉదయం చిత్తూరు నగరం లోని 37వ డివిజన్ నందు వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు 37వ డివిజన్ బీజేపీ ఇంచార్జ్, చిత్తూరు సెంట్రల్ మండల అధ్యక్షుడు జి షణ్ముగం ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింక్షన్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సైన్స్ దినోత్సవం

శాంతిపురం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని శ్రీ శ్రీ పరమహంస యోగానంద విద్యాలయంలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవ ఘనంగా నిర్వహించారు. 1928 ఫిబ్రవరి 28 న కాంతి పరిక్షేపణ సిద్ధాంతాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన సర్ సి వి రామన్ గురించి విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీ ఆజాద్ హుస్సేన్ విద్యార్థులకు సి వి రామన్ గొప్పతనాన్ని ఆయన సైన్స్ లో చేసిన కృషిని తెలియజేశారు. దేశంలో సైంటిఫిక్ టెంపర్ , రీసెర్చ్ , ఇన్నోవేషన్ ను ప్రోత్సహించే విధంగా ప్రతి సంవత్సరం ఈ రోజు జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటాము అని నేటి సమాజంలోనూ ప్రతి ఒక్కరు వారి జీవితంలోనూ సైన్స్ అనేది చాలా ముఖ్యమైనది అని తెలియజేశారు. ఈ దినోత్సవ సందర్భంగ విద్యార్థులు అనేక రకాల సైన్స్ ప్రాజెక్టులు , కృత్యాలను ప్రదర్శించారు. గెలుపొందిన విద్యార్థుల ప్రశంసా పత్రాలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు నారాయణ రెడ్డి, సంపత్, అక్షత , నళిని, వీణ విద్యాలయ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశారు.

విద్యార్థులకు శిక్షణ సర్టిఫికెట్లు పంపిణీ

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్: కమ్యూనికేషన్ స్కిల్స్ సాఫ్ట్, ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగమని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి లోకనాదం తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గెట్ డిగ్రీ కళాశాల, నాంది ఫౌండేషన్ సంయుక్తంగా ఆరు రోజులు పాటు 250 మంది విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ పై శిక్షణ అందించారు. భవాని నగర్ లోని గెట్ డిగ్రీ, పీజీ కళాశాలలో శనివారం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. కమ్యూనికేషన్ స్కిల్స్ పై ఇలాంటి నాణ్యమైన శిక్షణలు విద్యార్థులకు అవసరమని, ఈ సందర్భంగా నాంది ఫౌండేషన్ కు ఆయన అభినందనలు తెలియజేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గెట్ కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు మొమెంటోలు, విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. కళాశాల చైర్మన్ కరస్పాండెంట్ డా.తమ్మినేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు అప్ స్కిలింగ్, రీ స్కిలింగ్ చేసుకోవటం ప్రస్తుత పోటీ ప్రపంచంలో చాలా ముఖ్యమని పేర్కొన్నారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ఇలాంటి మరిన్ని శిక్షణ కార్యక్రమాలు తమ కళాశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, ఏపీఎన్ఎస్ఓసీ నాన్-టెక్నికల్ ఆఫీసర్ సురేష్ బాబు, కోఆర్డినేటర్ మహేష్, నాంది ఫౌండేషన్ శిక్షకులు, కళాశాల ఎస్పిఓసి ఎస్ఎం రఫీ, సభ్యులు పాల్గొన్నారు.

పేదల ఇంటిగడప దాకా సంక్షేమం.. ఎన్టీఆర్ భరోసాలో కలెక్టర్

లబ్ధిదారుల ఇళ్లకే అధికారులు

గుడిపాలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

గుడిపాల, మేజర్‌న్యూస్: గుడిపాల మండలం 197 రామాపురం, రాంబద్రాపురం, గ్రామంలో ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పింఛన్లు అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ "ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ నేరుగా చేరాలి. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు వంటి బలహీన వర్గాలకు ఎన్టీఆర్‌భరోసా పింఛన్లు నిజమైన ఆర్థిక భరోసాగా నిలుస్తున్నాయి. ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలి" అని అధికారులకు సూచించారు. ఎంపీపీ గోళ్ళ హరిప్రసాద్ మాట్లాడుతూ, "గుడిపాల మండలంలో ఒక్క లబ్ధిదారుడూ పింఛన్ లేకుండా మిగలకుండా చూడడమే మా లక్ష్యం. గ్రామస్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే ప్రభుత్వ పథకాలు ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకొస్తాయి" అని తెలిపారు.

గుడిపాల మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేద కుటుంబాలకు నెలనెలా అండగా నిలుస్తున్నాయి. ప్రజల ముంగిటకే అధికారులు వచ్చి పింఛన్లు అందించడం పాలన ప్రజల దగ్గరకు వచ్చిందనే సంకేతం. ఎంపీడీఓ శిరీష మాట్లాడుతూ ప్రభుత్వఆదేశాల మేరకు పింఛన్ల పంపిణీ ప్రక్రియను మండల స్థాయిలో పకడ్బందీగా అమలు చేస్తున్నాం. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటున్నాం. సమస్యలుంటే వెంటనే పరిష్కారం అందిస్తామన్నారు. తహసీల్దారు శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామస్థాయిలో లబ్ధిదారుల జాబితాలను పూర్తిగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందేలా అధికారులు సమిష్టిగా పనిచేస్తున్నారు. ఎవరు అర్హులై ఉన్నా పింఛన్ అందకపోతే వెంటనే మాదృష్టికి తీసుకురావాలి. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు ప్రజాప్రతినిధులు స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందించడం గ్రామంలో మంచి స్పందనకు కారణమైంది.

మహిళలు స్వయం సమృద్ధిని సాధించాలన్నదే ప్రభుత్వ ధ్యేయం :ఎమ్మెల్యే

వెదురుకుప్పం, మేజర్‌న్యూస్: మహిళలు స్వయం సమృద్ధిని సాధించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ విఎం థామస్ స్పష్టం చేశారు. శనివారం మండలంలోని టీ కేమ్ పురంలో మహిళా సంఘాలకు

ఏడు కోట్ల రూ.20లక్షల చెక్కును ఎమ్మెల్యే మహిళా సంఘాలకు అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగి తమకుటుంబాలను స్వయంసమృద్ధితో పోషించుకోవాలన్నది ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రధాన ఉద్దేశంగా ఎంచుకున్నారన్నారు. మహిళా సంఘాల ఖాతాలోకి నిధులను జమచేసి గ్రూపులోని సభ్యులే డ్రా చేసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందన్నారు. మహిళల కోసం శ్రీశక్తి పథకాన్ని ప్రవేశపెట్టి, ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఏపిఎం పరశురామిరెడ్డి, ఎంపీడీఓ పురుషోత్తం, తహసిల్దారు బాబు, గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ యుగంధర్, మండల పార్టీ అధ్యక్షుడు మోహన్ మురళి, సింగిల్ విండో అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, కార్వేటి నగరం మండలం టిడిపి పార్టీ అధ్యక్షుడు చంగల్రాయ్ యాదవ్, జిల్లా పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ చంగల్రాయిరెడ్డి, సింగల్ విండో డైరెక్టర్లు మనోహర్ నాయుడు, రవి, టిడిపి నాయకులు రాజశేఖర్ నాదముని రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

మామిడి రైతులకు శిక్షణ

ఐరాల, మేజర్‌న్యూస్: చిత్తూరు జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో

ఐరాల మండలం ఎగువచవటపల్లి గ్రామ నందు గడ్డం లోకనాథం నాయుడుకు చెందిన మామిడి తోటలో మామిడి పంట నందు పూత, పిందె,కాయ దశల్లో చేపట్టవలసిన యాజమాన్యం పై రైతు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎపియంఐపి పథక సంచాలకులు పివి.రమణ మాట్లాడుతూ మామిడిపంటలో తోట యాజమాన్యం చాలా ముఖ్యవిషయమని తోటల్లో కొమ్మల కత్తిరింపులు, ఎరువుల యాజమాన్యం, సూక్ష్మధాతు లోప సవరణ, పిచికారీ విధానం, కాయ కోత, రవాణ, మార్కెటింగ్ మెలుకువలను ప్రణాళికా బద్దంగా పాటించడం వల్ల పంట పెట్టుబడి తగ్గడం తో పాటు మార్కెట్ ప్రతికూల పరిస్థితుల్లో కూడా రైతు నష్టపోయే స్థితి తగ్గించుకోవచ్చు తద్వారా ఆదాయం క్రమంగా పెరుగుతుందన్నారు. అలాగే డాట్ సెంటర్ ప్రధానశాస్త్రవేత్త రామకృష్ణ మాట్లాడుతూ పూత అనంతరం పిందె దశలో తేనె మంచు పురుగు, తామర పురుగు, నల్ల మచ్చ తెగులు, బూడిద తెగులు నివారణకు అసిఫేట్ం బుప్రోఫెజిన్ 1.5గ్రాములు థయోఫినైట్ మిథైల్ 1గ్రాం ప్లానోఫిక్స్ 0.2 ఎంఎల్ సూక్ష్మ పోషక మిశ్రమం 5గ్రాముల చొప్పున లీటరుకు కలిపి పిచికారి చేయాలని , అలాగే లద్దెపురుగు (కేటర్ ఫిల్లర్) నివారణకు ఎమామెక్టిన్ బెంజోయేట్ 0.5 జిజిఎం పేర్ లీట్ పిచికారి చేయాలి, మామిడిలో ఎరువుల యాజమాన్యం లో పచ్చిరొట్ట పంటలు ,జీవన ఎరువులు అవసరం అని రైతు లు తప్పక వాడాలి అని తెలియజేశారు. అదేవిధంగా ఎపిఎంఐపి పథక సంచాలకులు ఫజలున్నీషా బేగం మాట్లాడుతూ రైతులు మామిడి తోటలలో సూక్ష్మ సేద్యం వల్ల అధిక సాగు విస్తీర్ణం మరియు నాణ్యమైన దిగుబడి పొందుతున్నారు అని, అందుకే ప్రభుత్వం ప్రాధాన్యత వల్ల బిందు, తుంపర్ల సేద్య పరికరాలు సబ్సిడీతో అవసరం ఉన్న ప్రతి రైతుకూ అందిస్తున్నామని, బిందు సేద్యం ఆటోమేషన్ ద్వారా సాగు చేయడానికి ప్రభుత్వం సబ్సిడీతో ప్రోత్సాహం ఇస్తోంది అని తెలియజేశారు. అంతేకాకుండా ఉద్యాన అధికారిణి సాగరిక మాట్లాడుతూ ఉద్యాన శాఖ ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రోత్సాహక పథకాల గురించి కావలసిన రైతులు రైతు సేవా కేంద్రం నందు సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఎంఐడిసి నరేష్, విహెచ్ ఎ.రామా చైతన్య, ఎంఐఏఓ దొరబాబులతో పాటు పలువురు మామిడి రైతులు పాల్గొన్నారు.

ముందు వెళ్తున్న కారును ఢీకొట్టి మరో కారు బోల్తా - దంపతులు మృతి

నలుగురికి గాయాలు...మృతులు హైదరాబాదుకు చెందిన వారుగా గుర్తింపు

చంద్రగిరి, మేజర్‌న్యూస్: నాయుడుపేట పూతలపట్టు జాతీయ రహదారిలో చంద్రగిరి మండలం మామండూరు వద్ద ముందు వెళుతున్న కారును మరో కారు ఢీకొని పల్టీలు కొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఇద్దరు దంపతులు మృతి చెందగా, నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్ళగా.... చంద్రగిరి మండలం మామనూరు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ అమీర్ పేటకు చెందిన, అశోక్, చంద్రకళ దంపతులు తమ కుటుంబ సభ్యులు తమిళనాడు అరుణాచలం దర్శనం వెళ్ళారు. అనంతరం తిరిగి తిరుపతికి వస్తుండగా ప్రమాదం జరిగింది. డ్రైవర్ నిద్రలోకి జారుకోవడంతో ముందు వెళుతున్న కారును ఢీకొని పల్టీలు కొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో అశోక్ (73), చంద్రకళ (60) దంపతులు అక్కడక్కడ మృతిచెందగా, మిగిలిన నలుగురు కుటుంబ సభ్యులకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన క్షతగాత్రులను చికిత్స నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. చంద్రగిరి సీఐ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తెగుళ్ల దాడికి రాలిపోతున్న మామిడి పూత కథనంతో స్పందించిన యంత్రాంగం

నల్ల తామర వలన ప్రమాదం

వి.కోట, మేజర్‌న్యూస్: నల్లతామర పురుగు ప్రస్తుతం మామిడిని ఆశించి తీవ్రనష్టం కలిగిస్తోంది. పూత, పిందెను తామర పురుగులు దారుణంగా దెబ్బతీస్తున్నాయి. విచక్షణా రహితంగా మందుల వాడకం కారణంగా పురుగు ఉధృతి మరింత పెరూగుర్తుంది. ఇక ఏ మాత్రం అలసత్వం వహించినా దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని కెవికె శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాస హెచ్చరిస్తున్నారు. అలాగే మామిడిలో ప్రధాన సమస్యగా ఉన్న తేనె మంచు పురుగుల ఉధృతి సైతం ఇన్నాళ్లూ వాడుతున్న పురుగు మందులకు ఏ మాత్రం తగ్గే పరిస్థితి లేనందున, అందుబాటులోకి వచ్చిన కొత్త రకం పురుగు మందులు పిచికారీ చేయాలని సూచిస్తున్నారు. నల్లతామర నివారణ చర్యలో భాగంగా జీవ నియంత్రణ పద్ధతులు పాటించడం ద్వారా నల్లతామరను సమర్థవంతంగా నివారించుకోవచ్చని సూచిస్తున్నారు. ముందుగా మామిడి తోటలు, పోలం గట్ల మీద కలుపు లేకుండా చేసుకోవాలి. కావునకు వచ్చిన ఒక్కో మామిడి చెట్టు పాదులో 2.5 కిలోల నుంచి 3 కిలోల

వేపపిండి చల్లుకోవాలి. ఎకరాకు 35 నుంచి 50వరకు నీలిరంగు కలిగిన జిగురు అట్టలు చెట్టు మార్చి చెట్టు కొమ్మలకు కట్టి నాలుగైదు రోజుల తర్వాత పరిశీలించాలి. నల్లతామర పురుగులు కనిపిస్తే లీటర్ నీటికి 5 మి.లీ వేపనూనె లేదా 1 మి.లీ ఆజాడిరక్టిన్ (10 వేల పీపీఎం) కలిపి పిచికారీ చేయాలి. ఇందులో 7.5 గ్రాములు వేప సబ్బు (నీమ్ సోప్) లేదా 7.5 గ్రాములు కానుగ సబ్బు (పొంగేమియాసోప్) కలుపుకోవడం మరవరాదు. పూత మీద నల్లతామర కనిపిస్తే జీవశిలీంద్రాలైన 5 గ్రాముల బవేరియా బాసియానా లేదా 5 గ్రాములు శిలియం లెకానీ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి. మామిడి పిందె జొన్నఅధికంగా ఉంటే లీటర్ నీటికి 2 మి.లీ డైమిథోయేట్ నుంచి బఠానీ సైజులో ఉన్నపుడు పురుగు ఉధృతి (30ఈసీ) లేదా 1.5 గ్రాములు అసిఫేట్ (75 ఎసీపీ) లేదా 0.3 గ్రాములు థయోమిథాక్సామ్ (25డబ్ల్యూజీ) లేదా 1 మి.లీ పిప్రానిల్ (5 ఎస్పీ) లేదా 0.3 మి.లీ స్పైనోసాడ్ (45 ఎస్పీ) కలిపి పిచికారీ చేస్తే ఆశించిన ఫలితాలు ఉంటాయి. తేనెమంచు పురుగు చిన్నా పెద్దా తేడా లేకుండా తేనె మంచుపురుగులు మామిడిపూత కాడ, పూమొగ్గను ఆశించి రసం పీలుస్తుంటాయి. దీంతో పూత, పిందె రాలిపోతాయి. ఈ పురుగు శరీరం నుంచి తేనె లాంటి పదార్థం విసర్జిస్తుంటాయి. దీంతో కాపనోడియం అనే శిలీంద్రం పెరిగి కాయలపై మసి మంగు ఏర్పడుతుంది. ఈ పురుగు ఆశిస్తే కనిష్టంగాకొమ్మల కత్తిరింపు సమయంలో సరైన జాగ్ర త్తలు తీసుకుంటే మొదట్లోనే ఈ పురుగును నియంత్రించవచ్చు.తేనె మంచు పురుగు నివారణకు గత 25నుంచి 30 సంవత్సరాలుగా ఇమిడాక్లోప్రిడ్, తెమతోక్సామ్లాంటి మందులు పిచికారీ చేస్తూ వస్తున్నారు. దీంతో రోగనిరోధక శక్తిని పెంచుకున్న కారణంగా ఈమందులు ద్వారా ప్రస్తుతం ఆశించిన మేర ఫలితాలు ఉండడం లేదు. ఇంత కాలం తేనె మంచు పురుగు నివారణకు వినియోగిస్తున్న మందులు పక్కన పెట్టి.. కొత్తగా 1.5 మి.లీ బుప్రోఫేజిన్ లేదా 1 గ్రాము బుప్రోఫేజిన్ 20శాతం అసిఫేట్ 50శాతం డబ్ల్యుపీ లేదంటే 0.6గ్రాముల ఫ్లైమెట్రొజైన్ 50 శాతం డబ్ల్యుజీ లేదంటే 0.2 గ్రాముల డైనైటోపూరాన్ 20 శాతం ఎసీ లేదంటే 2 మి.లీ బెంజ్ ఫైరిమోక్సన్ 10 ఎస్సీ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.లేదంటే ఎకరాకు 94మి.లీ ట్రిఫ్లూమోజో ఫ్రీమ్ మందు పిచికారీ చేయాలి. పురుగు ఉధృతిని బట్టి మందులు మార్చి మార్చి రెండు మూడు సార్లు పిచికారీ చేసుకుంటే ఆశించిన మేర ఫలితాలు ఉంటాయి. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా వైస్ ప్రెసిడెంట్ రామచంద్రనాయుడు ,స్టేట్ వేర్ హౌసింగ్ డైరెక్టర్ రంగనాథ్ ,మండల టీడీపీ అధ్యక్షులు రాంబాబు, ఆదర్శ రైతు భాస్కర్ నాయుడు, రైతులు, కె.వి.కె.శాస్త్రవేత్త శ్రీనివాస్ ఉద్యాన అధికారి మౌనిక ఆర్.ఎస్.కె సిబ్బంది పాల్గొనరు.

టీ-20 బెట్టింగ్‌కు కాస్కో రాజా

వి.కోట మేజర్ న్యూస్: ఆఫర్ల పేరుతో విపరీత ప్రచారం. ఏవైనా పండుగల సమయంలో ఎలక్ట్రిక్ వస్తువులు, దుస్తులతో పాటు వివిధ రకాల వస్తువులపై కంపెనీలు, సంస్థలు ఆఫర్లు ప్రకటిస్తుంటాయి. ప్రస్తుతం ఐపీఎల్ సీజన్ నడుస్తుంది. సాధారణంగా వరల్డ్ కప్ మ్యాచ్లు జరిగే సమయంలో టీవీలపై ఆఫర్లు ప్రకటించేవాళ్లు. ప్రస్తుతం ఐపీఎల్‌కు క్రేజ్ ఎక్కువుగా ఉండటంతో ఇండియన్ ప్రీమియర్ లీగ్ జరిగే సమయంలో టీవీలపై ఆఫర్లను వివిధ కంపెనీలు ప్రకటిస్తున్నాయి.అలాగే మ్యాచ్ చూసే టైమ్‌లో తింటూ రిలాక్స్ అవ్వండంటూ ఫుడ్ డెలివరీ సంస్థలు ఆఫర్లు ఇస్తున్నాయి. పనిలో పనిగా ఆన్లైన్ బెట్టింగ్ యాప్లు సైతం తమ సైట్లో ఆడితే ఆఫర్లంటూ విపరీతంగా ప్రచారం చేస్తున్నాయి.ఏవైనా వస్తువు కొనుక్కుంటే దానిని వాడుకుంటాం.ఏదో ఒక ఉపయోగం ఉంటుది. కానీ బెట్టింగ్ యాప్ల ఆఫర్లకు ఆకర్షితులైతే చేతులారా జీవితాలను గుల్ల చేసుకున్నవాళ్లవుతారు. సామాన్య,మధ్య తరగతి ప్రజలే టార్గెట్గా బెట్టింగ్ యాప్ సంస్థలు బంపర్ బొనంజా అంటూ ఆఫర్ల పేరుతో బెట్టింగ్ యాప్లను ప్రమోట్ చేస్తున్నారు.ఆఫర్ల పేరుతో జనాన్ని బురిడీ కొట్టిస్తున్నారు. ఆన్లైన్ బెట్టింగ్ యాప్లు ప్రజలను ఎలా మోసం చేస్తున్నాయి. ఆఫర్ల వెనుక మతలబు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

బోనస్ పేరుతో బురిడీ... కొన్ని బెట్టింగ్ యాప్లు డిపాజిట్పై బోనస్లు,లాన్ అమౌంట్పై బోనస్లతో ఆకర్షిస్తున్నాయి.బోనస్ పేరు చూడగానే చాలామంది ఓ సారి ట్రై చేద్దామనే ఉద్దేశంతో బెట్టింగ్ ఊబిలోకి దిగుతున్నారు.తాజాగా ఐ.పి.ఎల్ సీజన్ రావడంతో 50 శాతం రిఫండ్ పేరుతో కొన్ని యాప్లు ఆఫర్లు ప్రకటిస్తున్నాయి.వాటిని నమ్మితే నిలువుగా మోసపోవడం తప్పా.. పావలా లాభం లేదనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలి.ఒక యాప్కు సంబంధించిన నిర్వహకులు తమ సైట్ పేరుతో ఒక టెలిగ్రామ్ ఛానల్ క్రియేట్ చేసి మ్యాచు ముందు ఎవరు గెలుస్తారో ఒక టీమ్ను అంచనా వేస్తారు. తాము చెప్పిన టీజ్పై బెట్టింగ్ వేస్తే ఓడిపోతే 50 శాతం రిఫండ్ అంటూ ప్రచారం చేశారు. దీంతో పోయినా సగం డబ్బులు వస్తాయనే ఆశతో చాలామంది బెట్టింగ్ వేయడానికి ముందుకు వస్తున్నారు.కానీ తమ కష్టార్జితం సగం డబ్బులు పోతున్నాయనే విషయాన్ని గ్రహించలేకపోతున్నారు. బెట్టింగ్ యాప్లు ఇచ్చే బోనస్లలు బోగస్ అని గుర్తించకపోతే మన డబ్బును చేజేతులా పోగొట్టకున్నట్లే.

ఫిక్సింగ్ అంటూ... ఐపీఎలమ్యాచ్లు కమర్షియల్ గేమ్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. కానీ ఐపీఎల్లో ఫిక్సింగ్ ప్రచారం భారీ ఎత్తున జరుగుతోంది. ఓ విధంగా చెప్పాలంటే ఐపీఎల్లో ఫిక్సింగ్ జరుగుతుందనడానికి ఎలాంటి నిర్దిష్ట ఆధారాలు లేవు. ఆట ప్రారంభమయ్యే సమయానికి పిచ్ పరిస్థితి, వాతావరణ పరిస్థితులు, ఆటగాళ్ల ఫామ్ పై జయపజయాలు ఆధారపడి ఉంటాయి. దీంతో బెట్టింగ్ మాఫియా మాటునప్రిడిక్షన్స్ ఇస్తున్న వారి మాయలో పడి వారు చెప్పిన విధంగా బెట్టింగ్ పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఫిక్సింగ్ జరుగుతుందనడానికి స్పష్టమైన ఆధారాలు మాత్రం లేవు. అలాగే ఫిక్సింగ్ పక్కాగా జరగదని చెప్పలేని పరిస్థితి. ఈ పరిస్థితుల్లో ప్రిడక్షన్స్ మాయలో పడి బెట్టింగ్కు బానిసలుగా మారే ప్రమాదం ఉంది.

బెట్టింగ్ మాఫియా కుట్ర... ఐపీఎల్ సీజన్ వచ్చిందంటే బెట్టింగ్ మాఫియా రెచ్చిపోతుంది. ఆన్లైన్ యాప్లు, టెలిగ్రామ్ చానల్స్, సోషల్ మీడియా ద్వారా మ్యాచ్ ఫిక్స్ అయింది. పలానా టీమ్ గెలుస్తుందంటూ ప్రచారం చేస్తూ సామాన్యులను బెట్టింగ్ ఊబిలోకి లాగుతుంది. ఈ ప్రచారంతో ఫిక్సింగ్ అనుమానాలు మరింత బలపడుతున్నాయి. గతంలో దుబాయి, కరాచీ నుంచి నడిచే బెట్టింగ్ మాఫియా ఐపీఎల్ మ్యాచ్లపై వేల కోట్లలో బెట్టింగ్ నిర్వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. క్రికెట్ను ఫ్యాన్స్ ఎంజాయ్ చేయడంలో తప్పులేదు. కానీ బెట్టింగ్ జోలికి వెళ్లడం వలన జీవితాలను నాశనం చేసుకునే అవకాశం ఉంది. బెట్టింగ్ ద్వారా లాభపడేది మాఫియా,బుకేలు తప్పితే సామాన్య జనం కాదనే సత్యాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించి.. బెట్టింగకు దూరంగా ఉండటం మంచిది.

రంగంలోకి బెట్టింగ్ ముఠాలు... తిరుపతి చిత్తూరు జిల్లాలో, చిత్తూరు జిల్లా కేంద్రమైన పలమనేరు నియోజకవర్గం లో గంగవరం,పెద్దపంజాణి, పలమనేరు, బైరెడ్డిపల్లి, వి.కోట పాటు గ్రామ పంచాయతీలు మరియు మున్సిపల్ పట్టణాలను కేంద్రాలుగా చేసుకుని బెట్టింగ్ ముఠాలు రంగంలోకి దిగినట్లు విశ్వసనీయ సమాచారం. ఒక పక్క పోలీసులు హెచ్చరిస్తున్నా... నిఘా పెట్టినా బెట్టింగ్లను మాత్రం అడ్డుకోలేకపోతున్నారు. ఇప్పటికే పట్టణంలోని కొన్ని హటరీటళ్ళు,లాడ్జిల్లో తిష్టవేసిన బెట్టింగ్ గ్యాంగ్ భారీగా బెట్టింగ్ల నిర్వహణకు ఏర్పాట్లుచేసినట్లు తెలిసింది.బుకీలు ఏర్పాటు చేసుకున్న రహస్య కోడ్ ద్వారా ఇప్పటికే పందెం రాయుళ్ళకు సమాచారం చేరవేసినట్లు సమాచారం. గతంలో బుకీల ద్వారా అయితే బాల్బాల్కు పందెం కాయాలంటే ఫోన ట్యాపింగ్లో పోలీసులకు చిక్కుతారని ఆడేవారికి భయం ఉంటుంది. అయితే ఆన్లైన్లో ఆడేవారికి ఆ సమస్య ఉండదని భరసా ఇస్తున్నారు.ఫలానా ఓవరులో ఫలానా బాల్కు 4 పరుగులు వస్తాయి, 6 వస్తాయి, ఈ ఓవర్లో 5పరుగులు వస్తాయి అని బెట్టింగ్ కాసే వెసులుబాటు ఉండడంతో ఎక్కువ మంది ఆనలైన్ సైట్లకే ఆసక్తి కనబరుస్తున్నట్లు తెలుస్తోంది. ఒక్కో మ్యాచలో ఏ జట్టు ఎంత స్కోరు చేస్తుంది, ఎన్ని ఫోర్లు, ఎన్ని సిక్సు, ఎన్ని వికెట్లు అని కూడా బెట్టింగ్ కాస్తారని బెట్టింగ్ రాయుళ్ల ద్వారా తెలుస్తోంది. పోలీసులు బెట్టింగ్ రాయుళ్లపై నిఘా పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రిజిస్ట్రేషన్లకు యాజమాని ఆధార్, సెల్‌నెంబర్ తప్పనిసరిగా పొందుపరచండి

(మొదటిపేజీ తరువాయి)

డాక్యుమెంట్ రైటర్ ఫోన్ నెంబర్లు ఇచ్చే వారని, దీనివల్ల రిజిస్ట్రేషన్ సమయంలో ఆ నెంబర్లకు సంబంధిత సమాచారం వెళు

తుందని తెలిపారు. అలా కాకుండా భూమి యజమానికి సంబంధించిన ఆధార్ కార్డు ఫోన్ నెంబర్లు తప్పనిసరిగా ఇవ్వాలని, రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించిన పూర్తి సమాచారం వారికే నేరుగా చేరుతుందని తెలిపారు. ఖాళీ స్థలాల మ్యూటేషన్ జరిగినప్పుడు ఖాళీ స్థలాలకు మూడు సంవత్సరాల పన్ను తప్పక చెల్లించాలని తెలిపారు. ఆ విషయాన్ని యాజమాన్యానికి తెలియజేయాలని, అందుకు యాజమాన్యం కూడా సిద్ధంగా ఉండాలన్నారు. డి.కె.టి. భూములు రిజిస్ట్రేషన్ సమయంలో పక్క సర్వే నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇది సరైనది కాదని హెచ్చరించారు. డీకేటి భూముల రిజిస్ట్రేషన్ సమయంలో తప్పనిసరిగా ఈసీని పరిశీలించి, రిజిస్ట్రేషన్ చేయాలని ఆదేశించారు. గిఫ్ట్ భూముల రిజిస్ట్రేషన్ వ్యవహారంలో రిజిస్ట్రేషన్ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. మ్యూటేషన్‌కు సంబంధించిన మొత్తం పైకం చెల్లించిన తర్వాతే రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేయాలని సూచించారు. రిజిస్ట్రేషన్ సమయంలో భూములకు సంబంధించి పాత అసెస్మెంట్ ఉంటే దాన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సంబంధిత యాజమాన్యం తప్పకుండా తెలియజేయాలన్నారు. టీడిఆర్‌ల వ్యవహారంలో ఇంటి డోర్ నంబర్లను వాణిజ్య వినియోగం కింద మార్చి రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు తెలిసిందన్నారు. డోర్ నెంబర్లు పక్కాగా పరిశీలించి రిజిస్ట్రేషన్లు జరిగేలా ఆదేశాలు ఇచ్చారు. ప్రతి రోజు జరిగే రిజిస్ట్రేషన్ వివరాలు ఆధార్, సెల్ నంబర్లతో సహా ఇస్తే ఎటువంటి అవకతవకలు జరగకుండా ఉంటుందని తెలిపారు. నగరపాలక సంస్థ రెవిన్యూ అధికారులు రిజిస్టార్ కార్యాలయం అధికారులు సమన్వయం చేసుకుని ప్రజలకు ఇబ్బంది లేకుండా ఆటో మ్యూటేషన్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఉప కమిషనర్ అమరయ్య, జిల్లా రిజిస్టార్ శ్రీరామ్, తిరుపతి, రేణిగుంట సబ్ రిజిస్టార్లు నీరజ, బాలాజీ, నగరపాలక సంస్థ రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, సర్వేయర్ కోటేశ్వరరావు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా కుప్పం ఇంజినీరింగ్ కళాశాల
సిల్వర్ జూబ్లీ, నాగాస్త్రా 2026 సంబరాలు

విశిష్ట అతిథిగా ప్రముఖ తెలుగు హీరోయిన్ మీనాక్షి చౌదరి

కుప్పం, మేజర్న్యూస్: బీసీఎన్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో కుప్పం ఇంజినీరింగ్ కళాశాల నాగాస్త్రా 2026 వార్షికోత్సవ మరియు 25వ వసంతాల సిల్వర్ జూబ్లీ మహోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. కళాశాల ప్రాంగణం ఉత్సవ శోభతో కళకళలాడింది. సంస్థ ఫౌండర్, చైర్మన్ డా.బి.సి. నాగరాజ్, వైస్ చైర్మన్ డా.ఎన్. సునీల్‌రాజ్, సెక్రటరీ ఎన్.సాగర రాజ్, ప్రిన్సిపాల్ డా.ఎస్.సుధాకర్ బాబు, బీసీఎన్ విద్యా సంస్థల కుటుంబ సభ్యులు సమిష్టిగా వేడుకలను విజయవంతంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి ప్రత్యేక అతిథిగా ప్రముఖ తెలుగు హీరోయిన్ మీనాక్షి చౌదరి విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఆమె సంక్రాంతికి వస్తున్నాం, లక్కీ భాస్కర్, గుంటూరు కారం, అనగనగా ఒక రాజు తదితర చిత్రాల్లో తన నటనతో విశేషగుర్తింపు పొందారు. మాట్లాడుతూ విద్యార్థులు కేవలం మార్కులకే పరిమితం కాకుండా తమ ప్రతిభను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. చేసే పనిని ప్రేమతో చేస్తే ఏ పనిలోనైన విజయం సాధించడం చాలా సులభవంతం అవుతుందని చెప్పారు. వేడుకల సందర్భంగా అకాడమిక్ రంగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. గత 25 సంవత్సరాలుగా కళాశాలకు అంకితభావంతో సేవలందిస్తున్న 11మంది సిబ్బంది సభ్యులను సత్కరించి వారి సేవలను స్మరించుకున్నారు. టెక్నికల్, నాన్-టెక్నికల్ ఈవెంట్లలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. వివిధ విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు వేదికపై నృత్య ప్రదర్శనలు, సంగీత కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. 2001 సంవత్సరంలో స్వల్ప సంఖ్యలో విద్యార్థులతో ప్రారంభమైన ఈ విద్యాసంస్థ, నేడు వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందిస్తూ విశిష్ట స్థానం సంపాదించింది. 25 ఏళ్ల విజయ ప్రయాణాన్ని స్మరించుకుంటూ మరియు ఈ విజయానికి మూల కారణం విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది సహకారమేనని డా.బి.సి.నాగరాజ్ తెలియజేశారు. ఈ సిల్వర్ జూబ్లీ మహోత్సవం కళాశాల చరిత్రలో చిరస్మరణీయ ఘట్టంగా నిలిచింది అని, అలాగే భవిష్యత్తులో కూడా ఇలాగే తమ విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తామని డా. సునీల్ రాజ్ తెలిపారు.

బయో-మెడికల్ వ్యర్థాల వల్ల ప్రజారోగ్యానికి, పర్యావరణానికి కలిగే ప్రమాదాలను తగ్గించాలి

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

చిత్తూరు కలెక్టరేట్, మేజర్న్యూస్: బయో-మెడికల్ వ్యర్థాల వల్ల ప్రజారోగ్యానికి పర్యావరణానికి కలిగే ప్రమాదాలను తగ్గించాలి అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని నాగార్జున ఐఏఎస్ అకాడమీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ప్రభుత్వ ఆసుపత్రులలో వ్యర్థాల నిర్వహణపై జిల్లా మానిటరింగ్ కమిటీ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు, ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ మోహన్ కుమార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు క్లినిక్‌లు బ్లడ్ బ్యాంక్‌ల నుండి వెలువడే బయో-మెడికల్ వ్యర్థాలను క్రమబద్ధంగా సేకరించడంవేరు చేయడంరవాణా చేయడం శాస్త్రీయ పద్ధతులు కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు ఈ నిబంధనలు ప్రధానంగా రంగు-కోడెడ్ డబ్బాల ద్వారా వ్యర్థాల వర్గీకరణను చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్గీకరణ వ్యర్థాలను 4 ప్రధాన రంగుల సంచులలో, డబ్బాలలో వేరు చేయాలి పసుపు,ఎరుపు,తెల్లని పారదర్శకనీలం. నిబంధనలను ఉల్లంఘిస్తే జరిమానాలను విధించడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రి యజమానులు ప్రతి 2 నెలలకు ఒకసారి రిపోర్టులు సమర్పించాలి వ్యర్థాల నిర్వహణ బాధ్యత తీసుకోవాలి అని అధికారులను హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఉత్పత్తి అయ్యే అన్ని వ్యర్థాలను జియో ట్యాగ్ ద్వారా

ఉత్పత్తి అయ్యే ప్రదేశం నుంచి చేరవేయుట వరకు జిల్లా వైద్య శాఖ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, మున్సిపాలిటీ అధికారులు, ఇతర అధికారులు జాగ్రత్తగా కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మార్చి నెల 28వ తేదీన మరలా సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బార్‌కోడ్ వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలి సిపిఎం డబ్ల్యు టి ఎఫ్ ద్వారా బి ఎం డబ్ల్యు సేకరణలో ఆలస్యం జరగకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్ సుధారాణి, నగరపాలక హెల్త్ ఆఫీసర్, అపోలో హాస్పిటల్ ప్రతినిధులు, పబ్లిక్ హెల్త్ ఈఈ సంబంధిత శాఖా అధికారులు పాల్గొన్నారు.

ఎస్వీ వేదిక్‌కు పరిశోధనా ప్రాజెక్ట్ మంజూరు

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్: కేంద్ర విద్యా శాఖకు చెందిన ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్ విభాగం 2026-27కి సంబంధించిన కాంపెటిటివ్ రీసెర్చ్ ప్రపోజల్స్ కార్యక్రమంలో భాగంగా ఎస్వి వేదిక్ వర్సిటీకి ప్రతిష్టాత్మక పరిశోధన ప్రాజెక్టును మంజూరు చేశారు. వేదిక్ రిచువల్స్ అండ్ ప్రాక్టీసెస్ ఇన్ ది "ప్రోగ్రెసివ్ రిఫైన్‌మెంట్ ఆఫ్ హ్యూమన్ కాగ్నిషన్ విథిన్ ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్" అనే శీర్షికతో ఉన్న ఈ ప్రాజెక్టుకు విశ్వవిద్యాలయం రిసెర్చ్ అండ్ పబ్లికేషన్స్ డైరెక్టర్ డా.ఎ.వెంకట రాధే శ్యామ్ ప్రధాన పరిశోధకునిగా, వైఖానస ఆగమ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.జి.రామకృష్ణ సహప్రధాన పరిశోధకునిగా ఎంపికయ్యారు. వీరు ఇరువురు రెండు సంవత్సరాల కాల ఎవరిలో ఈ పరిశోధన వేద విశ్వవిద్యాలయం సాధించిన కీలక మైలురాయిగా నిలుస్తుందని విసి ఆచార్య రాణి సదాశివమూర్తి తెలిపారు. ఎస్వి వేదిక్ యూనివర్సిటీ రీసెర్చ్ సెంటర్‌ను గత ఏడాది సెప్టెంబర్ నెలలో మంజూరు చేశారన్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ కులపతి ప్రొఫెసర్ రాణి సదాశివమూర్తి, రిజిస్ట్రార్ డా.టి.ఉమేష్, డీన్లు, అధ్యాపకులు, సిబ్బంది డా.రాధే శ్యామ్ డా. రామకృష్ణలను అభినందించారు. ఈ ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి ప్రాజెక్ట్ విశ్వవిద్యాలయం పరిశోధనా ప్రతిష్ఠను మరింత పెంచుతుందని పేర్కొన్నారు. వేద విజ్ఞాన ఆధారంగా పరిశోధనలకు వేద విశ్వవిద్యాలయమును అగ్రగామి కేంద్రంగా నిలబెట్టడంలో ఈ విజయాలు కీలక పాత్ర పోషిస్తాయని అభిప్రాయపడ్డారు.

విరించి 2కే26 పోస్టర్ ఆవిష్కరణ

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్: పద్మావతి మహిళా వర్సిటీ, స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో మార్చి 16 నుంచి మూడు రోజులపాటు విరించి-2కె26 జాతీయ స్థాయి టెక్నో-కల్చరల్ ఫెస్ట్‌ను నిర్వహించనున్నారు. 16వ తేదీ పోస్టర్ ప్రజెంటేషన్, ప్రాజెక్ట్ ఎక్స్‌పో, క్విజ్‌లను కలిగిన సెలెస్ట్రా, సదర్వా, విద్యుత్సవ్ మేఖరేనా సాంకేతిక కార్యక్రమాలను సిఎస్ ఈ, సిఈసి, ఈఈఈ, ఎం ఈ విభాగాల వారీగా నిర్వహిస్తారు. అలాగే 17 నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. కార్యక్రమంలో భాగంగా మిస్ విరించి - 2కే26, నాట్యకళ, స్వరాంజలి, హస్తలంకృతి, చిత్రవల్లి, వేస్ట్ టు వండర్స్, సోప్ చిసెలింగ్, రిడిల్స్, ప్రోవర్బ్స్, పాత్ ఫైండర్స్, ఎథినిక్ ఆరా, గ్రేస్ ది స్కేల్, ఫ్రీజ్ ది ఫ్రేమ్ ఏర్పాటు చేశారు. ఈ మేరకు శనివారం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను మహిళా వర్సిటీ విసి ప్రొ.వి ఉమ, రిజిస్టర్ ప్రో. ఆర్ ఉష, ఎస్ఓఈటి డైరెక్టర్ ప్రొ.పి మల్లికార్జున ఆవిష్కరించారు.

కోటపోలూరులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కోట పోలూరు పంచాయితీలో శనివారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, ఆ దేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సూళ్లూరుపేట మండల మండల అధ్యక్షులు పాకం వెంకట సుబ్బయ్య , చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో వృద్ధులకు, వికలాంగులకు, భర్తలు కోల్పోయిన వారికి ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పంపిణీ చేయడం జరుగు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు వాసం రెడ్డి సుధాకర్ రెడ్డి, ఆయకట్టు అధ్యక్షుడు ముచ్చకాయల రమణయ్య, రమేష్, మనోజ్ నాయుడు, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

- మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు

శాంతిపురం, మేజర్ న్యూస్: మండలంలో ఒక రోజు ముందుగానే పింఛన్ల బంతిముడు గొల్లపల్లి కర్లగట్ట నడింపల్లి చిన్నారి దొడ్డి తుమ్మిసి గ్రామాల్లో పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు హాజరై, లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్టీఆర్ భరోసా పింఛన్ కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులు, విధవలు, వికలాంగులు వంటి అర్హులైన వర్గాల పట్ల చూపుతున్న సానుభూతి సంక్షేమ దృక్పథానికి నిదర్శనం అని పేర్కొన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం ప్రజల కష్టాలను గుర్తించి ఎల్లప్పుడూ ప్రజల పక్కన నిలుస్తుందని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. తదుపరి స్థానిక ప్రజల సమస్యలు, గ్రామ అభివృద్ధి అవసరాలను ప్రత్యక్షంగా తెలుసుకొని, ప్రభుత్వ పథకాల వల్ల కలుగుతున్న లాభాలపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వైభవంగా శనీశ్వర స్వామి అభిషేకం

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో శనివారం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో శ్రీ శనీశ్వర స్వామికి ఆలయ అర్చకులచే ప్రత్యేక పూజలు, తైలాభిషేకం, హారతులు, ధూప దీప నైవేద్యంలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, పుర ప్రజలు పాల్గొన్నారు.

అభివృద్ధిలో తగ్గేదేలే : ఎమ్మెల్యే థామస్

- కుప్పం తరహాలో నియోజకవర్గ అభివృద్ధి
- అసెంబ్లీలో రైతుల సమస్యలపై ప్రస్తావించా
- మహిళల గర్భాశయ క్యాన్సర్ గురించి అసెంబ్లీలో చర్చించా
- దీంతో దేశవ్యాప్తంగా మహిళలకు గర్భాశయ క్యాన్సర్ నివారణ మందుల పంపిణీకి గ్రీన్ సిగ్నల్
- ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

వెదురుకుప్పం, మేజర్ న్యూస్: అభివృద్ధిలో తగ్గేదేలే అంటూ ప్రభుత్వ విప్, గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ అన్నారు. మండలంలోని టీకే ఎం పురంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గం గత 20 సంవత్సరాలుగాఅభివృద్ధిలో బాగా వెనకబడి ఉందని, దీనిని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కుప్పం తరహాలో జీడీ నెల్లూరు అభివృద్ధిని చూడాలన్నదే తన ధ్యేయంగా ఎంచుకున్నానని, ఆ దిశగా అధికారులను పరుగులు పెట్టిస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో పరిశ్రమలు తేవడానికి కృషి చేస్తున్నానని, దీనికి అధికారుల తోడ్పాటు ఎంతో అవసరమని ఆయన అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి అసెంబ్లీలో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న గర్భాశయ క్యాన్సర్ గురించి సభలో వివరంగా చర్చించానని, దీనికి ఉచితంగా వ్యాక్సిన్ ఇప్పిస్తే మహిళలను గర్భాశయ క్యాన్సర్ నుండి కాపాడుకోవచ్చునని తెలియజేయడంతో, దీనికి సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు నాయుడు దీనిని దేశ సమస్యగా గుర్తించి దేశవ్యాప్తంగా మహిళలకు వ్యాక్సిన్ ఇప్పించే కార్యక్రమాన్ని కేంద్రం భావించినట్లు తెలిపారు. అదేవిధంగా చెరుకు రైతులు జిల్లాలో ఎదుర్కొంటున్న సమస్యలను గురించి అసెంబ్లీలో చర్చించినప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుల పట్ల సానుకూలంగా స్పందించారని, జిల్లాలోని చెరుకు రైతులకు తీపి కబురు అందనున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో పరిశ్రమ లను తీసుకువచ్చి నిరుద్యోగులను ఆదుకోవాలన్నదే తమ ధ్యేయమ న్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో పురుషోత్తం, తహసిల్దార్ బాబు, మండల పార్టీ అధ్యక్షుడు మోహన్ మురళి, కార్వేటి నగరం మండల పార్టీ అధ్యక్షుడు చంగల్రాయ్ యాదవ్, చిత్తూరు పార్లమెంట్ ఆర్గనై జింగ్ కార్యదర్శి చంగల్రాయిరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, టిడిపి నాయకులు నడిపి నాయుడు, మనోహర్ నాయుడు, బిఎం రవి, రాజశేఖర్ వర్మ, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

"హక్కులు అడగడం కాదు -- సాధించుకోవడం"

కుప్పం, మేజర్‌న్యూస్: ప్రతి నెల చివరన నిర్వహించాల్సిన పౌర హక్కుల దినోత్సవంలో భాగంగా శనివారం కత్తిమానిపల్లి గ్రామంలో చర్చలు జరిగాయి.ఈ సమావేశానికి కుప్పం మండలం తహసీల్దార్ చిట్టిబాబు అధ్యక్షత వహించారు.సమావేశంలో ఎమ్మార్పీఎస్ చిత్తూరు జిల్లా మాజీ అధ్యక్షులు ఎంపీ ప్రకాష్ దళితుల సమస్యలను తీవ్ర స్వరంతో ప్రస్తావించారు.భూ సమస్యలు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉండటం, సంక్షేమ పథకాలు అర్హులకు అందకపోవడం, అధికారులు నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడం వంటి అంశాల పై ఆయన కఠినంగా స్పందించారు."పౌర హక్కులు కేవలం కాగితాల మీద కాకుండా భూమి మీద అమలు కావాలన్నారు. దళితుల సమస్యలను లైట్‌గా తీసుకుంటే భవిష్యత్తులో తీవ్ర ఆందోళనలు తప్పవు"అని స్పష్టం చేశారు. అధికారులు తక్షణమే సమస్యల పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళిక ప్రకటించాలని, ఆలస్యం జరిగితే ప్రజా పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుప్పం రూరల్ ఎస్సై రామకృష్ణ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ ,సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రసాద్ శిశు సంక్షేమ శాఖ, మండల శాఖ అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, మహిళలు, యువకులు పాల్గొని తమ సమస్యలను బహిరంగంగా వెల్లడించారు. పౌర హక్కుల పరిరక్షణ విషయంలో ఎలాంటి రాజీ ఉండదని,దళితుల గౌరవం కోసం పోరాటం కొనసాగుతుందని నాయకులు ప్రకటించారు.

మంత్రి నాదెండ్లకు ఘన స్వాగతం

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: తిరుపతి పార్లమెంట్ పర్యటన నిమిత్తం తిరుపతి కి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాలు ఆహారం, వినియోగదారులు వ్యవహారాలు మంత్రి జనసేన పార్టీ పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ ని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, పాలకమండలి సభ్యులు పగడాల మురళి తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో మర్యాద పూర్వకంగా కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది.

విఆర్ రాసాని గ్రంథాల ఆవిష్కరణ

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్: ప్రముఖ రచయిత డాక్టర్ వి.ఆర్ రాసాని సీమ యవనిక, నాలుగో నాటకం, మా ఊరి కథలు అనే మూడు గ్రంథాలను పలువురు ఆవిష్కరించారు. విద్యార్థిని సంక్షేమం, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఎస్వీయూలోని సెనేట్ హాల్లో శనివారం ఓఆర్ఐ డైరెక్టర్ ఆచార్య పిసి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సాంస్కృతిక విభాగం సంచాలకులు ఆచార్య బి.వి.మురళీధర్ హాజరై రచయిత రాయడం ఎంతో కష్టమైన పని అని, ఎన్నో పుస్తకాలు సమర్థవంతంగా రాస్తున్న రచయిత వి.ఆర్. రాసాని అని కితాబిచ్చారు. "సీమ యవనిక" గ్రంథాన్ని ఆచార్య నాగోలు కృష్ణారెడ్డి సమీక్ష చేశారు. నాటక రచన, దర్శకత్వం, నటన చేయగల సమర్థుడు రాసాని అని చెప్పారు. "నాలుగో నాటకం" పుస్తకాన్ని ఆంధ్రజ్యోతి మాజీ అసిస్టెంట్ ఎడిటర్ డాక్టర్ ఆర్.ఎం. ఉమామహేశ్వరరావు సమీక్ష చేశారు. చెంచులు, యానాదులు, దొమ్మరులు వంటి గిరిజన తెగల జీవితాలను రాయడానికి రచయిత వారి నివాసాలను, జీవితాలను దగ్గరగా చూశారని తెలిపారు. "మా ఊరు కథలు" పుస్తకం సమీక్షలో డాక్టర్ కొత్వాలు అమరేంద్ర రాసాని తన గ్రామంలో సన్నివేశాలను కథలుగా చిత్రీకరించారన్నారు. ఈ కార్యక్రమాన్ని కల్చరల్ కోఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్ నిర్వహించగా, డాక్టర్ కల్యాణ్, ప్రముఖ రచయితలు, అధ్యాపకులు, తెలుగు విభాగం, వివిధ విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్: శ్రీగోవిందరాజ స్వామి ఆర్ట్స్ కళాశాలలో కళాశాల సైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం వైస్ ప్రిన్సిపాల్ డా. ఎం.మాదన్న అధ్యక్షతన శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం గర్వించ తగ్గ వ్యక్తి సివి రామన్ అని, ఆయనకు నోబుల్ బహుమతి రావడానికి చేసిన పరిశోధనలు వివరించారు. సెట్విన్ సీఈఓ డాక్టర్ డి యశ్వంత్ మాట్లాడుతూ సివి రామన్ గురించి తెలియజేసి విద్యార్థులలో ప్రేరణ కలిగించారు. సెట్విన్ మేనేజర్ మోహన్ కుమార్ సివి రామన్ జీవిత విషయాల గురించి వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అండ్ జగదీష్ కుమార్, టీ శకుంతల, డా.వి.వెంకటలక్ష్మి, డా.జె.కొండలరావు, డా.ఎస్.వసంతకుమారి, డా.పి.సుగుణ,డా.కే.కోటేశ్వరయ్య, పి.హరీష్ రెడ్డి, డా.డి.సుధాకర్, డా.బి.రవి, డా.ఎన్.జయలక్ష్మి, డా.కే.శ్రీదేవి, కే.రేవతి, సి.దివ్య, ఎం.ప్రదా, ప్రియాసింగ్, డా.వినోద్, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

శిల్పారామంలో హోలీ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

తిరుపతి కల్చరల్ మేజర్న్యూస్ : తిరుపతిలో శిల్పారామం ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా శిల్పారామం, తిరుపతిలో హోలీ పండుగను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయబడ్డాయి. ఈ వేడుకలను బిగ్ ఎఫ్ఎం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గోడపత్రికను రాష్ట్ర శిల్పారామం చైర్పర్సన్ మంజుల రెడ్డి ఆవిష్కరించారు ఆమె మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన శిల్పారామంలో కుటుంబ సభ్యులందరూ కలిసి ఆనందంగా హోలీ పండుగను జరుపుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే శిల్పారామంలో కొనసాగుతున్న రాష్ట్ర చేనేత మేళాను కూడా సందర్శించి, వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన చేనేత కళాకారులను ప్రోత్సహించేందుకు పలు చేనేత వస్త్రాలను కొనుగోలు చేయాలని తిరుపతి నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, ఖాదర్, బిగ్ ఎఫ్ ఎం ప్రతినిధులు గగన్, సందీప్, తేజ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దే భవిష్యత్తు

డాక్టర్ బి.ఆర్ శ్రీనివాసమూర్తి

రామచంద్రపురం, మేజర్న్యూస్: భవిష్యత్తు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దేనని దయానంద సాగర్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ బి.ఆర్ శ్రీనివాసమూర్తి అన్నారు. శనివారం వెంకటరమపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో ఫార్మా సుదికల్ విద్య ఏఐ ఇంటిగ్రేటెడ్ పెడబోజి ఫర్ ఇండస్ట్రీ ఎడినెస్ అనే అంశంపై అవగాహన సదస్సు జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థుల్లో వృత్తిపరమైన సామర్థ్యాన్ని పెంపొందించడం ఫార్మసీ రంగాన్ని అభివృద్ధి చేయడం వాటి ప్రమాణాలను వెలుగుపరచడం వంటి వాటిని విద్యార్థులకు వివరించారు చెన్నైలోని ఆర్ ఎక్స్ డాక్టర్ ఆనంద్ దీపక్ మాట్లాడుతూ బోధనా శాస్త్రం పేరంటరల్ డెవలప్మెంట్ పై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు ఈ కార్యక్రమంలో హెచ్ఓడి డాక్టర్ సర్వం కుమార్ డైరెక్టర్లు డాక్టర్ లక్ష్మయ్య డాక్టర్ ప్రసన్నరాజు డాక్టర్ అరుణ్ కుమార్ డాక్టర్ రేఖ దేవి డాక్టర్ పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు... ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

కార్వేటినగరం మేజర్న్యూస్ : కారు – ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, మరో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని అన్నూరు గ్రామం వద్ద చిత్తూరు –పుత్తూరు జాతీయ రహదారిపై శనివారం చోటు చేసుకుంది. ఎస్సై తేజస్విని కథనం మేరకు కార్వేటినగరం మండలం, అన్నూరు వద్ద కారును పల్లి పట్టు గ్రామానికి చెందిన వెంకటేష్ అను అతను నిర్లక్ష్యంగా వాహనం నడుపుతూ ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. కార్వేటినగరం మండలం, కృష్ణ సముద్రం గ్రామానికి చెందిన ఏలుమలై (50) అక్కడికక్కడే మృతి చెందారు. అదే గ్రామానికి చెందిన ప్రేమ్ కుమార్(40)కి తీవ్ర గాయాలయింది. పోలీసులు మృతుని, గాయపడిన వారిని పుత్తూరు ప్రభుత్వా సుపత్రికి తరలించారు. గాయపడిన వ్యక్తిని మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయా హాస్పిటల్ కి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన వెస్ట్ పోలీసులు

– అభినందించిన జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు

తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్: నగరంలోని జ్యోతి సర్కిల్ పరిసర ప్రాంతంలో గస్తీ నిర్వహిస్తున్న వెస్ట్ పోలీస్ స్టేషన్ సిబ్బందికి శనివారం సాయంత్రం ఒక బాలుడు అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపించాడు. బాలుడు దారి తప్పినట్లు గుర్తించిన సిబ్బంది వెంటనే అతన్ని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి ఆరా తీశారు. పోలీసుల విచారణలో బాలుడు తన పేరు బాలకృష్ణ తండ్రి పేరు గిరిబాబు అని తెలిపాడు. దీనిపై తిరుపతి డీఎస్పీ ఆదేశాల మేరకు స్టేషన్ సీఐ మురళి కృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి, బాలుడి ఫోటో ఆధారంగా పరిసర ప్రాంతాల్లో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. తదుపరి విచారణలో తిరుపతి పూలవీధికి చెందిన గిరిబాబు అనే వ్యక్తి బాలుడి తండ్రిగా గుర్తించబడగా, కుటుంబ సభ్యులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, ధృవీకరణ అనంతరం బాలుడిని సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్పీ వెస్ట్ పోలీస్ స్టేషన్ సిబ్బంది అప్రమత్తతను వేగవంతమైన చర్యలను అభినందించారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యమని, ఇలాంటి సందర్భాల్లో పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటారని తెలిపారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలపై నిరంతరం పర్యవేక్షణ వహిస్తూ, రద్దీ ప్రాంతాలకు వెళ్లినప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలకు తమ తల్లిదండ్రుల పేర్లు, చిరునామా, ఫోన్ నంబర్లు తెలియజేయాలని సూచించారు.

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల బుక్‌లెట్ ఆవిష్కరణ

తిరుమల, మేజర్న్యూస్: ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల బుక్‌లెట్‌ను టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ఎం.రవిచంద్రతో కలిసి ఆవిష్కరించారు. తిరుమల అన్నమయ్య భవనంలో శనివారం బోర్డు సమావేశం అనంతరం ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ, మార్చి 27 నుండి ఏప్రిల్ 5వ తేది వరకు ఒంటిమిట్ట శ్రీ కోందండరామాలయ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 1వ తేదిన రాష్ట్ర పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణాన్ని టీటీడీ అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జేఈవోలు వి.వీరబ్రహ్మం, డా.ఎ. శరత్, సివిఎస్వో మురళికృష్ణ, పలువురు బోర్డు సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా ఉన్న తెలుగుగంగ 7వ బ్రాంచ్ కెనాల్ ను పూర్తి చేయండి

- జనత వారధిలో భాజపా వినతి

చిట్టమూరు మేజర్న్యూస్: అసంపూర్తిగా ఉన్న 7వ బ్రాంచ్ కెనాల్ పనులను పూర్తి చేసి చిట్టమూరు రైతాంగాన్ని ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం తిరుపతిలో నిర్వహించిన జనతా వారిధి కార్యక్రమంలో వినతి పత్రాన్ని సమర్పించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.ఆ పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి తిరుపతికి విచ్చేసిన సందర్భంగా ఆయనకు వినతి పత్రాన్ని అందజేసి తెలుగు గంగ 7వ బ్రాంచ్ కాలువ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి,పనులను పూర్తి చేయాలని కోరామన్నారు.ఏటా ఆఖరి తడికి నీరందక 10 గ్రామాల రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటోందని అసంపూర్తిగా ఉన్న గంగ కాలువ పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కూడా ప్రకటనలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పేటా నరేష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి అంజూరు అంకయ్య,తిరుపతి జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు ఎల్లసిరి వెంకటేశ్వర్లు గౌడ్, మండల ఉపాధ్యక్షులు సుంకర అల్లెయ్య, సీనియర్ నాయకులు దువ్వూరు శరత్ చంద్రారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దొంగల అరెస్ట్... బంగారం స్వాధీనం

పెళ్లకూరు మేజర్న్యూస్ : మండలంలోని కప్పగుంట కండ్రిగ,కానూరు రాజుపాలెం నాయుడుపేట పట్టణంలోని రాజుగోపాల్ పురం నందు గత రెండు నెలల నుండి అధిక మొత్తంలో బంగారం చోరీ జరిగిందని స్థానిక పోలిస్ స్టేషన్ లో భాదితులు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు స్వీకరించిన ఎస్సై దారం ఆదిలక్ష్మి తనదైన శైలలో నాయుడుపేట డి.ఎస్పీ చెంచుబాబు ఆదేశాలు మేరకు నాయుడుపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంఘమేశ్వర్ రావు ఆధ్వర్యంలో దర్యాప్తు ప్రారంభించి నిందుతులను పట్టుబట్టి వారి దగ్గర ఉన్న బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా నాయుడుపేట పట్టణంలోని సర్కిల్ ఆఫీస్ నందు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రూరల్ సి.ఐ సంఘమేశ్వర్ రావు మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రములోని గుమ్ముడి పూడి ప్రాంతానికి చెందిన ఘని మాబాషా,జి.సాయి కుమార్ రెండు నెలల క్రితం నాయుడుపేట పట్టణంలో,పెళ్లకూరు మండలంలో చోరీ చేసారని తెలిపారు.నిందితుల వద్ద నుండి సుమారు 92 గ్రాముల బంగారం,120 గ్రాముల వెండి అక్షరాల 14 లక్షల 34 వెల 400 రూపాయల బంగారు వెండిని వారు చోరీ చేసారని తెలిపారు. నిందితులను మండలంలోని తల్వాయిపాడు అండర్ బ్రిడ్జి క్రింద పట్టుబడడం జరిగిందన్నారు.ఈ కేసును చేసించిన పోలిస్ సిబ్బంది ఎస్సై దారం ఆదిలక్ష్మికి,తిరుపతి రావు, లోకేష్, వేణు కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ముత్యాపాడు చెరువులో గుర్తు తెలియని మృత దేహం

చిల్లకూరు, మేజర్న్యూస్ : మండల పరిధిలోని అపెక్స్ ఫుట్ వేర్ కంపెనీ సమీపంలో ముత్యాలపాడు చెరువు కాలువలో గుర్తు తెలియని మృతదేహాన్ని గురత్ఇంచారు. జాతీయ రహదారి పక్కన చెరువులోకి వెళ్లే కాలువ నీటిలో పడి ఉన్న మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. స్థానికుల సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికి తీసి, పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ప్రాంతీయ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. దీనిపై ,కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అంబేద్కర్ భవనస్థలాన్ని ఆక్రమణకు గురికాకుండా కాపాడండి

కుప్పం, మేజర్న్యూస్: ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ భవనస్థలాన్ని ఆక్రమణకు గురికాకుండా కాపాడండి అంటూ రామకుప్పం మండల దళిత గిరిజన సంఘాల నాయ కులు శనివారం ఇంచార్జి ఆర్డీవో విజయలక్ష్మీని కలిసి వినతిపత్రంను అందించారు. కుప్పం నియోజకవర్గం,రామకుప్పం మండలంలో శనివారం కొంతమంది భూ కబ్జాదారులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనానికి కేటాయించిన స్థలాన్ని కబ్జాచేయడం జరిగిందని దళిత గిరిజన సంఘాల నాయకులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న బహుజనసేన నాయకులు వెంటనే కుప్పం నియోజకవర్గ ఆర్డిఓ విజయలక్ష్మిను కలసి సంబంధిత విషయంపై వివరించారు. ఆ స్థలానికి సంబంధించిన పత్రాలు కూడా సమర్పించడం అయినదని తెలిపారు. ఇప్పటి కూటమి ప్రభుత్వమైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, చిత్తూరు జిల్లా ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్ రావు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ వార్లు దయతలచి భవనానికి నిధులు మంజూరు చేసి భవనం పూర్తి చేయించే దిశగా తీసుకువెళ్లాలని తమవారిని ఎస్సీ, ఎస్టీ, గిరిజన బహుజనులసంఘాల కల నెరవేరుస్తారని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నట్లు దళిత గిరిజన సంఘాల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజనసేన జిల్లా అధ్యక్షులు సతీష్, రాష్ట్ర కార్యదర్శి గోవిందప్ప, నియోజకవర్గం అధ్యక్షులు మహేష్, వన్యకుల విభాగ మండల కార్యవర్గ సభ్యుడు రాము, కాంగ్రెస్ పార్టీ నాయకులు రోహినప్ప, సుబ్రమణి, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

నాదెండ్ల మనోహర్ కు స్వాగతం పలికిన మురళి రాయలు

రేణిగుంట మేనేజర్న్యూస్: తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. వీరికి ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, జనసేన పార్టీ నాయకులు కందుకూరి మురళి రాయల్ పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గాన తిరుపతికి పయనమైయ్యారు.

తెప్పపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి విహారం

తిరుమల, మేజర్‌న్యూస్: తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాల్లో మూడో రోజైన శనివారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు తెప్పపై విహరించారు. ముందుగా సాయంత్రం 6 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారి ఉత్సవమూర్తుల ఊరేగింపు మొదలైంది. ఆలయ నాలుగు మాడ వీధుల గుండా పుష్కరిణి వద్దకు చేరుకుంది. స్వామి, అమ్మవార్లు మూడుసార్లు విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవాయిద్యాలు, వేదపండితుల వేదపారాయణం, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల సంకీర్తనల మధ్య తెప్పోత్సవం నేత్రపర్వంగా జరిగింది. తెప్పోత్సవాలలో భాగంగా స్వామి పుష్కరిణి చుట్టూ ఏర్పాటు చేసిన దశావతారాలు, పాండు రంగడు, శ్రీ పద్మావతి శ్రీనివాసుల రూపాలతో విద్యుద్దీపాలంకరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, పలువురు బోర్డు మెంబర్లు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బీఫార్మసీ, పీజీ రెగ్యులర్ ఫలితాలు విడుదల

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: ఎస్వీయూ పరిధిలో ఆగస్టు 2025లో జరిగిన బీ ఫార్మసీ మొదటి సెమిస్టర్, పీజీ రెగ్యులర్ రెండవ సెమిస్టర్ (ఆర్ట్స్) డిడిఈ, ఎస్ సి ఈ కెమిస్ట్రీ మొదటి సంవత్సరం పరీక్షల ఫలితాలు విడుదల చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ రాజమణిక్యం ఒక ప్రకటనలో తెలిపారు. విడుదలైన ఫలితాలు ఎస్వీయూ వెబ్సైట్లో అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు.

శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ

తిరుమల, మేజర్‌న్యూస్: శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగాన్ని టిటిడి చైర్మన్ బీఆర్.నాయుడు, ఈఓ ఎం.రవి చంద్రతో కలిసి ఆవిష్కరించారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో శనివారం టిటిడి ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఛైర్మన్ పంచాంగాన్ని ఆవిష్కరించారు. ఛైర్మన్ మాట్లాడుతూ, కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి అనుగ్రహంతో శ్రీ పరాభవ నామ సంవత్సరంలో మనందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సకల ఐశ్వర్యాలు సమకూరాలని ఆకాంక్షిస్తున్నాట్లు చెప్పారు. ధర్మప్రచారంలో భాగంగా టిటిడి ప్రతి ఏడాదీ తెలుగు సంవత్సరాది అయిన ఉగాది నాటికి పంచాంగాలను ముద్రించి భక్తులోకానికి అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా రాబోయే శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగాన్ని ఆకర్షణీయంగా ముద్రించింది. పంచాంగాన్ని రచించిన టిటిడి ఆస్థాన సిద్ధాంతి తంగిరాల వేంకటకృష్ణ పూర్ణ ప్రసాద్ సిద్ధాంతి గారికి, పరిష్కరించిన వైఖానసాగమ పండితులు ఆచార్య వేదాంతం విష్ణుభట్టాచార్యులు సులభంగా, అందరికీ అర్థమయ్యేలా పరిష్కరించారు. రాజాధి నవనాయకుల ఫలితాలతోపాటు రాశిఫలాలు, వధూవర గుణమేళనము, వివాహాది సుముహూర్త నిర్ణయాలు, టిటిడిలో నిర్వహించే విశేష ఉత్సవాలు తదితర విషయాలను చక్కగా వివరించారు. రూ.75/- విలువ గల ఈ పంచాంగం తిరుమల, తిరుపతిలో ఆదివారం నుంచి భక్తులకు అందుబాటులో ఉంటుంది. మిగతా టిటిడి సమాచార కేంద్రాలలో వచ్చే వారం నుండి పంచాంగం అందుబాటులో ఉంటుంది. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జేఈవోలు వి.వీరబ్రహ్మం, డా.ఎ.శరత్, సివిఎస్వో మురళికృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నారా లోకేష్‌బాబును కలసిన బల్లి

గూడూరు, మేజర్‌న్యూస్: విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబును కలసిన ఎంఎల్‌సి బల్లి కళ్యాణ్‌చక్రవర్తి పాఠశాలల్లో మౌళిక వసతులకల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. శనివారం అనకాపల్లి జిల్లాలో "బ్లూ జెట్ హెల్త్ కేర్" శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన నారా లోకేష్‌ని విశాఖపట్నం విమానాశ్రయం కలిశారు. సెలబ్రెటీ క్రికెట్ లీగులో పాల్గొనేందుకు విశాఖపట్నం విచ్చేసిన ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డితో పాటు కలిశారు.

నేడు, రేపు ఎస్ఎస్‌డి టోకెన్ల జారీ రద్దు

తిరుమల, మేజర్‌న్యూస్: ఇదివరకే టీటీడీ ప్రకటించిన విధంగా మార్చి 3వ తేదిన చంద్ర గ్రహణం కారణంగా మార్చి 2, 3వ తేదీలలో శ్రీవారి దర్శనాలకు సంబంధించి తిరుపతిలో జారీ చేసే స్లాటెడ్ సర్వ దర్శనం టోకెన్లు జారీ చేయబడవు. మార్చ్ 2, 3వ తేదీలకు సంబంధించిన ఎస్ఎస్‌డీ టోకెన్లు ముందురోజు అనగా మార్చి 1, 2వ తేదీల్లో జారీ చేయబడవు.మరలా మార్చి 4వ తేది దర్శనానికి సంబంధించిన సాధారణ టోకెన్లను మార్చి 3వ తేదిన జారీ చేయడం జరుగుతుంది. అదేవిధంగా మార్చి 3వ తేది వీఐపీ బ్రేక్ దర్శనాలను కూడా రద్దు చేయడమైనది. ఈ కారణంగా మార్చి 2వ తేదిన వీఐపీ దర్శన సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని భక్తులు టీటీడీకి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేయడమైనది.

కార్పొరేట్ విద్యా సంస్థల వేధింపులకు అడ్డుకట్ట లేదా?

శ్రీచైతన్య ఏజీఎం వేధింపులకు ప్రిన్సిపల్ బలి!

సిబ్బందికి గుదిబండగా రవాణ

వెలుగులోకి ఆత్మహత్య లేఖ

ఏజీఎంను తక్షణమే అరెస్ట్ చేయాలి!

సమగ్ర విచారణ జరపాలి

గూడూరు, మేజర్‌న్యూస్: కార్పొరేట్ విద్యా సంస్థల్లో టార్గెట్లు... పైస్థాయి అధికారుల వేధింపులకు మరో నిండు ప్రాణాన్ని బలితీసుకున్నాయి. శ్రీ చైతన్య కళాశాల ప్రిన్సిపల్ బూదూరు సునీల్ ఆత్మహత్య స్థానికంగా పెను సంచలనం సృష్టిస్తోంది. తన చావుకు శ్రీ చైతన్య స్కూల్ ఏజీఎం నర్ర శ్రీకాంత్ వేధింపులే కారణమని సునీల్ రాసిన ఆత్మహత్య లేఖ ఇప్పుడు విద్యాశాఖలో ప్రకంపనలు పుట్టిస్తోంది. మరోపక్క చనిపోయే ముందు సునీల్ తన అన్నకు రాసిన లేఖ ప్రతి ఒక్కరినీ కన్నీరు పెట్టిస్తోంది. "నా పిల్లల్ని ఐఏఎస్, ఐపీఎస్ చదివించాలన్నదే నా చివరి కోరిక అన్నా" అంటూ ఆ తండ్రి ఆవేదన బిడ్డల భవిష్యత్తుపై ఎన్నో ఆశలు ఉన్నప్పటికీ ఆ ఏజీఎం పెట్టిన నరకాన్ని భరించలేక, తన ప్రాణాలను తీసుకునేందుకు సిద్ధపడ్డారు. అక్కడ వేధింపులు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. ఏజీఎం నర్ర శ్రీకాంత్ కర్కశత్వంతో

సునీల్ ప్రాణత్యాగం!? విద్యాబోధన కంటే వ్యాపారమే పరమావధిగా సాగే కార్పొరేట్ (శ్రీ చైతన్య) యాజమాన్య పోకడలు, అధికారుల రాక్షస ప్రవృత్తి సునీల్ ప్రాణాల మీదకు తెచ్చాయి. గత కొంత కాలంగా ఏజీఎం నర్ర శ్రీకాంత్ పెడుతున్న మానసిక ఒత్తిడిని తట్టుకోలేక, ఆత్మగౌరవాన్ని చంపుకోలేక సునీల్ పురుగు మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డారు. చనిపోయే ముందు ఆయన రాసిన లేఖలో నర్రశ్రీకాంత్ పేరును స్పష్టంగా ప్రస్తావించడం, ఆ అధికారి ఎంతటి నరకాన్ని చూపించాడో అర్థం పడుతోంది. లేఖలో చావుకంటే కంటే భయంకరమైన వేధింపులకు గురి చేస్తున్న "నా చావుకు కారణం నర్ర శ్రీకాంత్" అంటూ సునీల్ రాసిన ఆఖరి అక్షరాలు ఆ వ్యవస్థలోని కుళ్లును బయటపెట్టాయి. అడ్మిషన్ల పేరుతో నో, మరే ఇతర టార్గెట్ల పేరుతోనో సామాన్య ఉద్యోగులను వేధించడం కార్పొరేట్ మాఫియాకు అలవాటుగా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. యాజమాన్యం విద్యార్థుల అడ్మిషన్లు, ఫీజులు వసూలుకు మాత్రమే పరిమితం కావడం విద్యార్థులను తరలించే రవాణ విభాగం ప్రిన్సిపల్స్‌పై నెట్టడం అన్ని చోట్ల సిబ్బంది తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నట్లు తెల్సింది. విద్యార్థులను తీసుకు వచ్చేందుకు తిరుగుతున్న బస్సులు, వ్యాన్‌లకు నెలవారి చెల్లింపులు చేయాల్సిన బాధ్యత ప్రిన్సిపల్స్‌పై పడడంతో అవి వసూలు కాకపోవడం యాజమాన్యం తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో ఏదో విధంగా వారికి చెల్లించయే క్రమంలో అప్పుల పాలౌతున్నట్లు తెల్సిం ది. ప్రిన్సిపల్ స్థాయి వ్యక్తి ఆత్మహత్య చేసు కోవడం అంటే పై సిబ్బంది పెడుతున్న వేధింపులు ఏ స్థాయిలో ఉన్నాయో ఊహిం చుకోవచ్చు. సునీల్ మృతితో ఆయన కుటుంబం వీధిన పడింది. పోలీసులు నర్ర శ్రీకాంత్‌పై ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. ఇలాంటి ఏజీఎంల ఆగడాలకు అడ్డుకట్ట వేయకపోతే, రేపు మరో ప్రిన్సిపల్ బలయ్యే ప్రమాదం ఉంది. శ్రీ చైతన్య యాజమాన్యం కూడా ఈ విషయంలో మౌనం వీడాలి. నర్ర శ్రీకాంత్‌ను తక్షణమే అరెస్ట్ చేయాలి. మృతుడి కుటుంబానికి శ్రీ చైతన్య యాజమాన్యం భారీ నష్టపరిహారం చెల్లించాలని కార్పొరేట్ సంస్థల్లో అధికారుల వేధింపులపై ప్రభుత్వం ప్రత్యేక విచారణ జరపాలి. శ్రీ చైతన్య యాజమాన్యం ఇప్పటికైనా స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావృ తం కాకుండా సంస్థలో ఉన్న లోటు పాట్లను సరిదిద్దాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాదితుడి కుటుంబానికి న్యాయం చేయాలని సర్వత్రా డిమాండ్ వ్యక్తమవుతోంది. అదే విధంగా కార్పొరేట్ సంస్థల్లో విద్యార్థులు, సిబ్బందికి తీవ్ర ఒత్తిడిలను తొలగించే విధంగా నిబంధనలు రూపొందించడంతో పాటు పర్యవేక్షణ బాద్యత కూడ తీసుకోవాల్సిన అవసరం ఈ సంఘటనతో వెలుగు చూస్తోంది.



ముగిసిన అంత్య క్రియలు... చిల్లకూరు మండలం కలవకొండ గ్రామంలోని అంత్యక్రియలు శనివారం సాయంత్రం ముగిశాయి. స్వగృహం నుంచి శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపల్ బూదూరు సునీల్‌కుమార్ భౌతికఖాయంతోపాటు కుటుంబ సభ్యులు, బందువు, స్నేహితుల ఆవేదన, రోధనల మద్య సాగాయి.

ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

రేస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా సైన్స్ ఎక్స్పో కార్యక్రమం

చిల్లకూరు మేజర్ న్యూస్: మండలంలోని చింతవరం గ్రామంలో ఉన్న రేస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో 2026 సైన్స్ ఎక్స్పో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు రూపొందించిన సైన్స్ నమూనాలను ముఖ్య అతిథులుగా విచ్చేసిన రిటైర్డ్ హెడ్మాస్టర్ పి.సంపత్ రెడ్డి,జిందాల్ పవర్ లిమిటెడ్ ప్లాంట్ హెడ్ సుల్తాన్ అహ్మద్ మన్సూరి, జడ్పీ హైస్కూల్ హెచ్.ఎం శివసుబ్రహ్మణ్యం లు పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎల్లసిరి బాలచెన్నయ్య మాట్లాడుతూ... రేస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదివే విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని, విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను సైన్స్ ఎక్స్పో వంటి కార్యక్రమాలు వెలికితీస్తాయని,విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలను మా పాఠశాలలో మరెన్నో నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.సైన్స్ ఎక్స్పోలో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతులమీదుగా బహుమతులను అందజేసి, అతిథులను ఘనంగా సన్మానించారు.అనంతరం విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు గుమ్మడి వెంకటసుబ్బయ్య,జాయింట్ సెక్రెటరీ జి.యమున, హెచ్.ఎం డి.లక్ష్మి,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఎగ్జిబిషన్ లో కాంగ్రెస్ నేత తలపా దామోదరం రెడ్డి

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: శ్రీకాళహస్తి పట్టణం పానగల్ శ్రీ చైతన్య పాఠశాల ప్రాంగణంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రూపా దేవి ఆధ్వర్యంలో సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసినటువంటి సైన్స్ ప్రయోగాలను తిలకించి, విద్యార్థులతో శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ సైన్స్ అనేది మానవుల అభివృద్ధికి మూలం అని విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ పెంచుకొని, భవిష్యత్ అవసరాలు దృష్ట్యా ప్రతి ఒక్క విద్యార్థి ప్రయోగాలు చేపట్టి భవిష్యత్తుకు అందజేయాలని, అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రూపా దేవి విద్యార్థులు కేవలం విద్య లోనే కాక మానవతా విలువల పట్ల, వారి ఆరోగ్యం పట్ల చైతన్య పరుస్తూ వారి బంగారు భవిష్యత్తుకు బీజాలు వేస్తూ కృషి చేస్తున్నారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, ముని కృష్ణయ్య, నాగరాజు, మహేష్, చరణ్, జోసెఫ్, అల్లావుద్దీన్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గోల్డ్ మెడల్ గ్రహీత వెంకట్రావుకు ఘన సన్మానం

చిట్టమూరు మేజర్ న్యూస్: ఇండియా మాస్టర్స్ అథ్లెటిక్ పోటీల్లో గోల్డ్,సిల్వర్ పథకాలు సాధించిన చిట్టమూరు మండల స్వర్ణ గ్రామ అధికారి జి వెంకటరావును శనివారం ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, మండల పరిషత్ కార్యాలయ అధికారులు,సిబ్బంది పలువురు ఘనంగా సన్మానించారు.రాష్ట్రస్థాయిలో నిర్వహించిన పోటీల్లో అర్హత సాధించి ఈనెల 11 నుండి 14వ తేదీ వరకు నాలుగు రోజులు పాటు మధ్యప్రదేశ్ లోని జబల్పూర్ లో నిర్వహించిన ఇండియా మాస్టర్ అథ్లెటిక్ పోటీల్లో పాల్గొని ఒక గోల్డ్ మెడల్,నాలుగు సిల్వర్ పథకాలను సాధించారు.ఇండివిజువల్ హై జంప్ లో గోల్డ్ మెడల్,లాంగ్ జంప్,ట్రిపుల్ జంప్ లో చేరో సిల్వర్ పథకాలు సాధించగా,రిలే పరుగు పందెం 100,400 మీటర్లలో మరో రెండు సిల్వర్ పథకాలు కైవసం చేసుకున్నారు.ఆ మేరకు శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయనను ఘనంగా పూలమాలలు, శాలువాలతో సన్మానించి,సత్కరించి,మెమెంటోను బహుకరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కాశీ నాయక్,జూనియర్ అసిస్టెంట్ మురళి,పంచాయతీ కార్యదర్శులు,పలువురు పాల్గొన్నారు.

స్విమ్స్‌లో కార్మికుల రిలే దీక్షలు రెండో రోజు

పేద కార్మికుల సమస్యలకు తక్షణ పరిష్కారం కోరుతూ సిఐటియు ఆందోళన

తిరుపతి ప్రతినిధి మేజర్‌న్యూస్: శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్(స్విమ్స్) డైరెక్టర్ కార్యాలయం ముందు కార్మికుల రిలే నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరుకున్నాయి. పేద కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ (సిఐటియు) ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగుతున్నాయి. రెండో రోజు దీక్షలకు మహిళా కార్మికులు నాయకత్వం వహించడం ప్రత్యేకంగా నిలిచింది. జయమ్మ, సుజాత, బుజ్జమ్మ, కుమారి, పద్మ, ప్రభావతి, నాగభూషణ, భారతి తదితరులు పూలమాలలు ధరించి నిరాహార దీక్షలో కూర్చున్నారు. సిఐటియు నగర అధ్యక్షురాలు పి. బుజ్జి దీక్షలను ప్రారంభిస్తూ మహిళలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా స్విమ్స్ కార్మికుల సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు కె. వేణుగోపాల్ మాట్లాడుతూ, కార్మికుల సమస్యలను మూడు నెలల్లో పరిష్కరిస్తామని యాజమాన్యం ఇచ్చిన హామీ అమలు కాక తొమ్మిది నెలలు గడిచినా చర్యలు లేకపోవడం అన్యాయమన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం యాజమాన్య బాధ్యత అని స్పష్టం చేశారు. సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎన్. మాధవ్ మాట్లాడుతూ, పేద కార్మికుల సమస్యలపై కాలయాపన చేయడం తగదన్నారు. వెంటనే చర్చలకు ఆహ్వానించి స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. అవసరమైతే ఉద్యమాన్ని మరింత విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. సిఐటియు నగర అధ్యక్షురాలు పి. బుజ్జి మాట్లాడుతూ, తక్కువ వేతనాలతో కుటుంబాలను పోషిస్తూ సేవలందిస్తున్న మహిళా కార్మికులు నిరసనకు దిగడం పరిస్థితి తీవ్రతకు నిదర్శనమన్నారు. వేతనాల పెంపు, హోదాల సవరణ, సంక్షేమ సౌకర్యాల కల్పన వంటి అంశాల్లో తక్షణ నిర్ణయం తీసుకోవాలని యాజమాన్యాన్ని కోరారు. ఈ దీక్షలకు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. జిల్లా కార్యదర్శి ఎన్.డి. శ్రీనివాసులు, అధ్యక్షుడు పి. మునిరాజా, నగర కార్యదర్శి దాసు, నగర అధ్యక్షుడు శ్రీరాములు నారాయణస్వామి తదితరులు సంఘీభావం తెలిపారు. సమస్యల పరిష్కారం వరకు ఉద్యమం కొనసాగుతుందని సిఐటియు నేతలు స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్విమ్స్ కార్మికుల సంఘం కార్యదర్శి జి. రవి, అధ్యక్షుడు వి. సూరి, ఖజాంచీ మారిముత్తు, నాయకులు గోపి, వెంకటేష్, మునీంద్ర, మునికృష్ణ, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. పేద కార్మికుల న్యాయమైన డిమాండ్లపై యాజమాన్యం తక్షణ చర్యలు తీసుకుంటుందా లేదా అన్నది ఇప్పుడు ఆసక్తిగా మారింది.

సైన్స్ అభివృద్ధితోనే దేశం అభివృద్ధి

నగరి మేజర్ న్యూస్ : ప్రపంచ సైన్స్ అభివృద్ధిలో భారతీయ శాస్త్రవేత్తలు కూడా ప్రముఖ పాత్ర పోషించారని పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి చంద్రమౌళి తెలిపారు. ఫిబ్రవరి 28వ తేదీ శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి చంద్రమౌళి సభకు అధ్యక్షత వహించి ప్రసంగించారు. వీరు మాట్లాడుతూ సర్ సివి రామన్ గారు రామన్ ఎఫెక్ట్ ను ఆవిష్కరించిన ఫిబ్రవరి 28వ తేదీని ప్రతి సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవం గా జరుపుకుంటారని తెలిపారు.. సి.వి.రామన్ భారత దేశంలో సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాన్ని అభివృద్ధి చేయడంలో ప్రముఖ పాత్ర వహించారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ లక్ష్యంగా మహిళలు శాస్త్ర సాంకేతిక అభివృద్ధిలో ప్రధాన పాత్ర వహించాలని ప్రిన్సిపాల్ గారు కోరారు. సభా ప్రారంభంలో సర్ సివి రామన్ చిత్రపటానికి పుష్పమాల వేసి నివాళులర్పించారు.సైన్స్ అభివృద్ధి చెందితేనే మన దేశం అభివృద్ధి చెందుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులలో సృజనాత్మకను,శాస్త్రీయ దృక్పథాన్ని పెంచడానికి, భారతీయ శాస్త్రవేత్తల కృషిని గౌరవించడానికి, కొత్త పరిశోధనలను ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటారని ఇతర వక్తలు తెలిపారు. జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా కళాశాలలో వ్యాసరచన, ఉపన్యాసం, క్విజ్,పోస్టర్ మేకింగ్ తదితర అంశాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమానికి డాక్టర్ టి. రఘురామన్,డాక్టర్ ఏ.సుజల స్వప్న స్మిత, డాక్టర్ ఎం. షర్మిల, డాక్టర్ సి.వెంకట కృష్ణయ్య, శ్రీమతి ఎస్. పద్మావతి, డాక్టర్ ఎం. నరసింహారెడ్డి, డాక్టర్ గాయత్రి, డాక్టర్ సుజన, డాక్టర్, శాంసన్ రాజు, మురళి మోహన్ రెడ్డి, డాక్టర్ ఎం.శంకర్రావు ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

రికార్డులు సరిలేనందున చందు ట్రావెల్స్ బస్సు సీజ్

తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ : చందు ట్రావెల్స్ బస్సును జిల్లా రవాణా శాఖ అధికారులు సీజ్ చేశారు. 27 రాత్రి హైదరాబాదు నుంచి బయలుదేరిన చందు ట్రావెల్స్ బస్సు మధ్యాహ్నం గడిచినప్పటికీ తిరుపతికి చేరుకోకపోవడంతో ఆలస్యానికి గల కారణాలు ప్రయాణికులకు చెప్పకుండా మొహం చాటేశారు. దీంతో బస్సులోని కొంతమంది ప్రయాణికులు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతికి సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న బండి చలపతి రవాణా శాఖ అధికారులకు ఫోన్ చేసి వివరాలను తెలియజేశారు. సమాచారం అందుకున్న జిల్లా రవాణా అధికారి కొర్రపాటి మురళీమోహన్ వెంటనే ఇన్స్పెక్టర్ వర్మకు సమాచారం ఇచ్చి బస్సు వద్దకు వెళ్లి ప్రయాణికులతో మాట్లాడి విషయాన్ని తెలుసుకున్నారు. అనంతరం బస్సు డాక్యుమెంటు పరిశీలించి ఫిట్నెస్, బస్సులో ఎమర్జెన్సీ విండో, కెపాసిటీకి మించి సీట్లు ఉండడం గమనించి డాక్యుమెంట్స్ సరిగ్గా లేకపోవడంతో బస్టాండ్ వద్ద బస్సును సీజ్ చేసి మంగళం ఆర్టీసీ డిపోకు తరలించారు. బస్సు ఆలస్యంతో ఇద్దరు ప్రయాణికులు సాఫ్ట్వేర్ ఉద్యోగం కోసం ఇంటర్వ్యూకు వెళ్లలేక పోయారు. దీంతో 20 లక్షలు ఉద్యోగాలు పోయిందని బండి చలపతి ఈ విషయంపై నేను వినియోగదారుల కోర్టులో కేసు వేస్తానని ట్రావెల్స్ యాజమాన్యానికి తెలిపారు.

నిబంధనాలకు లోబడి డైయింగ్ యూనిట్లు లేకపోతే రూ.లక్ష జరిమానా

నగరి మేజర్ న్యూస్ : నగరి మునిసిపల్ కార్యాలయము నందు డైయింగ్ పరిశ్రమ యజమానులు, కమిషనర్ , పర్యావరణ సేవాసమితి సభ్యులు కలిసి తీసుకొన్న నిర్ణయాలు పీసీబీ వారి నిర్ణయం మేరకు నిబంధనాలకు లోబడి నడపాలని , లేని పక్షం లో లక్షలాది రూపాయలు పెనాలిటీ ఉంటుంది అని తెలిపారు డైయింగ్ పరిశ్రమ మూలంగా ఉండే సమస్యలు వెంటనే తొలిగే విదంగా చర్యలు చేపట్టడం సంతోష దాయకం ఇన్ పుట్ అవుట్ పుట్ మీటర్లు బిగించి మానటరియంగ్ కమిటీ ద్వారా జరిగేలా నిర్ణయం జరిగింది తెలియజేసారు

పాతర్కడ్‌లో 50 ఎకరాల భూమిని ఎస్సీ, ఎస్టీ బీసీలకు పంచాలి

విజయపురం మేజర్ న్యూస్ : మండలంలోని పతార్కడు గ్రామంలో ఉన్న 50 ఎకరాల భూమిని పాతర్కాడు పంచాయతీలో ఉన్న ఎస్సీ, ఎస్టీ బీసీలకు పంచాలి. శనివారం పతర్కడు ఏఏడబ్ల్యు గ్రామంలో గ్రామ సభ జరిగింది. ఈ గ్రామ సభలో గ్రామస్తులం అందరూ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య పాల్గొని మాట్లాడుతూ ఇంటి స్థలాలు ఇవ్వాలని రెవెన్యూ అధికారులు ముందుకు రావడానికి స్వాగతిస్తున్నాము. గతంలో సంవత్సరం పాటు భూములు పంచాలని పోరాటం చేయడం జరిగింది. ఆ సందర్భంగా భూములు ప్రభుత్వ అధికారులు హామీ ఇవ్వడం జరిగింది. ఇంటి స్థలాలతోపాటు గ్రామంలో మిగులు ఉన్న 52 ఎకరాల భూమి ఉన్నందున భూమిలేని నిరుపేదలైన ఎస్సీ ఎస్టీ బీసీలకు పంచాలని గ్రామ సభలో అందరూ కలిసి ఎమ్మార్వోకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ భూమి మట్టి క్వారీలకు అనుమతి ఇవ్వకూడదని చదునైన భూమి కావున ఆ భూమి గ్రామస్తులకు పంచాలని కోరారు. ఈ గ్రామ సభలో విజయపురం మండలం ఎమ్మార్వో మండల సర్వేర్ శేఖర్, తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు రమేష్ రాజు ఇంటి స్థలాల పైన పాల్గొని మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ ఇంటి స్థలాలు ఇచ్చే దానికి అర్హులైన ప్రతి ఒక్కరికి స్థలాల కేటాయిస్తామని, స్థలం కేటాయింపు జరిగిన తరువాత గ్రామస్తులు అందరూ కలిసి అక్కడ గృహ నిర్మాణాలు జరపాలని కోరారు. అందుకు గ్రామస్తులు అంగీకరించడం జరిగింది. అనంతరం ఇంటి స్థలాలకు సంబంధించిన భూమిని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు బాలసుబ్రమణ్యం, రాజా, వెంకట్ రాజు, హరి, గోపి, మనీ, నాయకులు రాధా, మౌనిక, ఝాన్సీ, భూలక్ష్మి, మురుగమ్మ, ధన, వెంకట్ స్వామి పాల్గొన్నారు.

బాలికలు ఉచితంగా హెచ్‌పివి వ్యాక్సిన్

గూడూరు, మేజర్‌న్యూస్: క్యాన్సర్ మహమ్మారికి చరమ గీతం పాడాలన్న లక్ష్యంతో ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు రానున్నాయి. క్యాన్సర్‌తో తీవ్ర ఇబ్బందులు పడుతున్న మహిళలను కాపాడే యత్నంలో భాగంగా కొన్ని రకాల క్యాన్సర్‌కు చిన్న తనంలోనే వ్యాక్సిన్ వేయిందంతో సత్ఫలితాలు ఇస్తాయని ప్రయోగాలు రూడీ కావడంతో అమలుకు నిర్ణయం తీసుకున్నారు. ఇంట్లో 14 సంవత్సరాల వయస్సు గల బాలికలు ఉంటే మీకు దగ్గర్లోని పిహెచ్‌సిలకు తీసుకువెళ్ళి వ్యాక్సిన్ వేయించు కోవచ్చు. మహిళలు ఎక్కువ ఇబ్బందిపడుతున్న గర్భాశయ కాన్సర్ రాకుండా బాలికలకు హెచ్‌పివి టీకా పని చేస్తుంది. విలువైన టీకా ప్రయివేటులో అందుబాటులో ఉన్నా పేద మధ్య తరగతి ప్రజలు అందని ద్రాక్షలా ఉన్న వ్యాక్సిన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అండతో అందుబాటులోకి వచ్చింది. ఈ వ్యాక్సిన్ బాలికల భవిష్యత్తు ఆరోగ్యం కోసం ప్రభుత్వం పూర్తి ఉచితంగా ఇస్తోంది.

20 సంగా బాధ్యతలు నిర్వహించిన ఎలక్ట్రికల్ ఇంజనీర్ కె సత్యనారాయణకు ఘన సన్మానం

కుప్పం,మేజర్ న్యూస్: ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ విభాగం నందు ఎలక్ట్రికల్ ఇంజనీర్ కె . సత్యనారాయణ సుమారు 20 సంవత్సరములుగా బాధ్యతలు నిర్వహించి శనివారం పదవి విరమణ చెందారు. విశ్వవిద్యాలయ అధికారులు ఉపకులపతి ఆచార్య. యం. దొరస్వామి, రిజిస్ట్రార్ ఆచార్య వి. కిరణ్ కుమార్, డీన్ ఎకడమిక్ అఫైర్స్ ఆచార్య కే శ్యామల యూనివర్సిటీ ఇంజనీర్ ఎం.సి.రఘుపతి, డిప్యూటీ రిజిస్ట్రార్ ఎన్.మాధవ నాయుడు సత్యనారాయణ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా విశ్వవిద్యాలయ ఉద్యోగులు మరియు నాన్ టీచింగ్ ఉద్యోగ సంఘ నాయకులు అధ్యక్షులు అర్. శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి డాక్టర్. ఎస్.నరేష్, మురళి,కుమార్,నరసింహ ప్రసాద్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ద్రావిడ విశ్వవిద్యాలయం, పి ఆర్ ఓ, డాక్టర్ పిఎస్ గణేష్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి మార్క్ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

–ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ
– 32టిడిపి ప్రెసిడెంట్ ఏపీ బీసీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యర్శి హేమావతి

చిత్తూరు బ్యూరో మేజర్‌న్యూస్: యావత్ ప్రపంచంలోని రాష్ట్రాల అభివృద్ధిలో ఏ ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టని సంక్షేమ పథకాలను ఆంధ్ర రాష్ట్రంలో అమలుపరుస్తూ రాష్ట్ర అభివృద్ధికి కేరాఫ్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిలిచారని వృద్ధ, వికలాంగ ,వితంతు ల కోసం ముఖ్యమంత్రి మానస పుత్రికగా పేరుందిన పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఇండ్ల వద్దకే వెళ్లి అందిస్తున్నారు అని 32 వ డివిజన్ టిడిపి అధ్యక్షురాలు హేమావతి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడుగుజాడల్లో నడుస్తున్న చిత్తూరు నియోజకవర్గ శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ ఆదేశాలతో నగర పాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్ పర్యవేక్షణలో ఇంటింటా పెన్షన్ పండుగను నిర్వహిస్తున్నామని అన్నారు. శనివారం 32 వ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో పెన్షన్లను సచివాలయ కార్యదర్శులతో కలిసి లబ్ధిదారులకు అందించారు. ఈ డివిజన్ అధ్యక్షురాలు హేమావతి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నత విజన్ ద్వారా రాష్ట్ర అభివృద్ధికి కంకణ బద్ధులై రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నారని అన్నారు. ఆయన అడుగుజాడల్లో చిత్తూరు నియోజకవర్గంలో నియోజకవర్గ ఎండ్ అండ్ డైనమిక్ శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ సైతం నియోజకవర్గ అభివృద్ధికి కేర్ ఆఫ్ నిలిచారని అన్నారు. నియోజకవర్గ పరిధిలో పెన్షన్లను అందుకుంటున్న లబ్ధిదారులకు ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందించాలని ఆదేశించడంతో ఆయన ఆదేశానుసారం పెన్షన్లను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందిస్తున్నామన్నారు. చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధి పై చిత్తూరు శాసనసభ్యులు అసెంబ్లీలో గలమెత్తి చిత్తూరు సింహంగా మారారని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులను రప్పించడంలో ఆయనకు ఆయనే సాటి అన్నారు. గతంలో ఎంతో మంది శాసనసభ్యులు చిత్తూరు నియోజకవర్గాన్ని పాలించిన కనీసం నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి పై ప్రసంగించేందుకు ముందుకు రాలేకపోయారని కూడా తెలిపారు. అందుకు నిదర్శనం ప్రస్తుతం చిత్తూరు నగరంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలేనని అన్నారు. అందులో అత్యంత ముఖ్యమైనది చిత్తూరు ప్రజలను పట్టిపీడిస్తున్న ట్రాఫిక్ సమస్యను నివారించేందుకు రోడ్ల క్రమబద్ధీకరణ పనులు చేపట్టడమేనని అన్నారు . రోడ్ల విస్తరణలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా వాటిని అధిగమించి ప్రజల పక్షాన నిలబడి ఆ పనులను విజయవంతంగా చేయిస్తున్న ఘనత ఆయనకి దక్కుతుంది అన్నారు.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తమ సమస్యలుగా భావించి ఆ సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేస్తున్న ఘనత కూడా గురజాల జగన్ మోహన్ కి చెందుతుందని అలాగే 32 వ డివిజన్ పరిధిలో ప్రతినెల మొదటి రోజే 90% పెన్షన్లను లబ్ధిదారులకు అందిస్తున్నామన్నారు. ఈ పెన్షన్ల డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో వార్డ్ అడ్మిన్ కార్యదర్శి యోగేశ్వర్ కార్యదర్శులు హరికృష్ణ, ఏఎన్ఎం రుక్మిణి శానిటేషన్ మేస్త్రి దేవేంద్ర, తెలుగుదేశం పార్టీ నాయకులు పి రవికుమార్ ,కరీం భాషా, మలర్, విజయ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పదవీ విరమణ సభ

కుప్పం, మేజర్ న్యూస్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కార్యనిర్వహణ అధికారిగా సేవలందించిన డా. శెట్టి ఉగ్రనరసింహ రాధాకృష్ణ పదవీ విరమణ సందర్భంగా శనివారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎల్.బి. ప్రదీప్ కుమార్ తెలిపారు. అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ మృదుస్వభావి, స్నేహశీలి, పరిపాలనలో నిష్ణాతుడైన రాధాకృష్ణ తన 34 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో అనేక మైలురాళ్లు సాధించి కళాశాల అభివృద్ధికి విశేష సేవలు అందించారని కొనియాడారు. ఆయన పదవీ విరమణ అనంతరం శేష జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా గడవాలని ఆకాంక్షించారు. ప్రధానమంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్ కోఆర్డినేటర్ వి. నారాయణమూర్తి మాట్లాడుతూ, కళాశాల నుండి డిప్యూటేషన్‌పై విజయవాడలోని కమిషనర్ కార్యాలయంలో పనిచేస్తూ కూడా కళాశాల అభివృద్ధికి అంకితభావంతో కృషి చేశారని పేర్కొన్నారు. అనంతరం అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు రాధాకృష్ణని శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించి ఆయనతో గడిపిన అనుభవాలను స్మరించుకున్నారు. కార్యక్రమం భావోద్వేగ వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. సి. రాజ్యలక్ష్మి, డా. ఏ. చంద్రబాబు, నమ్రత, సాగర్, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ మాఫియాను అరికట్టాలి – సిపిఐ

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: ఔషధ నియంత్రణ శాఖ అవినీతి, ట్రేడ్ సంఘాలు మాఫియా, ఫార్మా–మెడికల్ దోపిడీ దేశంలో ప్రజారోగ్యాన్ని పూర్తిగా ప్రమాదంలో నెట్టేసిన నేపథ్యంతో శనివారం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సందర్భంగా శ్రీకాళహస్తి మెడికల్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపుల్లో ప్రతి అరు నెలకూ రూ.15,000 నుంచి రూ.25,000 వరకు అక్రమంగా వసూలు చేస్తున్న మామూలు రాకెట్ కొనసాగుతోంది. దీనికి కొందరు జిల్లా ట్రేడ్ సంఘాలు అధికారులు కుమ్మక్కు ప్రత్యక్ష కారణం అయినప్పటికీ, ఔషధ నియంత్రణ శాఖ ఈ దందాపై ఎలాంటి ఆంక్షలు విధించకపోవడం ప్రశ్నార్థకం. ఒకే ప్రీమిసెస్‌లో రిటైల్ లైసెన్స్ ఉన్న వ్యక్తికి హోల్‌సేల్ లైసెన్స్ కూడా మంజూరు చేయడం వాణిజ్య చట్టాలకు వ్యతిరేకం. సామర్థ్యానికి మించి లైసెన్సులను ఇవ్వడం విస్తృత అవకతవకలకు దారితీస్తోంది. రెబల్, పి సి డి వంటి పేర్లతో నిరర్థక, నకిలీ మందులు తయారు చేస్తున్న సంస్థలపై తనిఖీలు, నాణ్యత నిర్ధారణ చర్యలు లేకపోవడం జరుగుతున్నది. చట్టపరంగా తప్పనిసరి అయినప్పటికీ ఫార్మసిస్ట్ లేకుండానే అనేక దుకాణాలు నడుస్తున్నాయి. దీనిపై అధికారులు చూపుతున్న నిర్లిప్తత వ్యవస్థ మొత్తం చేతకాని పరిస్థితిని వెల్లడిస్తుంది. రద్దయిన కెమిస్ట్ సర్టిఫికెట్లతో లైసెన్సులు మంజూరు అవుతుండటం, అర్హతలేని వ్యక్తులు చేతుల్లో మందులు విక్రయం జరగడం ప్రాణాంతకం మారుతున్నది. ఫార్మసీ కౌన్సిల్ రీన్యువల్ లేకుండా లైసెన్సులు మంజూరు చేసిన డ్రగ్స్ ఇన్స్పెక్టర్లపై ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం శాఖలో అవినీతి పెరుగుతున్నది. జిల్లాల ట్రేడ్ సంఘాల కార్యాలయాలు అవినీతి అడ్డాలుగా మారి, డ్రగ్స్ ఇన్స్పెక్టర్లు, ఏడి లాగిన్‌లు నేరుగా పంచుకుంటూ లైసెన్సులు అడ్డదారులు కొనసాగిస్తున్నారు. కడపలో జరిగిన ఘటన ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ. ప్రభుత్వం అందించే ఫారం––35 పుస్తకాల బదులు తెల్ల కాగితాల్లో నకిలీ నమోదు పద్ధతులు అమల్లో ఉండి, ఒక్క షాపు నుండి 30,000 వరకు వసూళ్లు జరుగుతున్నాయి. ఫార్మసిస్ట్ లేని పరిస్థితుల్లో నమోదు చేసినా ఎలాంటి చర్యలు లేవు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు నాణ్యత తనిఖీలు లేకపోవడం ప్రజారోగ్యం పట్ల తీవ్రమైన నిర్లక్ష్యం. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 50,000 పైచిలుకు మెడికల్ షాపుల్లో 500 రకాల కొలతలు లంచాలు అమల్లో ఉండటం మొత్తం పరిశ్రమను అవినీతి కేంద్రంగా మార్చింది. మెడికల్ షాపులు ఫార్మా మాఫియా ఈ స్థాయిలో దోపిడీ చేస్తే, ఆసుపత్రులు––డయాగ్నొస్టిక్ సెంటర్లు నిర్వహిస్తున్న మరో మాఫియా ప్రజలు ఆరోగ్యాన్ని వాణిజ్య వస్తువుగా మార్చేసింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి మునెమ్మ గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

రూ.5,456.26 కోట్లతో టీటీడీ 2026-27 బడ్జెట్ ఆమోదం

- "శ్రీవారి ముడుపు పత్రం పథకం" ప్రారంభం
- విద్య, భద్రత, భక్తుల సౌకర్యాలకు ప్రాధాన్యం
- రూ.120 కోట్లతో అత్యాధునిక టెక్నాలజీతో వంటశాల
- టీటీడీపై అసత్య పోస్టులు పెట్టేవారిపై కఠిన చర్యలు.. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

తిరుమల, మేజర్ న్యూస్: టీటీడీ 2026--27 ఆర్థిక సంవత్సరానికి రూ.5,456.26 కోట్ల బడ్జెట్‌కు ధర్మకర్తల మండలి ఆమోదం తెలిపిందని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ బడ్జెట్‌కు ఆమోదం తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. తిరుమల అన్నమయ్య భవనంలో ఈవో ఎం.రవిచంద్రతో కలసి శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలతో టీటీడీ బోర్డు సబ్ కమిటీ సిఫార్సుల మేరకు టీటీడీ చరిత్రలో తొలిసారిగా తిరుమల తిరుపతి దేవస్థానం విద్యా సంస్థల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో మెరుగైన విద్యను అందించేందుకు గాను రూ.118.89 కోట్లు కేటాయింపు. ఇందులో భాగంగా డిజిటల్ క్లాస్ రూములు, అదనపు హాస్టల్ బ్లాకులు, వంట గదుల ఆధునీకరణ, ఇతర మౌళిక సదుపాయాలు వంటి సమూలమైన మార్పులను తీసుకొచ్చేందుకు ఆమోదం.భక్తుల విజ్ఞప్తి మేరకు శ్రీవారికి ముడుపులు అందించే దాతల సౌకర్యార్థం "శ్రీవారి ముడుపు పత్రం పథకం" ను ప్రయోగాత్మకంగా ప్రారంభించాలనే నిర్ణయం తీసుకున్నాం. ప్రస్తుతం భక్తులు మొక్కుల రూపంలో శ్రీవారి హుండీలో కానుకలు వేస్తున్నారు. ఇందుకు బదులుగా భక్తులు తిరుమలలో ఏర్పాటు చేసే కౌంటర్లలో ఖూ× ద్వారా చెల్లింపులు చేస్తే అందుకు తగిన ముడుపు పత్రాలు అందజేస్తారు. వాటిని నేరుగా శ్రీవారి హుండీలో వేయవచ్చు. తద్వారా భక్తులు నగదు, నాణేలు తీసుకు వచ్చేందుకు ఉన్న ఇబ్బందులు తొలగుతాయి. తిరుమలలో భక్తుల సౌకర్యార్థం అదనంగా మరో అన్న ప్రసాద భవనం, ఆధునిక వంటశాలను అత్యాధునిక టెక్నాలజీతో నిర్మించేందుకు రిలయన్స్ సంస్థ రూ.100 కోట్ల నుండి రూ.120 కోట్లు విరాళం అందించేందుకు ముందుకు రావడంతో పనులు ప్రారంభించేందుకు ఆమోదం. ఆలయాలు, ప్రాకారాలు, రాజ గోపురాలు తదితర నిర్మాణాలకు అయ్యే ఖర్చును దృష్టిలో ఉంచుకుని తదనుగుణంగా శ్రీవాణి ట్రస్టు మార్గదర్శకాలను మార్పు చేసేందుకు ఆమోదం. ఒంటిమిట్టలో 108 అడుగుల జాంబవంతుడి విగ్రహం ఏర్పాటుకు గాను డ్రై ఐల్యాండ్ నిర్మించేందుకు నిర్ణయం. అందుకుగాను రూ.20.17 కోట్లతో పనులకు ఆమోదం. కోయంబత్తూర్, గువహాటి, బెలగావి, అదేవిధంగా పాట్నా వద్ద మోకామ నగరంలో శ్రీవారి ఆలయాల నిర్మాణాలకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు టీటీడీకి కేటాయించిన భూమిని తీసుకునేందుకు ఆమోదం. వకుళమాత ఆలయంలో అక్షర గోవిందం పేరుతో అక్షరాభ్యాస కార్యక్రమం ప్రారంభించాలని నిర్ణయం. ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 1వ తేదీన జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణానికి విచ్చేసే దాదాపు 70 వేల మంది భక్తులకు ఈ ఏడాది అదనంగా రూ.50 విలువ చేసే తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని ఉచితంగా అందించాలని నిర్ణయించాం. గత ఏడాది తలంబ్రాల ప్యాకెట్ కిట్‌ను అందించిన విషయం తెలిసిందే. ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భక్తులను ఆకట్టుకునేలా రూ. 4.25 కోట్లతో విద్యుత్ అలంకరణలు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, ఎల్ఈడి బోర్డులు ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. ఆర్మీ వెల్ఫేర్ ప్లేస్‌మెంట్ ఆర్గనైజేషన్ ద్వారా తిరుపతిలో 356 మంది, తిరుమలలో 371 మంది భద్రత సిబ్బంది నియామకానికి ఆమోదం. అలిపిరి తనిఖీ కేంద్రంలో రూ.8 కోట్లతో ఎక్స్ రే బ్యాగేజ్ స్కానర్లు, డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు ఏర్పాటుకు ఆమోదం.తిరుమల, తిరుపతిలోని టీటీడీ గోశాలలు, పలమనేరులోని శ్రీవేంకటేశ్వర ఇంక్యూబేషన్ సెంటర్ లలో రూ.11.28 కోట్లతో అభివృద్ధి పనులకు ఆమోదం. టీటీడీ ఆలయాల్లో పరిచారకులుగా పని చేస్తున్న 51 మందికి అర్చకులుగా పదోన్నతి కల్పించేందుకు గాను ప్రభుత్వానికి నివేదించాలని నిర్ణయం. పార్వతీపురం మన్యం జిల్లాలో శ్రీ వేంకటేశ్వర దివ్య క్షేత్రం నిర్మాణానికి రూ.14.25 కోట్లు కేటాయింపు. తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామి ఆలయం చుట్టూ సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులకు ఆమోదం. దేశవ్యాప్తంగా ఉన్న టీటీడీ ఆలయాలు, సత్రాలు, విశ్రాంతి భవనాలు, యాత్రికుల వసతి సముదాయాలు, విద్యా సంస్థలు, ఆసుపత్రులు, కల్యాణ మండపాల భద్రతను పర్యవేక్షించేందుకు తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో రూ.10.75 కోట్లతో కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటుకు ఆమోదం. ఇటీవల చాలామంది తమ స్వప్రయోజనాల కోసం తిరుమలలో అసత్య కథనాలతో రీల్స్ చేసి సోషియల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. ఎంతో భక్తితో తిరుమల పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తుల మనోభావాలను దెబ్బతినేలా పోస్టు పెట్టేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని టీటీడీ హెచ్చరిస్తోంది. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జేఈవోలు వి.వీరబ్రహ్మం, డా.ఎ.శరత్, సివిఎస్వో మురళికృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

"దక్షిణ భారత కథా, నవలా సాహిత్యాల్లో స్త్రీల సమస్యలు - స్పందనలు, పరిష్కారాలు"విజయవంతంగా పూర్తి

కుప్పం, మేజర్ న్యూస్: మాలతి చందూర్ ఎండోమెంట్ లెక్చర్ సిరీస్ ద్వారా "దక్షిణ భారత కథా, నవలా సాహిత్యాల్లో స్త్రీల సమస్యలు – స్పందనలు, పరిష్కారాలు" అనే అంశంపై నాలుగు రాష్ట్రాల్లోని స్త్రీవాద రచయితల్ని, విమర్శకులను ఆహ్వానించి ద్రావిడ విశ్వవిద్యాలయం నందు ఉపన్యాస పరంపరను ఏర్పాటు చేసి, విజయవంతంగా పూర్తి చేసినందుకు తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ పళనిని గౌరవనీయులైన ఉపాధ్యక్షులు, కులసచివులు సత్కరించారు. తెలుగు శాఖకు అభినందనలు తెలియజేశారు. ఈ అంశం ద్రావిడ విశ్వవిద్యాలయాల స్థాపన ఉద్దేశాలకు అనుగుణంగా ఉన్నదని ఇటువంటి కార్యక్రమాల్ని నిర్వహించడం చాలా సముచితంగా ఉందని ఉపాధ్యక్షులు తెలిపారు. ముందు ముందు ఇటువంటి తులనాత్మక అధ్యయన కార్యక్రమాలను మరిన్ని ఏర్పాటు చేయాలని అన్ని భాషా విభాగాల శాఖల అధ్యక్షులను కోరారు.

విద్యార్థులు సివి.రామన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

పెద్దపంజాణి,మేజర్ న్యూస్: విద్యార్థులు విద్యలో సర్ సివి రామన్ ను ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పెద్దపంజాణి మండలం కరసనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అమర్నాథ్ అన్నారు. శనివారం కరసనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం అమర్నాథ్ మాట్లాడుతూ నేటి బాలబాలికలే రేపటి భావి భారత పౌరులని, విద్యార్థులు సర్ సివి రామన్ ను ఆదర్శంగా తీసుకుని విద్యలోరాణించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.జీవశాస్త్రం ఉపాధ్యాయుడు వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చార్ట్స్, మోడల్స్, వర్కింగ్ మోడల్స్ ను, వినూత్న రీతిలో తయారుచేసి ప్రదర్శించారని, వర్షపు నీటిని నిలువు చేయడం శుద్ధి చేయడం, ఉపయోగించడం, మొక్కలు ఆహారాన్ని తయారు చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, వ్యర్థ పదార్థాల నిర్వహణ, గ్లోబలైజేషన్ తదితర అంశాలను ప్రదర్శించడం జరిగిందని వివరించారు. అనంతరం వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, క్విజ్ మరియు ఉత్తమ ప్రయోగాల ప్రదర్శనలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగమంజరి, మనోహర్, ప్రేమకుమార్, రామాంజులు, భాస్కర్, శ్రీనివాసన్,ప్రసూన, విద్యార్థులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి గ్రస్తులకు పోషకాహార కిట్లు పంపిణి

తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్ : జిల్లా క్షయనివారణ అధికారి ఆఫీసు నందు డా. వి బాలకృష్ణ నాయక్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.పి. శైలజ జిల్లా క్షయ నివారణ అధికారి ఆధ్వర్యంలో 200 మంది క్షయ వ్యాధి గ్రాస్తులకు శనివారం పోషకహార కిట్లు లిమ్యాండాలిస్ ఇండియా ప్రుడ్స్ ప్రయివేట్ లిమిటెడ్‌లి(భాస్కర్ కుమార్, యశ్వంత్ రెడ్డి, సురేంద్ర కుమార్ – శ్రీ సిటీ) వారి ఆధ్వర్యంలో బాల భారత్ రక్ష స్వచ్ఛంద సేవా సంస్థ(ఫజల్,బాలాజీ) ధ్వారా కిట్లు పంపిణి కార్యక్రమం ఘన విజయం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా డా. రాజా డిఎన్ఎమ్ఓ ఎన్ టి ఈ పి ఉద్యోగులు సుకన్య డీపీసీ, కిరణ్ కుమార్ పీపీఎం, యస్.టి.యల్.యస్, యస్.టి.యస్ టి.బి హె.చ్.విలు పాల్గొన్నారు.

ఉద్యానశాఖ ఆధ్వర్యంలో మామిడి రైతులకు శిక్షణ

ఐరాల, మేజర్ న్యూస్: చిత్తూరు జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఐరాల మండలం ఎగువ చవటపల్లి గ్రామ నందు గడ్డం లోకనాథం నాయుడు కు చెందిన మామిడి తోట లో మామిడి పంట నందు పూత, పిందె,కాయ దశల్లో చేపట్టవలసిన యాజమాన్యం పై రైతు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎ పి యం ఐ పి పథక సంచాలకులు పి వి రమణ మాట్లాడుతూ మామిడి పంటలో తోట యాజమాన్యం చాలా ముఖ్య విషయం అని తోటల్లో కొమ్మల కత్తిరింపులు, ఎరువుల యాజమాన్యం, సూక్ష్మ ధాతు లోప సవరణ, పిచికారీ విధానం, కాయ కోత , రవాణ, మార్కెటింగ్ మెలుకువల ను ప్రణాళికా బద్ధంగా పాటించడం వల్ల పంట పెట్టుబడి తగ్గడం తో పాటు మార్కెట్ ప్రతికూల పరిస్థితుల్లో కూడా రైతు నష్టపోయే స్తితి తగ్గించుకోవచ్చు తద్వారా ఆదాయం క్రమంగా పెరుగుతుందని అన్నారు. అలాగే డాట్ సెంటర్ ప్రధాన శాస్త్రవేత్త రామకృష్ణ మాట్లాడుతూ పూత అనంతరం పిందె దశలో తేనె మంచు పురుగు, తామర పురుగు, నల్ల మచ్చ తెగులు, బూడిద తెగులు నివారణకు అసిఫేట్ం బుప్రోఫెజిన్ 1.5 గ్రాములు ం థయోఫినైట్ మిథైల్ 1గ్రాం ప్లానోఫిక్స్ 0.2 ఎం ఎల్ ం సూక్ష్మ పోషక మిశ్రమం 5గ్రాముల చొప్పున లీటరుకు కలిపి పిచికారి చేయాలని , అలాగే లద్దెపురుగు (కేటర్ ఫిల్లర్) నివారణకు ఎమామెక్టిన్ బెంజోయేట్ 0.5 జి జి ఎం పేర్ లీట్ పిచికారి చేయాలి , మామిడి లో ఎరువుల యాజమాన్యంలో పచ్చిరొట్ట పంటలు ,జీవన ఎరువులు అవసరం అని రైతు లు తప్పక వాడాలి అని తెలియజేశారు. అదేవిధంగా ఎ పి ఎం ఐ పి పథక సంచాలకులు ఫజలున్నీషా బేగం మాట్లాడుతూ రైతులు మామిడి తోటలలో సూక్ష్మ సేద్యం వల్ల అధిక సాగు విస్తీర్ణం మరియు నాణ్యమైన దిగుబడి పొందుతున్నారు అని, అందుకే ప్రభుత్వం ప్రాధాన్యత వల్ల బిందు, తుంపర్ల సేద్య పరికరాలు సబ్సిడీ తో అవసరం ఉన్న ప్రతి రైతుకూ అందిస్తున్నామని , బిందు సేద్యం ఆటోమేషన్ ద్వారా సాగు చేయడానికి ప్రభుత్వం సబ్సిడీ తో ప్రోత్సాహం ఇస్తోంది అని తెలియజేశారు.

అంతేకాకుండా ఉద్యాన అధికారిణి సాగరిక మాట్లాడుతూ ఉద్యాన శాఖ ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రోత్సాహక పథకాల గురించి కావలసిన రైతులు రైతు సేవా కేంద్రం నందు సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఎం ఐ డి సి నరేష్, వి హెచ్ ఎ. రామా చైతన్య,ఎం ఐ ఏ ఓ దొరబాబు లతోపాటు పలువురు మామిడి రైతులు పాల్గొన్నారు.

విద్యుత్ స్వయం సమృద్ధి నియోజకవర్గంగా కుప్పం

-250 మె.వా. సోలార్ విద్యుత్తుకు సన్నాహాలు -ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి వెల్లడి

తిరుపతిసిటీ, మేజర్న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా చిత్తూరు జిల్లాలోని కుప్పం నియోజకవర్గాన్ని విద్యుత్ స్వయం సమృద్ధి నియోజకవర్గం (ట్రాన్స్ ఫార్మింగ్ కుప్పం ఇంటూ ఎనర్జీ సెల్ఫ్ సఫీషియెంట్ కాన్స్టిట్యూఎన్సీ)గా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు.కుప్పం నియోజకవర్గంలో విద్యుత్ సంబంధిత అభివృద్ధి పనులపై ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి శనివారం ఉదయం వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సిఎండి శివశంకర్ లోతేటి మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గం పరిధిలో ప్రస్తుతం 250 మె.వా. విద్యుత్ డిమాండ్ వుందని, ఈ విద్యుత్తును కుప్పం పరిధిలోనే పునరుత్పాదక ఇంధన వనరుల ద్వారా ఉత్పత్తి చేసే విధంగా ప్రణాళికను రూపొందించి, అమలు చేస్తున్నామమని వివరించారు. కుప్పం నియోజకవర్గం పరిధిలో ఫీడర్ లెవెల్ సోలరైజేషన్ ద్వారా 141 మె.వా. విద్యుదుత్పత్తికి సంబంధించిన పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా ఎస్సీ/ ఎస్టీ గృహ వినియోగదారులు కోసం 4.36 మె.వా. విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ పనులు కొనసాగుతున్నాయని,50 మె.వా. బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్ పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ చేపడుతున్నామని తెలియజేశారు. ఇక కుప్పం పరిధిలో 40 మె.వా.సామర్థ్యంతో మరో 49 వేల గృహాలకు కూడా రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ఏర్పాటు పనులకు సంబందించిన ప్రతిపాదనల్ని సిద్ధం చేశామన్నారు. కుప్పం నియోజకవర్గంలో ఈ పనులు పూర్తి చేయడం ద్వారా 250 మె.వా. పునరుత్పాదక ఇంధన వనరుల విద్యుత్తు ఉత్పత్తి అవుతుందని, ఈ యేడాది చివరికల్లా పనుల్ని పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, గుత్తేదారుల్ని ఆదేశించారు. కుప్పం నియోజకవర్గంలో ట్రాన్స్కో సబ్ స్టేషన్ ను నిర్మించేందుకు వీలుగా స్థల సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులను సకాలంలో పూర్తి చేయాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు పి. అయూబ్ ఖాన్,కె.గురవయ్య, చీఫ్ జనరల్ మేనేజర్లు యం. ఉమాపతి, యం.కృష్ణారెడ్డి, చిత్తూరు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ పి.ఇస్మాయిల్ అహ్మద్, రెస్కో మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. సోమశేఖర్, ఎపిట్రాన్స్కో, నెడ్ క్యాప్ అధికారులు, గుత్తేదారులు పాల్గొన్నారు.

పింఛన్ల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.నెలవల

దొరవారి సత్రం, మేజర్ న్యూస్: దొరవారిసత్రం మండలం ఏకొల్లు గ్రామ పంచాయితీ లో అధికారులు ,నాయకులతో కలిసి శనివారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా "నెలవల విజయశ్రీ లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి స్వయంగా పింఛను అందించారు. గ్రామంలోని ప్రతి లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి మరి ఫించన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా"8 విజయశ్రీ వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పేదరికం లేని సమాజమే కుటమి ప్రభుత్వ లక్ష్యమని, సంపద సృష్టించి, పేదలకు పంచుతామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఏకొల్లు మాజీ ఎంపీటీసీ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ మా గ్రామంలో శ్మశాన వాటిక లేదు, గతంలో సర్వే నంబర్ 463 లో పట్టాలు ఇచ్చారని .ఇప్పటికీ లబ్ధిదారులకు చెందలేదు మరియు సీసీ రోడ్లు కావాలని ఎమ్మెల్యేను కోరారు.ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వేమసాని శ్రీనివాసుల నాయుడు, సూళ్లూరుపేట ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్, తిరుమూరు సుధాకర్ రెడ్డి, సర్పంచ్ ఆవుల బ్లెస్సీ, మాజీ ఎంపీటీసీ ఉదయ్ కుమార్,స్థానిక కూటమి నాయకులు విజయ్ కుమార్, మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

సైన్స్ పరిశోధనలు సామాన్యులకు ఉపయోగపడాలి

పాకాల, మేజర్ న్యూస్: నిరంతరాయంగా సాగుతున్న సైన్స్ పరిశోధనలు సామాన్యులకు ఉపయోగపడేలా ఉండాలని పాకాల స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఎస్ వి రమేష్ కుమార్ అన్నారు. కళాశాలలో సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ దయానంద రెడ్డి యువత, మహిళల కృషితో భారతదేశం త్వరగా అభివృద్ధి చెందిన దేశంగా పేరు గాంచాలన్నారు. డాక్టర్ మీరా సాహెబ్ మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలని, సైన్స్ విద్యార్థులలో ఆలోచనలను పెంచుతుందన్నారు. విద్యార్థులు నమూనా ప్రాజెక్టులు రూపొందించి వాటి పనితీరును వివరించిన తీరు ఆకట్టుకుంది. నీటి ట్యాంకులో వాటర్ లెవెల్స్ ఇంట్లో నుండే తెలుసుకునే ప్రదర్శన అందరిని ఆకర్షించింది. విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, పోస్టర్ ప్రదర్శన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మాశిలామణి కార్యక్రమ కన్వీనర్ మోహనో బెహరా అధ్యాపకులు రేఖ, కుమార్ రాజా, ఢిల్లీ ప్రసాద్, మాధవి విద్యార్థులు పాల్గొన్నారు.

పెంక్షన్ పంపిణీ చేసిన విఆర్ఓ కె.బాబు

తడ, మేజర్ న్యూస్: తడ మండలం, కారూరు పంచాయతీ పరిధిలోని బాలకృష్ణాపురం గ్రామం లో శనివారం ఓడ రేవు వద్ద వి ఆర్ ఓ కె బాబు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వి ఆర్ ఓ కె బాబు మాట్లాడుతూ కారురు గ్రామంలో లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేసి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో సైన్స్ డే వేడుకలు

పుంగనూరు, మేజర్న్యూస్: పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ నందు శనివారం సైన్స్ డే వేడుకలు కరస్పండెంట్ మనోజ్, ప్రధానోపాధ్యాయురాలు డా. సి.పవిత్రల ఆధ్వర్యంలో ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులు గా పుంగనూరు శుభరాం డిగ్రీ కళాశాల ఉపాధ్యాయురాలు ప్రథిమ, సీనియర్ జర్నలిస్ట్ జీ తెలుగు న్యూస్ సతీష్ కుమార్ రాజులు హాజరయ్యారు.మొదట సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మొదటి తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థిని, విద్యార్థులు ఎంతో సృజనాత్మకతతో వివిధ రకాల ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ సైన్స్ అంటే నాలెడ్జ్ అని, సైన్స్ లేనిదే ఈ సృష్టి లేదన్నారు. ప్రతి ఒక్కరు వారి జీవితంలో ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అర్థం చేసుకునేలా ఎదగాలని, ప్రతిదాన్ని చూసి తమలో తామే ప్రశ్నించుకునే తత్వాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థుల్లో విజ్ఞాన పిపాసను పెంచేందుకు, సైన్స్ పట్ల ఆసక్తిని పెంచేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడిందని అన్నారు. విద్యార్థులు తయారు చేసిన వాయు ఉపరితల పీడనం, విద్యుత్ ఉత్పత్తి విధానం, రీన్యూవబుల్ ఎనర్జీ, రోబోటిక్స్ మోడళ్లను ముఖ్య అతిథు లు పరిశీలించి, ఎంతో ప్రశంసించారు. కరస్పాండంట్ మనోజ్ మాట్లాడుతూ పిల్లల పరిశోధనా సామర్థ్యం చూసి గర్వపడుతున్నానని, మీకు ఇలాంటి అవకాశాలు కల్పించిన ఉపాధ్యాయులకు, యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. విద్యార్థులు జ్ఞానాన్ని పెంచుకోవడానికి ప్రయోగాత్మక విధానం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు.

ఇంటి వద్దకే 'ఎన్టీఆర్ భరోసా'

- పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు

- అర్హులందరికీ పింఛన్లు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

కుప్పం,మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం లక్ష్యంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను అర్హులైన లబ్ధిదారులకు ఉదయాన్నే సచివాలయం సిబ్బంది ద్వారా వారి ఇంటి వద్దకు వెళ్ళి క్రమం తప్పకుండా పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతుందని పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కుప్పం పట్టణం కొత్తపేట 11వ క్లస్టర్ పరిధిలోని 15 వ వార్డులో ఒక రోజు ముందుగానే పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, చిత్తూరు జిల్లా అధ్యక్షులు షణ్ముగం రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్ లు హాజరై లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, 11వ క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్, యూనిట్ ఇంచార్జ్ అప్పు (ముఖేష్) స్థానిక ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యునిగా సుబ్రహ్మణ్యం

తిరుపతి, మేజర్ న్యూస్ : రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్‌గా తిరుపతి నగరం రాయల చెరువు రోడ్డు ఎస్బిఐ కాలనీకి చెందిన టిడిపి సీనియర్ నేత కొలకలపూడి సుబ్రహ్మణ్యం ను కూటమి ప్రభుత్వం అధిష్టానం నియమించారు. సుబ్రహ్మణ్యం గత 40 సంవత్సరాలకు పైగా తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ తన డివిజన్లో పార్టీ బలోపేతం చేయడంతో పాటు 2024 ఎన్నికలలో పార్టీ అధిష్టానం పిలుపుమేరకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గెలుపు కోసం విశేషంగా కృషి చేశారు. మొదట స్వర్గీయ మున్సిపల్ చైర్మన్ కందాటి శంకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ మన్నూరు వెంకటరమణ ల వెన్నంటే ఉండేవారు. సుబ్రహ్మణ్యం తెలుగుదేశం పార్టీలో ఉంటూ నాయకుల చే గుర్తింపు పొందారు. అప్పటినుంచి నేటి వరకు తెలుగుదేశం పార్టీలోనే ఉంటూ పార్టీ అధిష్టానం సూచనల మేరకు కార్యక్రమంలో పాల్గొంటూ పార్టీ అభివృద్ధి, సంక్షేమం, బలోపేతమే లక్ష్యంగా ముందుకు పోతున్నారు. సుబ్రహ్మణ్యం సేవలను గుర్తించిన తెలుగుదేశం పార్టీ అధిష్టానం రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ గా నియమించారు. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నేత, విద్యా శాఖ మంత్రి లోకేష్, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, టి ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురాం రాజు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్,తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి మన్నూరు సుగుణమ్మ, టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పనబాక లక్ష్మి, డాలర్ దివాకర్ రెడ్డి, టిడిపి నాయకులకు సుబ్రహ్మణ్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మీడియాతో సుబ్రమణ్యం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో పర్యటించి ఫ్యాక్టరీలలో కార్పొరేట్ సంస్థలలో కనీస వేతనాలను వర్తర్లకు అందేలా చేయడంతో పాటు వారికి సంక్షేమం అందిస్తున్నారా లేదా అనేది పరిశీలించి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, కార్మిక శాఖ మంత్రి సుభాష్‌ల దృష్టికి తీసుకెళ్లడమే తన లక్ష్యమని చెప్పారు. కొలకలపూడి సుబ్రహ్మణ్యం రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు.

పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మాధవ రెడ్డి

పుంగనూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మంగళం పంచాయతీ మంగళం గ్రామం నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో శనివారం మండల టిడిపి నాయకులు మాధవరెడ్డి పాల్గొన్నారు.

రికార్డులు సరిలేనందున చందు ట్రావెల్స్ బస్సు సీజ్

తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్: చందు ట్రావెల్స్ బస్సును జిల్లా రవాణా శాఖ అధికారులు సీజ్ చేశారు. 27 రాత్రి హైదరాబాదు నుంచి బయలుదేరిన చందు ట్రావెల్స్ బస్సు మధ్యాహ్నం గడిచినప్పటికీ తిరుపతికి చేరుకోకపోవడంతో ఆలస్యానికి గల కారణాలుప్రయాణికులకు చెప్పకుండా మొహం చాటేశారు. దీంతో బస్సులోని కొంతమంది ప్రయాణికులు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతికి సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న బండి చలపతి రవాణాశాఖ అధికారులకు ఫోన్ చేసి వివరాలను తెలియజేశారు. సమాచారం అందుకున్న జిల్లా రవాణా అధికారి కొర్రపాటి మురళీ మోహన్ వెంటనే ఇన్స్పెక్టర్ వర్మకు సమాచారం ఇచ్చి బస్సు వద్దకు వెళ్లి ప్రయాణికులతో మాట్లాడి విషయాన్ని తెలుసుకున్నారు. అనంతరం బస్సు డాక్యుమెంటు పరిశీలించి ఫిట్నెస్, బస్సులో ఎమర్జెన్సీ విండో, కెపాసిటీకి మించి సీట్లు ఉండడం గమనించి డాక్యుమెంట్స్ సరిగ్గా లేకపోవడంతో బస్టాండ్ వద్ద బస్సును సీజ్ చేసి మంగళం ఆర్టీసీ డిపోకు తరలించారు. బస్సు ఆలస్యంతో ఇద్దరు ప్రయాణికులు సాఫ్ట్వేర్ ఉద్యోగం కోసం ఇంటర్వ్యూకు వెళ్లలేక పోయారు. దీంతో 20లక్షలు ఉద్యోగాలు పోయిందని బండి చలపతి ఈ విషయంపై నేను వినియోగదారుల కోర్టులో కేసు వేస్తానని ట్రావెల్స్ యాజమాన్యానికి తెలిపారు.

వాహనాలను తనిఖీ చేసిన ఎంవిఐ సుప్రియ

పుంగనూరు, మేజర్‌న్యూస్: పట్టణ పరిధిలోని మదనపల్లి పలమనేర్ బైపాస్ నందు శనివారం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సుప్రియ వాహనాలు తనిఖీ నిర్వహించారు. వాహనాలకు ఆర్‌సి, రోడ్ పర్మిట్ ఇన్సూరెన్స్, పొల్యూషన్, డ్రైవర్లకు లైసెన్సులు ఉన్నాయా లేవా అని క్షుణ్ణంగా పరిశీలించి తనిఖీలు నిర్వహించారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అవ్వాతాతలకు వరం

నాయుడుపేట, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అవ్వాతాతలకు వరంలాంటివని తెలుగుదేశంపార్టీ నాయకులు వినుకొండ ధనుంజయ పేర్కొన్నారు. నాయుడుపేట మున్సిపాలిటీలోని లోతువానిగుంట గ్రామంలో శనివారం తెలుగుదేశం పార్టీ నాయకు లు వినుకొండ ధనుంజయ కార్య దర్శి హేమంత్‌తో కలసి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు లోతువానిగుంట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ లను పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు.

ఆర్కే నెక్స్ట్ జెన్ స్కూల్లో "సైన్స్ ఎక్సపో

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: ఆర్కే నెక్స్ట్ జెన్ విద్యాసంస్థలలోని వీక్ష క్యాంపస్లో సైన్స్ ఎక్స్ పో 2.2ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా లెఫ్టెనెంట్ డాక్టర్ కామేశ్వర్ శర్మ, యాదవిల్లి వెంకటరమణ రామ, శర్మ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ఢిల్లీ పబ్లిక్‌స్కూల్, గౌరవ అతిథిగా ఎంఈఓ బాలాజీ, స్కూల్ డైరెక్టర్ ఆర్కే విమల హాజరై విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను ప్రశంసించారు. సైన్స్ ఎక్స్పోలో విద్యార్థుల భవిష్యత్తు, సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణ పరిరక్షణ, రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, గ్రీన్ ఎనర్జీ, స్మార్ట్ సిటీ నమూనాలు వంటి అనేక శాస్త్రీయ నమూనాలను ప్రదర్శించారు. ప్రతి ప్రాజెక్ట్‌లోనూ విద్యార్థుల ఆలోచనా శక్తి, పరిశోధనా దృక్పథం స్పష్టంగా కనిపించింది. అనంతరం విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అప్పుస్మా నాయకులు రవీంద్రనాథ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, పిరమిడ్ మాస్టర్స్ రమేష్, ఎవి నాయుడు, కనకరాజు, రూప, మయూరి, స్వప్న, గిరిజ, కేరళ టీచర్ సుగుణ, జగదీశ్వర్ రెడ్డి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నోబెల్ స్కూల్ నందు అట్టహాసంగా 9వ వార్షిక దినోత్సవం

శాంతిపురం, మేజర్‌న్యూస్: మండలంలోని నోబెల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు పాఠశాల యొక్క తొమ్మిదవ వార్షికోత్సవాన్ని నోబెల్ ఆరుష్ 9.0 పేరు మీద పాఠశాల ప్రాంగణముందు అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రెస్కో డైరెక్టర్ ప్రతాప్, రాళ్ళబూదుగూరు ఎస్సై ఐ నరేష్, టిడిపి పార్టీ మండల అధ్యక్షులు ఉదయ్ కుమార్, రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ సభ్యులు విశ్వనాథ్ నాయుడు,గుంజార్లపల్లి సర్పంచ్ విజయరామిరెడ్డి లను నోబెల్ స్కూల్ ఫౌండర్ బి నారాయణప్ప, నోబెల్ స్కూల్ డైరెక్టర్ ఎన్ శివశంకర్ మరియు నోబెల్‌స్కూల్ కరస్పాండెంట్ ఎన్ సురేష్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ నోబెల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను ఒక సదుద్దేశంతో ఇక్కడి పిల్లలను మంచి విద్యాబుద్ధులను, సత్ప్రవర్తనను అందించటానికి ఏర్పాటుచేసి పిల్ల యొక్క మెరుగైన భవిష్యత్తుకు పునాది వేయటానికి ప్రారంభించబడిన పాఠశాల అని చెప్పడానికి ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో భాగస్వాములు చేసినందుకు ఎంతో ఆనందిస్తున్నాను అని అన్నారు. ప్రత్యేక ఆహ్వానితులు అతిథులు మాట్లాడుతూ పిల్లలందరూ కష్టపడి చదివి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. పిల్లలు చదువులోనే కాకుండా క్రీడలలోనూ కూడా ముందు వుండాలన్నారు. అనంతరం విద్యార్థుల యొక్క సంస్కృతిక, నృత్య ప్రదర్శన అబ్బురపరిచింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ ఎన్ సురేష్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ ఎస్ నాగలక్ష్మి, డాన్స్ మాస్టర్ సురేష్, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ క్రీడా సంబరాలు

తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్: తిరుపతిఏపీఎన్జీవో, ఏపీ జేఏసీ సంయుక్త ఆధ్వర్యంలో, తిరుపతి జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు పర్యవేక్షణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సంబరాలలో భాగంగా స్థానిక ఎస్.వి. మెడికల్ కాలేజ్ వేదికగా మహిళా ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్విరామంగా జరిగిన ఈ పోటీలలో జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళా శక్తిని, వారి క్రీడా స్ఫూర్తిని చాటిచెప్పేలా ఈ కార్యక్రమం దిగ్విజయంగా సాగింది. ముఖ్య అతిథులు ఈ కార్యక్రమానికి ఎస్వీఆర్ఆర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాధ ముఖ్య అతిథిగా విచ్చేసి పోటీలను ప్రారంభించారు. వారితో పాటు అతిథులుగా ఇంచార్జి ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు డాక్టర్ హరికృష్ణ డాక్టర్ మూర్తి పాల్గొని మహిళా ఉద్యోగులను అభినందిం చారు. జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు మాట్లాడుతూ విధి నిర్వహణలో నిరంతరం శ్రమించే మహిళా ఉద్యోగులకు మానసిక ఉల్లాసం, ఆరోగ్యం చేకూర్చాలనే ఉద్దేశంతో ఈ క్రీడలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పోటీల కోసం రెండు రోజుల ప్రత్యేక సాధర న సెలవులను మంజూరు చేసిన తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ గారికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రఘు, గవర్నమెంట్ నర్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు రాధమ్మ, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిబాబు, తిరుపతి నగర శాఖ అధ్యక్షులు లలిత్ కుమార్, కార్యవర్గ సభ్యులు ఎం.శ్రీనివాసులు, లోకనాథం, రమణ, చెన్నకేశవులు, నారాయణ పాల్గొన్నారు.

నాదెండ్ల మనోహర్‌తో గరికపాటి చంద్ర

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ జనసేన పార్టీ ముఖ్య నాయకులు, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెళ్ల మనోహర్‌ను శ్రీకాళహస్తి జనసేన పార్టీ నాయకుడు గరికపాటి చంద్ర కలిశారు. సందర్భంగా జనసేన పార్టీ బలోపేతంపై కృషి చేస్తున్నామని, రాబోయే రోజులలో ఒక ప్రణాళిక బద్ధంగా జనసేన పార్టీని కార్యకర్తలతో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. వారితో పాటు ఆలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సి.వి.రామన్‌కు వారసులు

రేపటి శాస్త్ర వేత్తలు ఈ బాలలే

బాలలలో విజ్ఞానశాస్త స్ఫూర్తిని నింపిన విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు, ప్రయోగాలు

ప్రశంసలు అందించిన తడ మండల విద్యాశాఖ అధికారి-1, కేజే వేములు, మండల విద్యాశాఖ అధికారి-2 కే మల్లికార్జున రావు

తడ, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అండగుండాల మోడల్ ప్రైమరీ స్కూల్‌లో జరిగిన జాతీయ విజ్ఞాన దినోత్సవంలో తడ మండల మండల విద్యా శాఖ అధికారులు వేములు,మల్లికార్జునరావు ప్రత్యేకంగా ప్రశంసించారు,బాలలు చేసిన దాదాపు 35 ప్రయోగాలు ప్రదర్శించారు,అందులో పక్షుల కు ఆహారం అందించే ప్రాజెక్ట్, బిందువులతో వేసవి కాలంలో మొక్కల సంరక్షణ ప్రాజెక్ట్ ప్రత్యేకంగా మన్నన పొందాయి, సైన్స్ ద్వారా సోది తో మూఢనమ్మకాలు పోగొట్టే స్కిట్‌ను ఎంఈఓలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్య క్రమంలో పేరెంట్స్ కమిటీచైర్మన్ మోహన, గ్రామపెద్దలు కోటిరెడ్డి శ్రీనివాసులు, చంగయ్య, పాఠశాల హెడ్మాస్టర్ రఘురామయ్య ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్లు ఉస్మాన్ భాష, సుజన్, మంచి భార్గవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి విజ్ఞాన పరమైనటువంటి ఆలోచనలకు, భవిష్యత్తులో భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడానికి సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా ఏర్పాటు చేశామని హెడ్మాస్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ప్రశంస, బహుమతులు పొందిన వేసవిలో పక్షులకి ధాన్యాన్ని అందించేటువంటి ప్రాజెక్టు, పక్షులకి వేసవికాలంలో నీళ్ళని అందించే ప్రాజెక్టులు ప్రాజెక్ట్ ప్రత్యేకంగా చేసిన 4వ తరగతి రజనీ, నిహారిక, 5వ తరగతి తీషిత, జోవితలను అభినందించారు.

రెయిన్బో పాఠశాలలో సైన్స్ ఎక్స్‌పో

రేణిగుంట, మేజర్‌న్యూస్: రేణిగుంటలోని రెయిన్‌బో గ్రూప్ ఆఫ్ పాఠశాలలో "జెన్‌నెక్ట్ ఇన్నోవేటర్స్ 2026 కార్యక్రమం చేపట్టారు. శనివారం కరస్పాండెంట్ అత్తాఉల్లా ఖాన్ ఈ కార్యక్రమాన్ని రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్‌పోలో విద్యార్థులు భౌతిక శాస్త్రం, జీవ శాస్త్రం, గణితం, రోబోటిక్స్ రంగాలలో రూపొందించిన వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించారు.

విద్యార్థులు తమ ప్రాజెక్టులను ధైర్యంగా వివరిస్తూ శాస్త్రీయ అవగాహన, సృజనాత్మకత, పరిశోధనా నైపుణ్యాలను ప్రదర్శించారు. హాజరై విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలు ప్రతిభను ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, ఆలోచనా శక్తిని పెంపొందిస్తాయని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ షెహర్ భాన, విద్యార్థులను అభినందించి, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు.

పింఛన్లు పెంచిన ఘనత సీఎం నారా చంద్రబాబుదే

నాయుడుపేట,మేజర్ న్యూస్: పెన్షన్ పెంచుతామని ఎన్నికల ముందు చెప్పిన ప్రకారం మాట నిలబెట్టుకుని పెరిగిన పెన్షన్‌ను లబ్ధిదారులకు అందించిన ఘనత సీఎం చంద్రబాబునాయుడికి దక్కుతుందని ఓజిలి తేదేపా మండల అధ్యక్షులు పాడి వెంకటసుబ్బయ్యయాదవ్ పేర్కొన్నారు.

శనివారం ఓజిలి మండల కేంద్రంలో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల లబ్ధిదారులకు మండల అధ్యక్షులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. వృద్ధులకు వికలాంగులకు, ఒంటరి మహిళలకు పంపిణీ చేసే సమయంలో లబ్ధిదారుల కళ్లల్లో చాలా ఆనందం చూశామన్నారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్లోనే అత్యధికంగా 4వేల రూపాయల పెన్షన్ అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన తెలియజేశారు. రాష్ట్రంలో రూ.200 ఉన్న పింఛనను రూ.2వేలు చేసింది, గత ప్రభుత్వం రూ.3వేలు వేలు చేసిన పింఛనను ఒకేసారి రూ.4 వేలకు పెంచిన సీఎం చంద్రబాబు పేదల పక్షపాతిగా చిరకాలం నిలిచిపో తారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకు లు మైలం జయ చంద్రారెడ్డి, నాయుడుపేట ఏఎంసీ డైరెక్టర్ కాటురు కోటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు అట్ల మల్లికార్జున యాదవ్, ఓజిలి కృష్ణయ్య, అధికారులు తదితరులు, పాల్గొన్నారు.

చంద్రగిరిలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు

చంద్రగిరి, మేజర్‌న్యూస్: దర్జీ దినోత్సవం సందర్భంగా చంద్రగిరి మండలం నాగయ్య గారి పల్లె సమీపంలోని అరుణోదయ వృద్ధాశ్రమంలో చంద్రగిరి టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. వృద్ధులకు స్వయంగా భోజనం వడ్డించి, వారి ఆశీస్సులు అందుకున్నారు. టైలర్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, "టైలర్ వృత్తి కేవలం జీవనోపాధి మాత్రమే కాదు, సమాజానికి సేవ చేయడం కూడా మా బాధ్యత" అని పేర్కొన్నారు. రెడీమేడ్ దుస్తుల యుగంలో కూడా ప్రత్యేక కొలతల దుస్తులు, డిజైనర్ డ్రెస్సుల కోసం ప్రజలు టైలర్లను ఆశ్రయిస్తుండటం ఈ వృత్తి ప్రాధాన్యాన్ని తెలియజేస్తోందని వారు తెలిపారు. సమాజంలో టైలర్లు తక్కువ ధరలతో ఎక్కువ నాణ్యత కలిగిన డిజైన్లతో వినియోగదారులకు దుస్తులు కుట్టిస్తున్నామని తెలిపారు. నేటి రెడీమేడ్ యుగంలో ప్రతి ఒక్కరూ టైలర్లను ఆదరించాలని, తక్కువ ధరలకే వినియోగదారులకు సేవ చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరిలోని ప్రిన్స్ టైలర్స్, రాధా టైలర్స్, శంకరా టైలర్స్, చంద్ర టైలర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

పెళ్లకూరు మేజర్‌న్యూస్: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శిరసనంబేడు గ్రామం నందు ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శేషాచలం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ సైన్స్‌తోనే దేశం అభివృద్ధి జరుగుతుందన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మక, తార్కిక మేధస్సును పెంపొందించే ఈ ప్రదర్శనలు నిర్వహించడం ఎంతో గర్వకారణం అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు ప్రాజెక్టుల పట్ల ఉన్న ఆసక్తిని అభినందించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు కిరణజన్య సంయోగక్రియ, మూత్ర పిండాల నిర్మాణం, నీటి వడపోత, గుండె నిర్మాణం, లోలక నిర్మాణం, సౌరమండలం తదితర ప్రాజెక్ట్‌లు ఎంతగానో బాగున్నాయని అన్నారు. విద్యార్థులను ప్రశంసించారు. ప్రతిభచూపిన విద్యార్థులకు ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది సుభాష్ చంద్రయ్య, మాధవయ్య, భాస్కర్ కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నివాస ప్రాంతాల మధ్య సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం వద్దు

తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్: తిరుపతి అర్బన్ పరిధిలోని మంగళం రోడ్డు కూరపాటి లేఔట్ కె.ఆర్.నగర్ ప్రాంతంలో నివాస ప్రాంతాల మధ్య మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణాన్ని స్థానికులు శనివారం అడ్డుకున్నారు. సర్వే నంబర్లు 180, 181, 183, 185, 187లోని సుమారు 97 అంకణాల విస్తీర్ణంలో ఆసుపత్రి నిర్మాణం కొనసాగుతుండటంపై వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తుడా నిబంధనల ప్రకారం లేఔట్‌లోని నివాసాల మధ్య 20 పడకల కంటే తక్కువ సామర్థ్యం గల ఆసుపత్రులకు అనుమతి ఇవ్వాలన్న 60 అడుగుల రోడ్డు తప్పనిసరిగా ఉండాలని నిబంధన చెప్తోందని ఇక్కడ 40 అడుగుల రోడ్డులోనే 6అంతస్తులతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం చేస్తున్నారన్నారు. ఇది నిబంధనలకు విరుద్ధం కాదా అని ప్రశ్నించారు. అదేవిధంగా చిన్న రహదారి, డెడ్ ఎండ్ వీధిలో ఇలాంటి భారీ ఆసుపత్రి నిర్మాణం చేయడం రూల్స్‌కు వ్యతిరేకమని పేర్కొన్నారు. ఈ అంశంపై గతంలోనే కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌కు విన్నవించుకున్నప్పటికీ ఎటువంటి స్పందన లభించలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఆసుపత్రులకు లేదా వైద్యులకు వ్యతిరేకం కాదని, అయితే జనావాసాల మధ్య భారీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణాన్ని మాత్రమే వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. రెసిడెన్షియల్ ఫ్లాట్ల మధ్య కమర్షియల్ హాస్పిటల్ నిర్మాణానికి అనుమతులు ఎలా మంజూరు చేశారో అధికారులను ప్రశ్నించారు. తుడా, మున్సిపల్ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు జారీ చేశారని ఆరోపించారు. హాస్పిటల్ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయకపోతే మున్సిపల్ కార్యాలయం మరియు కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పందించి తమకు న్యాయం చేయాలని స్థానికులు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు వరలక్ష్మి, శ్రీనివాసు మూర్తి, ప్రవీణ్, సావిత్రి, హేమంధర్, జయచంద్ర నాయుడు, నరసింహనాయుడు, ఉమాదేవి, కృష్ణమూర్తి, స్వాతి, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

రాజమాత దేవి స్కూల్లో ఘనంగా సైన్స్ దినోత్సవం

పెళ్లకూరు, మేజర్‌న్యూస్: మండలంలోని చిల్లకూరు గ్రామంలో ఉన్న శ్రీ రాజమాతదేవి ఇంగ్లిష్ మీడియం స్కూల్ నందు శనివారం పాఠశాల ఫౌండర్ రాజమాత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సి.వి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి పాఠశాల సిబ్బంది ఘనమైన నివాళులర్పించారు. పాఠశాల ఇంచార్జ్ సందీప్ మాట్లాడుతూ ప్రతి ఏటా ఫిబ్రవరి 28న ఈ సైన్స్ దినోత్సవం జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సైన్స్ దినోత్సవం లో దయినందిన జీవితంలో విజ్ఞాన శాస్త్ర ప్రాధాన్యతను వివరించే విధంగా విద్యార్థులు వివిధ ప్రదర్శనలు ఏర్పాటు చేయడం ఆనందించదగ్గ విషయం అన్నారు. విద్యార్థిని విద్యార్థుల్లో సఅజనాత్మక, తార్కిక మేధస్సును పెంపొందించే ఈ ప్రదర్శనలు నిర్వహించడం ఎంతో గర్వకారణం అన్నారు. ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్, రామన్ ఎఫెక్ట్ను కనుగొని భారతదేశానికి నోబెల్ బహుమతిని తీసుకువచ్చిన సందర్భంగా ఆయన గుర్తు చేస్తూ ఈ ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సైన్స్ నమూనాలు, ప్రదర్శనలను ఆయన ప్రారంభించారు. ఇందులో భాగంగా రాకెట్ నమూనా, ఎలక్ట్రిక్ బెల్, వాల్కనో, విండ్ మిల్, సబ్మెరైన్స్ మొదలైన ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఆదిమూలం, కె.మహేశ్వరయ్య, ఎం.శ్రీనివాసులు పాల్గొన్నారు.

మంత్రి నాదెండ్లకు కిరణ్ రాయల్ ఘన స్వాగతం

తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్: రెండు రోజుల పర్యటన నిమిత్తం ఉమ్మడి చిత్తూరు జిల్లాకు విచ్చేసిన జనసేన పార్టీ పీఏసీ చైర్మన్,రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం తిరుపతి విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ కిరణ్ రాయల్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

భౌతిక శాస్త్రవేత్త సివి.రామన్ సైన్స్ దినోత్సవం

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:

భౌతిక శాస్త్రవేత్త సివి.రామన్ నోబెల్ బహుమతి శాస్త్రవేత్త సైన్స్ లో సాధించిన అనేక విజయాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహిస్తున్నారు. శ్రీకాళహస్తి రూరల్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చదివే విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్ వినూత్నంగా ప్రయోగాలు చేసి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రదర్శనలు ఆసక్తికరంగా తిలకించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిరంజీవి మాట్లాడుతూ చాలా తక్కువ ఖర్చుతో సైన్స్ ప్రదర్శనలు విద్యార్థులు ఆలోచించే విధంగా ప్రదర్శించారని సైన్స్ పట్ల అవగాహన టెక్నాలజీ ఆలోచనలు ఆవిష్కరణలు పోటీ తత్వాన్ని ఎదుర్కొని విద్యార్థులు సైన్స్ ప్రదర్శనలు ఉత్తమంగా ప్రదర్శించారని కొనియాడారు. విద్యార్థులకు వ్యాసరచన క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు డాక్టర్ సుబ్రహ్మణ్యం. శర్మ. నరసింహులు. నాగరాజు. కిషోర్. ప్రగతి స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ చంద్రశేఖర్. విద్యార్థులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ వైపు "స్త్రీ" అడుగులు

- సైన్స్ టెక్నాలజీ రంగంలో మహిళలు రాణించడం హర్షణీయం : విసి శారద, జయలక్ష్మి దేవి

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్: స్త్రీలు అన్ని రంగాలలో రాణిస్తూ వికసిత్ భారత్ వైపు అడుగులు వేస్తున్నారని, సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాలలో కూడా రాణించడం హర్షణీయమని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాల విసి ప్రొఫెసర్ శారద లక్ష్మీదేవి పేర్కొన్నారు. ఎస్వియూలో జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకల్లో భాగంగా ఉమెన్ ఇన్ సైన్స్ కాటలైసింగ్ వికసిత భారత్' అనే లక్ష్యంతో వర్క్ షాప్ ఆన్ అగ్రికల్చర్, బయోలా అండ్ జియోలాజికల్ సైన్స్ అంశంపై శనివారం శ్రీనివాస ఆడిటోరియంలో రూసా ఫేస్ -2 పక్షాన, సైన్స్ కాలేజి ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ఆచార్య ఎన్.జి.రంగా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య శారదా జయలక్ష్మీ దేవి, ఎస్వియూ ఉపకులపతి ఆచార్య టాటా నర్సింగరావు, జవహర్ లాల్ నెహ్రూ సెంటర్ ఫర్ అడ్వాన్స్డ్ సైంటిఫిక్ రీసెర్చ్ నుంచి ఆచార్య రవి మంజిత్గయ, సి.ఎస్.ఐ.ఆర్.సైంటిస్ట్ - జి, శ్రీనివాస శర్మ, రెక్టార్ ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు హాజరుకాగా ఈ కార్యక్రమాన్ని వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఓ వి యస్.రెడ్డి, కన్వీనర్ ఆచార్య కిశోర్, కోఆర్డినేటర్ ఆచార్య దేవప్రసాద్ రాజు వ్యవహరించారు. ముందుగా అతిథులచే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విసి ఆచార్య శారద జయలక్ష్మి దేవి మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాలలో స్త్రీలు అన్ని రంగాలలో రాణిస్తూ మహిళా శాస్త్రవేత్తల గురించి తెలిపారు. వీసీ ఆచార్య టాటా నర్సింగరావు మాట్లాడుతూ సైన్స్ దినోత్సవం ప్రాధాన్యతను సర్.సి. రామన్ మేధస్సును గుర్తుచేశారు. వికసిత భారత్ లో భాగంగా స్త్రీ కోసం, స్త్రీ సైంటిస్టుల మన కేంద్రం ఎలాంటి ప్రోత్సాహం ఇస్తుందో వివరించారు. ఆచార్య రవి మంజిత్గయ మాట్లాడుతూ ఆరోగ్య సమస్యల్ని, వాటి పరిష్కారానికి తీసుకోవాలసిన జాగ్రత్తలు తెలిపారు. జీన్ థెరపీ, కృత్రిమ మేధస్సును ఆరోగ్య నిర్వహణలో ఎలా ఉపయోగించాలో తెలిపారు. డాక్టర్ శ్రీనివాస శర్మ మాట్లాడుతూ, మన భారతీయ సమాజంలో మినరల్స్ ను ఎలా ఉపయోగించాలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో ఈ మినరల్స్ పై పరిశోధనలు ఎలా జరుగుతుందో వివరిస్తూ, రిమోట్ సెన్సింగ్, కృత్రిమ మేధస్సు ద్వారా బంగారు గనులను ఎలా కనుగొంటున్నారో తెలిపారు. రెక్టార్ ఆచార్య అప్పారావు మాట్లాడుతూ యస్వీయూలో సైన్స్, టెక్నాలజీ రంగం బలంగా వుందని, ఎన్నో ఆవిష్కరణలు నిరంతరం జరుగుతూనే వున్నాయని, డియస్.టి. , ఇంక్యుబేషన్, నిలిట్ వంటి సెంటర్లు యస్వీయూకు గర్వకారణం అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ ఇటీవల డేటా సైన్స్, క్వాంటం టెక్నాలజీ, డ్రోన్ టెక్నాలజీ వంటి రంగాల్లో యస్వీయూ పయనాన్ని గుర్తుచేశారు. సైన్స్ విద్యార్థులకు పరిశోధనకు అవసరమైన అత్యాధునిక పరికరాలు విశ్వవిద్యాలయం అందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, వ్యాస రచన వంటి వివిధ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు వందల సంఖ్యలో పాల్గొన్నారు.

సంక్షేమం-అభివృద్ధి సీఎం చంద్రబాబుతోనే సాధ్యం

- సొసైటీ అధ్యక్షులు డాక్టర్ ధారా అంకయ్య
- కురుగొండ లో పండుగలా సాగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు
- లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేసిన సొసైటీ అధ్యక్షులు డాక్టర్ ధారా అంకయ్య

ఓజిలి ,మేజర్ న్యూస్ ప్రజల కోసం అనుక్షణం పరితపించే ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడని కురుగొండ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య పేర్కొన్నారు. శనివారం కురుగొండ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల లబ్ధిదారులకు డాక్టర్ అంకయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పింఛన్లు పంపిణీ చేసే సమయంలో లబ్ధిదారుల కళ్లల్లో ఆనందాన్ని చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు.వృద్ధులకు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు అండగా నిలిచిన కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు , మంత్రి నారా లోకేష్ కుమనస్ఫూర్తిగా ధన్యవాదా లు తెలుపుతున్నట్లు డాక్టర్ దార అంకయ్య వెల్లడించారు. ప్రభుత్వ అధికార యంత్రాంగం పింఛన్లు పంపిణీ చేయడం, లబ్ధిదారులతో మాట్లాడడం అందరినీ ఆకర్షించిందన్నారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు డాక్టర్ ధారా అంకయ్య మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా చంద్రబాబునాయుడు నేరుగా లబ్ధిదారుల వద్దకు వెళ్లి పింఛన్లు అందించడం హర్షణీయం.. అభినందనీయమన్నారు.పెరిగిన సామాజిక భద్రతా పింఛన్లతో సమాజంలోని అవ్వాతాతలు, ప్రత్యేక ప్రతిభావంతులు, వివిధ వ్యాధులతో బాధపడు తున్న వారికి మరింత ఆసరా దొరుకుతుందని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ పెద్దన్నలా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెంచిన పింఛన్ల పెంపు కోట్లాది మంది జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గరుడ వాహనంపై ఊరేగిన మలయప్ప స్వామి

పుంగనూరు, మేజర్ న్యూస్: పట్టణంలోని శ్రీ కళ్యాణ వెంకట్ర మణ స్వామి ఆల యంలో బ్రహ్మోత్సవా లలో భాగంగా శనివారం గరుడ వాహనం పై శ్రీవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం రాజు క్షత్రియుల ఆధ్వర్యంలో స్వామి వారికీ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమం లో టెంపుల్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి,భక్తవత్సల రాజు,సుబ్రహ్మణ్యం రాజు,భాస్కర్ రాజు,జగదీశ్ రాజు,సుబ్బరాజు,చంద్ర శేఖర్ రాజు,కె. భాస్కర్ రాజు,చిన బాబు,సుదర్శన్ రాజు, సతీష్ కుమార్ రాజు,అర్చకులు, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు పింఛన్లు పంపిణీ

కుప్పం,మేజర్ న్యూస్: కుప్పం మండల, పరిధిలోని చెక్కునత్తం పంచాయతీ స్వర్ణ గ్రామ సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో నూతన దివ్యాంగుల పింఛన్లు శనివారం పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల యువత అధ్యక్షులు కనకరాజు, స్థానిక నాయకులు బీరప్ప, మునిరత్నం బాలు, వినోద్, రామప్ప, దేవేంద్ర, తిమ్మప్ప, రామస్వామి, చంద్ర, పంచాయతీ కార్యదర్శి మురళి సచివాల యం సిబ్బంది భువనేశ్వరి, జోష్నా, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్లు పంపిణీ..

తిరుపతి రూరల్ మేజర్ న్యూస్.. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా కావలివారిపల్లి పంచాయతీ లో శనివారం పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్పర్సన్ క్రిష్ణమనేని సావిత్రి, సర్పంచ్ చెంగళ్రాయులు, ప్రభాకర్ నాయుడు, జగదీష్, తిమ్మయ్య , గ్రామస్తులు పాల్గొనారు.

తుమ్మలగుంటలో పెన్షన్ల పంపిణీ

తిరుపతి రూరల్, మేజర్న్యూస్. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామపంచాయతీలో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఒకరోజు ముందుగానే పంపిణీ చేయడం జరిగింది. ఆదివారం ఒకటి సెలవు దినం సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు శనివారం ఉదయమే వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు వారి ఇంటికెళ్లి పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు బిరుదుల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం ప్రభుత్వం చెప్పిన విధంగానే పేద ప్రజలకు ఒక్క రోజు ముందే పంపిణీ చేసి పేద ప్రజలకు అండగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, యోగానంద రెడ్డి, మోహన్, వినయ్, చత్రపతి, విజయ్, మహేష్, కేశవులు శెట్టి, సుబ్రహ్మణ్యం, వెంకటేష్ నాయుడు, లక్ష్మీనారాయణ, మనోహర్, పంచాయతీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జాతీయశాస్త్ర దినోత్సవం

బృందావన్ కళాశాల ప్రిన్సిపల్ శైలజకుమారి

చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్: చిత్తూరు పట్టణం లోని సంతపేట నాగలమ్మ గుడి సమీపాన ఉన్న బృందావన్ సీనియర్ సెకండరీ పాఠశాలలో జాతీయ శాస్త్ర దినోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపల్ శైలజ కుమారి పాఠశాల డైరెక్టర్ ప్రియ తేజ జ్యోతి ప్రజ్వలన కావించి శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ సైన్సు దినోత్సవాన్ని ప్రముఖ శాస్త్రవేత్త సి.వి రామన్ జ్ఞాపకార్థం నిర్వహిస్తారని, కాంతి వికిరణంపై పరిశోధనలు చేసి "రామన్ ప్రభావం"ను కనుగొన్నారు. అతని కృషిని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరము ఫిబ్రవరి 28వ తారీఖున జాతీయ సైన్స్ దినోత్సవాన్ని తమ పాఠశా లలో కూడా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 విద్యార్థులలో శాస్త్ర విజ్ఞానాన్ని ప్రోత్స హించడం, శాస్త్రీయ ఆలోచన పెంపొం దించడం , కొత్త ఆవిష్కరణలకు ప్రేరణ కలిగించడం కోసం పాఠశాల విద్యార్థుల చేత అనేక ప్రాజెక్టుల రూపంలో, అదే విధంగా మనదేశ శాస్త్రవేత్తల కృషిని గుర్తి స్తూ, , జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఉపన్యా సాల రూపంలో తెలియజేస్తూ, జరుపుకోవ డం జరిగినది. ప్రీ ప్రైమరీ విద్యార్థులు ఇంద్ర ధనస్సులో ఉన్న రంగు రంగులను అనుకరిస్తూ "రెయిన్బో డే 'దినోత్సవ కార్యక్రమాన్ని చాలా ఆకర్షవంతంగా విద్యార్థులందరిని ఆకట్టుకునే విధంగా ప్రదర్శించడం జరిగినది. ఈమహత్తర కార్యక్రమాలలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశారు.

ధాన్యం కొనుగోలు, మధ్యాహ్న భోజన పథకం పూర్తి కంప్యూటరైజ్డ్

పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా, రైతులకు అనుకూలంగా అమలు చేయడం ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన బియ్యం సరఫరా చేయడం లక్ష్యంగా ప్రభుత్వ ఉందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు రైస్ మిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో . ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాలు, ఆహార వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి పౌర సరఫరాల కమిషనర్ సోరబ్ గౌర్, పౌర సరఫరాల సంస్థ ఎం.డి. డిల్లీ రావు, జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, తిరుపతి, చిత్తూరు, నెల్లూరు జిల్లాల జాయింట్ కలెక్టర్‌లు ఆర్.గోవిందరావు, ఎం.వెంకటేశ్వరులు, ఎ.రాజేంద్రన్‌తో కలిసి ధాన్యం కొనుగోలు, మధ్యాహ్న భోజన పథకం పూర్తి కంప్యూటరైజ్డ్ విధానాలపై విస్తృతస్థాయి సమావేశం నిర్వహించబడింది.

మంత్రి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు వ్యవస్థ, మిడ్ డే మీల్స్ అమలు విధానం, రైస్ మిల్లర్ల పాత్ర, ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన డిజిటల్, పేపర్‌లెస్ విధానాలపై సమగ్రంగా వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి అండగా నిలబడటం తన ప్రధాన కర్తవ్యంగా భావిస్తోందని తెలిపారు. రైతులు కష్టపడి పండించిన ప్రతి గింజకు కనీస మద్దతు ధర (ఎంఎస్ పి) ప్రకారం సరైన విలువ చెల్లించే విధంగా కొనుగోలు ప్రక్రియను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని చెప్పారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాల ప్రకారం శుద్ధి చేసి, రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం సంక్షేమ హాస్టళ్లు, గిరిజన ఆశ్రమ పాఠశాలలు ఇతర ప్రత్యేక విద్యాసంస్థలలో వినియోగిస్తున్నామని వెల్లడించారు. ప్రత్యేకంగా 25 కిలోల బస్తాలలో నాణ్యమైన బియ్యాన్ని ప్యాక్ చేసి పాఠశాలలకు సరఫరా చేస్తున్నామని, పిల్లల ఆరోగ్యం, పోషకాహారం నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ పడబోమని స్పష్టం చేశారు. ఈ రోజు మనం కొనుగోలు చేస్తున్న ధాన్యం రేపటి తరం పిల్లల భవిష్యత్తుకు ఆహారంగా మారుతుంది. కాబట్టి నాణ్యత విషయంలో అందరూ అత్యంత బాధ్యతతో వ్యవహరించాలని మంత్రి పేర్కొన్నారు. రైస్ మిల్లర్ల పాత్రను ప్రస్తావిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం వారిని భాగస్వాములుగా భావిస్తోందని తెలిపారు. రైస్ మిల్లుల మిల్లింగ్ సామర్థ్యం, కొనుగోలు చేసిన ధాన్యం పరిమాణం, సరఫరా వివరాలు, డెలివరీలు వంటి అన్ని అంశాలను ఒక సమగ్ర డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లో పొందుపరిచినట్లు తెలిపారు. ప్రతి మిల్లర్‌కు ప్రత్యేక లాగిన్ సౌకర్యం కల్పించబడిందని, తమ మిల్‌కు సంబంధించిన సమాచారం సరిగా ఉన్నదో లేదో తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. ఏవైనా పొరపాట్లు లేదా లోపాలు ఉన్నట్లయితే సంబంధిత జిల్లా మేనేజర్ (డిఎంసీ)ను సంప్రదించి సరి చేయించుకోవాలని కోరారు. అలాగే, కార్పొరేషన్ తరపున పూర్తిస్థాయి కంప్యూటరైజ్డ్ అకౌంటింగ్ వ్యవస్థ అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ సారి నుండి క్లెయిమ్‌ల దాఖలు, చెల్లింపుల వివరాలు, ధృవీకరణలు, బిల్లుల సమర్పణ వంటి అన్ని ప్రక్రియలు పేపర్‌లెస్ విధానంలోనిర్వహించబడతాయని వెల్లడించారు. ఈ మార్పులు పారదర్శకతను పెంచడమే కాకుండా సమయపాలనకు దోహదపడతాయని చెప్పారు. ప్రారంభ దశలో కొన్ని సాంకేతిక సమస్యలు లేదా సమన్వయ లోపాలు తలెత్తవచ్చని, అయితే అధికారులు వెంటనే స్పందించి వాటిని పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాల్సిన అవసరాన్ని మంత్రి గుర్తుచేశారు. తేమ శాతం, శుద్ధి ప్రమాణాలు వంటి అంశాల్లో ఎటువంటి రాజీ ఉండదని, రైతులకు అన్యాయం జరగకుండా అలాగే ప్రభుత్వానికి నష్టం కలగకుండా సమతుల్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న ఈ సంస్కరణల ద్వారా రైతు, రైస్ మిల్లర్ ప్రభుత్వం మధ్య సమన్వయం పెరిగి, వ్యవస్థపై నమ్మకం బలపడుతుందని మంత్రి పేర్కొన్నారు. గణాంకాల ఆధారంగా నిర్ణయాలు తీసుకునే విధానాన్ని బలోపేతం చేయడానికి డేటా సేకరణ, విశ్లేషణ వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. సమావేశం సందర్భంగా రైస్ మిల్ అసోసియేషన్ ప్రతినిధులు తమ సూచనలు, అభిప్రాయాలను వెల్లడించగా, ప్రభుత్వం వాటిని సానుకూలంగా పరిగణనలోకి తీసుకుని అవసరమైన చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు.

సమావేశం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన రైస్ మిల్ అసోసియేషన్ సభ్యులకు, సంబంధిత అధికారులకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. రైతు సంక్షేమం, విద్యార్థుల పోషణ పారదర్శక పరిపాలన లక్ష్యాలతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా మంత్రి పునరుద్ఘాటించారు. సమావేశం అనంతరం ఎఫ్ ఆర్ కె లేకుండా సీఎంఆర్ ద్వారా ధాన్యం డెలివరీ చేయడానికి కేంద్ర ప్రభుత్వము ఒప్పుకోవడంపై రైస్ మిల్లర్లు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి శేషాచలం రాజు,డి ఎం సివిల్ సప్లై బాలకృష్ణ, రైస్ మిల్లర్లు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో 100% సూపర్ సిక్స్ పథకాలు అమలు

రాష్ట్ర రజక అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ కరాటే చంద్ర

తిరుపతి, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్నికల మునుపు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా 19 నెలల కాలంలోనే సూపర్ సిక్స్ పథకాలు 100 శాతం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వము దేనని రాష్ట్ర రజక అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ కరాటే చంద్ర చెప్పారు. శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను తిరుపతి నగరంలోని పలు డివిజన్లో వృద్ధాప్య, వితంతు వికలాంగ పెన్షన్లను రాష్ట్ర రజక అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ కరాటే చంద్ర చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నేత రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ల నేతృత్వంలో రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని చెప్పారు. తిరుపతి నియోజకవర్గ అభివృద్ధికి కావలసినన్ని నిధులను కూటమి ప్రభుత్వం విడుదల చేసిందని పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందు తోందని తెలిపారు. రాయలసీమ జిల్లాలలోని రైతాంగాన్ని ఆదుకోవడానికి పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేసేందుకు నిధులను వేల కోట్ల రూపాయలు విడుదల చేశారని చెప్పారు. బీసీల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ కరాటే చంద్ర తెలిపారు.

సృజనాత్మకతను ప్రోత్సహించాలి

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్: విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను గుర్తించి వారిని ప్రోత్సహించాలని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ డాక్టర్ వెంకట రమణ పిలుపునిచ్చారు. మంగళంలోని బిసీఎం పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో పాల్గొన్న ప్రతి విద్యార్థి వాళ్లు తయారుచేసిన నమూనాలను నైపుణ్యాలను ప్రదర్శించారు. సైన్సుఎక్స్‌పో ఏర్పాటుచేసిన నమూనాలను విద్యార్థులు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమానికి ఆయనతోపాటు ఎస్వియు ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు పి గిరిజ, డాక్టర్ హెచ్ఎం ఇందుప్రియ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రదర్శించిన ఎగ్జిబిషన్ సందర్శించి విద్యార్థుల మేధాశక్తి, సృజనాత్మకతను కొనియాడారు. అనంతరం అతిథులచే బహుమతులు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు విచ్చేసి విద్యార్థులను అభినందించారు. పాఠశాల కరస్పాడెంట్ ప్రియ, ప్రిన్సిపల్ చంద్రకళ, ఉపాధ్యాయులు, సృజనాత్మకతను ప్రోత్సహించారు.

పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

తహసీల్దార్ మధుసూదన్ రాజు

ఓజిలి, మేజర్‌న్యూస్: సమాజంలోని ప్రతి ఒక్కరు పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలని పౌర హక్కులపై అవగాహన అవసరం రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఓజిలి రెవెన్యూ తాసిల్దార్ మధుసూదన్ రాజు అన్నారు. శనివారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. సర్పంచ్ కొండూరు ప్రభాకర్ రాజు ఆధ్వర్యంలో కొడవలిపాడు పంచాయతీ పరిధిలోని చుట్టుగుంట గిరిజన కాలనీలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు పౌర హక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసీల్దార్ మధుసూదన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మధుసూదన్ రాజు మాట్లాడుతూ హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. కుల, మత, వర్ణబేధాలు లేకుండా ప్రతి ఒక్కరు ఐక్యమత్యం, సోదరి భావంతో ఉండాలన్నారు ఆయన తెలిపారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలుంటాయన్నారు. భంగం కలిగించినవారు ఎవరైనా సరే శిక్షార్హులవుతారన్నారు. కులవివక్ష, అంటరానితనం, వృద్ధులు, మైనార్టీ, దళిత, వెనుకబడిన, సమాన ఉపాధి హామీ తదితర హక్కుల గురించి వివరించారు.

పౌర హక్కులపై అవగాహన అవసరం:సర్పంచ్ కొండూరు ప్రభాకర్ రాజు... సర్పంచ్ కొండూరు ప్రభాకర్ రాజు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అందరు కలిసి ఉండాలని సూచించారు. రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వారికి రాజ్యాం గం హక్కులు కల్పించిందన్నారు. వీటిని అన్నివర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రతీ మహిళకు హక్కులపై అవగాహన ఉండాలి... డిప్యూటీ ఎంపీడీవో ఎస్.కె . జమీర్ భాష... ప్రతీ మహిళ తనకున్న హక్కులపై అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ ఎంపీడీవో ఎస్.కె . జమీర్ భాష తెలియజేశారు. ప్రతి మ హిళ గళం విప్పాల్సిన అవసరం ఉందని అ న్నారు. తన హక్కుల గురించి తెలుసుకుని చైతన్యాన్ని అలవర్చుకో వాలని తెలిపారు. హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. కుల, మత, వర్ణబేధాలు లేకుండా ప్రతి ఒక్కరు ఐక్యమత్యం, సోదరి భావంతో ఉండాలన్నారు ఆయన తెలిపారు. అనంతరం ప్రజలు తాసిల్దార్‌కు, డిప్యూటీ మండల అభివృద్ధి అధికారికి తమ గ్రామంలోని సమస్యలను తెలియజేశారు . ఆ వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని లైటింగ్ ఏర్పాటు చేయాలని రాత్రిపూట చాలా ఇబ్బందులకు గురవుతున్నామని. పాములు పురుగులు ఇలా విష సర్పాలు తిరుగుతున్నాయని వెంటనే లైట్లు వేసి రహదారులకు మరమ్మతులు చేయాలని కోరారు. పాఠశాలకు వంటగది ఏర్పాటు చేయాలని మంచినీటి సౌకర్యం , మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని వారు కోరారు. తమ కాలనీలో సిసి రోడ్లు వేసి రోడ్లకు ఇరువైపులా గ్రావెల్ వేయకుండా వదిలేసారని వర్షం వచ్చినప్పుడు రాలేకపోతున్నామని సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని వారు కోరారు. వెంటనే తాసిల్దార్ మధుసూదన్ రాజు,డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్.కె.జమీర్ భాష స్పందిస్తూ ఉన్నతాధికారులకు తెలియజేసి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోడిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్.కె . జమీర్ భాష , సర్పంచ్ కొండూరు ప్రభాకర్ రాజు , హౌసింగ్ అధికారులు శ్రీనివాసులు, విఆర్ఓ మస్తానయ్య, పంచాయతీ కార్యదర్శి వసంత, గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

సైన్స్ ప్రదర్శనలు ఎంతో ఉపయోగకరం

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, ఆలోచనా శక్తి సృజనాత్మకత పెంపొందించేందుకు సైన్స్ ప్రదర్శనలు ఎంతో ఉపయోగకరమని మండల ఎంఈఓ బాలాజీ అన్నారు. విశ్వం విద్యాసంస్థలలో శనివారం ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరదరాజు నగర్ లోని విశ్వం టాలెంట్ స్కూల్, విశ్వం హైస్కూల్లో జీవకోశలో విశ్వం విద్యార్థులు ఏర్పాటుచేసిన సైన్స్ ఎక్స్ పో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సుమారు 100 ప్రదర్శనలను ఏర్పాటు చేసి అందులో ఎగ్జిబిషన్‌లో వేస్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, వాటర్ ప్యూరిఫైయర్, లేజర్ స్క్రీన్, పొల్యూషన్ కంట్రోల్ సిస్టమ్స్, సోలార్ ఎనర్జీ మోడల్స్, లేజర్ సెక్యూరిటీ అలారం తదితర వినూత్న ప్రాజెక్టులు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ఎంఈఓ బాలాజీ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులు రూపొందించిన సైన్సు ప్రయోగాలను ప్రాజెక్టులను పరిశీలించి అభినందించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, ఆలోచనా శక్తి సృజనాత్మకత పెంపొందించేందుకు ఇలాంటి సైన్స్ ప్రదర్శనలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం శాస్త్రవేత్తల కృషిని స్మరించుకునే రోజు మాత్రమే కాకుండా, విద్యార్థుల్లో శాస్త్రీయ చైతన్యాన్ని పెంపొందించే వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. విశ్వం విద్యాసంస్థల అధినేత డా॥ ఎన్. విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రాయోగిక జ్ఞానాన్ని అలవరచుకోవాలని, సైన్స్ ప్రాజెక్టులు వారి ప్రతిభను వెలికితీసే సాధనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వం స్కూల్స్ అకడమిక్ డైరెక్టర్ ఎన్. విశ్వచందన్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు.

ఎస్ఎస్ కెనాల్‌ను పరిశీలించిన నాయకులు

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ శ్రీకాళహస్తి మండలం సోమశిల స్వర్ణముఖి కాలవను బిజెపి నేతలు వెలంపాడు గ్రామంలో బిజెపి నాయకులు సోమశిల, స్వర్ణ ముఖి కెనాల్ ఎస్ ఎస్ కెనాల్ కాలువను పరిశీలించి అక్కడి ప్రజలు నుండి వివరాలు అడగగా ఇది 2006 నుండి ప్రారంభమైన దని, కొన్ని కారణాలు వలన నిలిచిపోయినదని తెలిపారు. ఈ సందర్భంగా కుమార్ స్వామి మాట్లాడుతూ కాలువ పూర్తయితే రైతుల పంటలకు సాగునీరు, అదే విధంగా భూగర్భ జలాలు పెరుగు గతాయని , ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాలు దృష్టికి తీసుకెళ్తానని తెలియ చేశారు. తదనంతరం తిమ్మవరం గ్రామంలొ వి బి జి రాంజీ పనికి ఆహార పథకం కూలీలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని గతంలో వంద రోజులు ఉన్న పథకాన్ని 125 రోజులకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పెంచారాని తెలియ చేశారు. వాంపల్లి గ్రామంలొ మధ్యాహ్నం తిరుపతి జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ విస్తృతస్థాయి సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ తో కలిసి పాల్గొన్నారు. రైతులకు కేంద్ర ప్రభుత్వ పథకాల వివరాలు తెలియజేసి రైతుల కష్టాలకు తోడుగా ఉండాలని కిసాన్ సభ్యులను కోరారు. నూతనంగా ఏర్పడిన తిరుపతి జిల్లా కిసాన్ మోర్చా సభ్యులు వారి నియామక పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వేమారెడ్డి సురేంద్రనాథ్ రెడ్డి, మండలం అధ్యక్షులు భగీర్తి వెంకటేష్ రాష్ట్ర, జిల్లా కిసాన్ మోర్చా పదాది కారులు, మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

అత్యాధునిక లేజర్ సాంకేతిక అభివృద్ధి రామన్ ఫలితంతో సాధ్యం

పాకాల,మేజర్ న్యూస్: తిరుపతి జిల్లా, పాకాల మండలం,మొగరాల ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయులు వనపర్తి వెంకట సిద్ధులు, మహమ్మద్ సుల్తాన్ ఆధ్వర్యంలో 40 వ జాతీయ సైన్సు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు సుమలత తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రగతి గ్రామీణ అభివృద్ధి ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ నాగరాజు నాయుడు, రీజినల్ చైర్ పర్సన్ లయన్ రామయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ ఫార్మాస్యూటికల్ క్వాలిటీ కంట్రోల్, ఫోరెన్సిక్ సైన్స్ మరియు మెటీరియల్ సైన్స్ ,నానో టెక్నాలజీ, టెలి కమ్యూనికేషన్, లేజర్ టెక్నాలజీ, అంతరిక్ష అన్వేషణ, పర్యావరణ పరిరక్షణ, వైద్యం మొదలగు రంగాల శాస్త్ర సాంకేతిక అభివృద్ధిలో 'రామన్ ఫలితం' ద్వారా అద్భుతాలు సృష్టిస్తూ, విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడు తున్న శాస్త్రవేత్తల గురించి విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. తదుపరి వ్యాసరచన, వక్తృత్వ ,క్విజ్ మరియు సైన్స్ ప్రదర్శన మొదలగు అంశాలలో ప్రతిభ చూపించిన విజేతలకు దాతలు మాచారం హేమంత రాజు, ఆర్ . ఎన్. బాలాజీ ల సహకారంతో ప్రశంసా పత్రాలతో పాటు జ్ఞాపికలు, నోట్ బుక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపసర్పంచ్ కు ఘన నివాళులు

పెళ్లకూరు మేజర్ న్యూస్ : మండలం లోని రావులపాడు గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ వెంకయ్య శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం అందుకున్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి రావులపాడు గ్రామానికి విచ్చేసి అయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు.అనంతరం శోక సంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అయన వెంట స్థానిక నాయకులు వైసీపీ మండల ఉపాధ్యక్షులు గంజి మాతయ్య యాదవ్,మండల బీసీ సెల్ అధ్యక్షులు గంజి దయా కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఓజిలిలో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

అధికారులను ఘనంగా సన్మానించిన సర్పంచ్ ప్రభాకర్ రాజు

ఓజిలి ,మేజర్ న్యూస్ ఓజిలి మండలంలోని కొడవలిపాడు పంచాయతీ పరిధిలో గల చుట్టుగుంట గిరిజన కాలనీలో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ కొండూరు ప్రభాకర్ రాజు ఆధ్వర్యంలో ప్రజలకు పౌర హక్కుల పట్ల అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నూతన తహసీల్దార్ మధుసూదన్ రాజు, మరియు నూతన డిప్యూటీ ఎంపీడీవో ఎస్.కె. జమీర్ భాషలకు సర్పంచ్ కొండూరు ప్రభాకర్ రాజు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అధికారులిద్దరినీ శాలువాలతో కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధికారులు మండల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

టిడిపిలో కష్టపడే వారికే పదవులు..

తిరుపతి, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసే వారికి నామినేటెడ్ పదవులలో తగిన ప్రాధాన్యత ఉంటుందని రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ మన్నూరు సుగుణమ్మ తెలిపారు. రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్గా నియమితులైన కొలక పూడి సుబ్రహ్మణ్యం ను శనివారం మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ఇంటి వద్ద ఆయన స్నేహితులు పార్టీ నాయకులు శాలువాతో సత్కరించి గజ పూలమాలతో ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా సుగుణమ్మ మాట్లాడుతూ గత నాలుగు శబ్దాలుగా సుబ్రహ్మణ్యం తెలుగుదేశం పార్టీలో కార్యకర్తగా ప్రస్థానాన్ని ప్రారంభించి తనకంటూ ఒక గుర్తింపును తెచ్చుకున్నారని పేర్కొన్నారు. పార్టీలో ఆయన చేసిన సేవలను గుర్తించిన అధిష్టానం రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ గా నియమించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు ఆయనను అభినందనలతో ముంచేత్తారు. అభినందనలు తెలిపిన వారిలో తిరుపతి కోపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ బాలసుబ్రమణ్యం రెడ్డి, టిడిపి తిరుపతి పార్లమెంట్ మాజీ అధికార ప్రతినిధి మునిశేఖర్ రాయల్, రామమూర్తి రాయల్, రమణ పార్టీ నాయకులు ఉన్నారు.

ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌కు స్వాగతం

తిరుమల, మేజర్ న్యూస్: తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్. శనివారం రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న ఆయనకు తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ మరియు ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు కలిసి స్వాగతం పలికారు.

పాడి రైతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

టిడిపి మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి

రామచంద్రపురం మేజర్ న్యూస్ పాడి రైతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని టిడిపి మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి అన్నారు శనివారం కుప్పం బాదూరు పశువైద్య శాల ఆవరణలో ఎమ్మెస్సీ మీ డైరెక్టర్ చినబాబుతో కలిసిసికె పల్లి రాల్చరుపేట పంచాయతీలు రైతులకు 50 శాతం సబ్సిడీపై పశువుల దానాలను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల్లో ఎమ్మెల్యే నాని ఇచ్చిన మాట ప్రకారం పశువుల దానాలు అందించారన్నారు మున క రైతులను ప్రభుత్వం అన్ని విధాలు ఆదుకోవడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు రాయల్ చెరువు అభివృద్ధికి 30 కోట్లతో నీటిపారుదల శాఖ అంచనాలను రూపొందించింది అన్నారు. ఈ కార్యక్రమంలో పసి వైద్యాధికారిని భువనేశ్వరి టిడిపి నాయకులు మధుసూదన్ రెడ్డి ప్రభాకర్ కోటేశ్వర్ రెడ్డి మురళీ మోహన్ రెడ్డి రామకృష్ణారెడ్డి వేణు గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

పెన్షన్ పంపిణీ చేసిన కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్

రేణిగుంట మేజర్న్యూస్: ఎన్టీఆర్ బరోసా సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ చేసిన జిల్లా తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్. శనివారం రేణిగుంట మండలం తూకివాకం గ్రామ పంచాయతీలో పంపిణీ చేశారు.

ఓజిలిలో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

అధికారులను ఘనంగా సన్మానించిన సర్పంచ్ ప్రభాకర్ రాజు

ఓజిలి, మేజర్న్యూస్: ఓజిలి మండలంలోని కొడవలిపాడు పంచాయతీ పరిధిలో గల

చుట్టుగుంట గిరిజన కాలనీలో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ కొండూరు ప్రభాకర్ రాజు ఆధ్వర్యంలో ప్రజలకు పౌర హక్కుల పట్ల అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నూతన తహసీల్దార్ మధుసూదన్ రాజు, నూతన డిప్యూటీ ఎంపీడీవో ఎస్.కె. జమీర్ భాషలకు సర్పంచ్ కొండూరు ప్రభాకర్ రాజు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అధికారులిద్దరినీ శాలువాలతో కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధికారులు మండల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆయన కోరారు.

ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను పంపిణీ

నాయుడుపేట, మేజర్న్యూస్: మండలంలోని కావులూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కావులూరు చక్రపాణి, విఆర్ఓ భూధనం రమేష్‌తో కలసి ఎన్టీఆర్ భరోసా

సామాజిక పింఛన్లను పంపిణీ చేశారు. వారు మాట్లా డుతూ సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు కావులూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్‌లను పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు.

బృందావన్ స్కూల్లో మొదటి వార్షికోత్సవం

పలమనేరు మేజర్ న్యూస్: పలమనేరు పట్టణంలోని మదనపల్లి రోడ్డులో జరిగిన బృందావన్ స్కూల్ మొదటి వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం ఆయనకు ఘన స్వాగతం తెలియజేసింది. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగించారు. కాలానికి అనుగుణంగా విద్యా రంగంలో వస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకొని పోటీ ప్రపంచంలో అవకాశాలను అంది పుచ్చుకొని విద్యార్థులు రానించాలని సూచించారు. తదనంతరం నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలను తిలకించి చదువుతోపాటు వివిధ అంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆయన బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సోమశేఖర్ గౌడు, ప్రతాపరెడ్డి, ప్రసాద్ నాయుడు, నాగరాజు రెడ్డి, గణేష్, వెంకట ముని రెడ్డి, మురళి, బి ఆర్ సి కుమార్, కోటేశ్వర్, రాము, రవి,నదీమ్, కిరణ్ పాల్గొన్నారు.

వరుస చోరీలకు పాల్పడిన ఘరానా ముఠా అరెస్ట్

రూ. 14.34 లక్షల విలువైన సొత్తు స్వాధీనం

వరుస చోరీల గుట్టురట్టు చేసిన నాయుడుపేట, పెళ్లకూరు పోలీసులు

నాయుడుపేట, మేజర్న్యూస్: నాయుడుపేట పెళ్లకూరు మండలాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న దొంగల ముఠా ఆట కట్టించారు పెళ్లకూరు పోలీసులు. శనివారం నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి భారీగా బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. నాయుడుపేట రూరల్ సిఐ జి. సంగమేశ్వర రావు, పెళ్లకూరు ఎస్సై దారం ఆదిలక్ష్మి నేతృత్వంలో ఆపరేషన్ విజయవంతం చేశారు. నిందితులు గత రెండు నెలలుగా పెళ్లకూరు, నాయుడుపేట పరిసరాల్లో రెచ్చిపోయారు. కానూరు రాజుపాలెంలోని ఆలయం తాళాలు పగలగొట్టి బంగారు మంగళసూత్రాలు, హుండీ నగదును అపహరించారు. నాయుడుపేట రాజగోపాలపురంలో ఒకే భవనం లోని రెండు పోర్షన్లలో చొరబడి నల్లపూసల దండలు, ఉంగరాలు, వెండి గొలుసులను దోచుకెళ్లారు. కప్పగుంటకండ్రిగలో ఒక ఇంట్లోని బీరువా పగలగొట్టి బంగారు కమ్మలు, మాటీలు, ఉంగరాన్ని దొంగిలించారు. నాయుడుపేట రూరల్ సీఐ సంగమేశ్వరరావు

పర్యవేక్షణలో పెళ్లకూరు ఎస్ఐ దారం ఆదిలక్ష్మి, ఐడీ పార్టీ సిబ్బంది శనివారం ఎన్‌హెచ్-71లోని తాల్వాయిపాడు అండర్ బ్రిడ్జి వద్ద తనిఖీలు చేపట్టారు. అక్కడ అనుమానాస్పదంగా తిరుగుతున్న తమిళనాడుకు చెందిన ఘని మాబాషా, జి. సాయికుమార్ అనే ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా దొంగతనాల విషయం వెలుగులోకి వచ్చింది. నిందితుల నుంచి సుమారు 92 గ్రాముల బంగారం, 120 గ్రాముల వెండి వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ సుమారు రూ. 14,34,400/- ఉంటుందని అధికారులు తెలిపారు. క్లిష్టమైన ఈ కేసును ఛేదించిన సిఐ, ఎస్ఐ మరియు సిబ్బంది పి. తిరుపతి రావు, పి. లోకేష్, కె. వేణులను నాయుడుపేట డీఎస్పీ జి. చెంచుబాబు ప్రత్యేకంగా అభినందించారు.

నామినేటెడ్ పదవులు పొందిన నేతలకు సన్మానం

తిరుపతి మేజర్న్యూస్: తిమ్మినాయుడు పాలెం సింగిల్ విండో చైర్మన్ గా నియమితులైన ముద్దిరెడ్డి నరేష్, శ్రీవేశాలమ్మ ఆలయ పాలకమండలి చైర్మన్‌గా నియమితులైన జగదీష్‌లను టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం నేతృత్వంలో

ఘనంగా సత్కరించారు. శనివారం కోడూరు బాలసుబ్రమణ్యం నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో నామినేటెడ్ పదవులు పొందిన నేతలను సన్మానించడంతోపాటు డైరెక్టర్గా నియమితులైన సంపూర్ణమ్మను శాలువతో సత్కరించి అభినందించారు. పదవులు పొందిన నాయకులందరూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోడూరు బాలసుబ్రమణ్యం సూచించారు. సన్మానించిన వారిలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుల్లెట్ రమణ, రాష్ట్ర కార్యదర్శి పుష్పావతి యాదవ్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బి జి కృష్ణ యాదవ్, పెద్ద గంగమ్మ ఆలయ పాలకమండలి సభ్యులు సతీష్ వార్డు అధ్యక్షులు నందగోపాల్ నాయుడు హేమ సూర్యకుమారి అంకాలమ్మ ఆలయ డైరెక్టర్ పసుపుపర్తి, ప్రమోద్ కుమార్ బాలాజీ లు ఉన్నారు.

కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలు... జిల్లాలో 135 మంది గైర్హాజరు

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్న్యూస్: జిల్లావ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. ఇంటర్ పరీక్షల్లో భాగంగా శనివారం జిల్లాలో జరిగిన హిస్టరీ, బోటనీ-2 పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు 135 మంది గైర్హాజరయ్యారని ఆర్ఐఓ జి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 81 కేంద్రాలలో జనరల్ పరీక్షకు 5033 మందికి 4930 హాజరు కాగా 103 మంది హాజరయ్యారని, 14 కేంద్రాల్లో ఒకేషనల్ పరీక్షకు 1090 మందికి గాను 1058 హాజరు కాగా 32 మంది గైరహాజర య్యారని ఆర్ఐఓ తెలిపారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

సైన్స్ పట్ల ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలి :కళాశాల ప్రిన్సిపల్

యాదమరి, మేజర్న్యూస్: సైన్స్ పట్ల ప్రతి విద్యార్థి పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని కళాశాల ప్రిన్సిపాల్ లలిత తెలిపారు. జాతీయ సైన్స్ దినోత్సవంను కె.గొల్లపలల్ ప్లస్ క్లస్టర్ స్థాయిలో ఘనంగా శనివారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎ.పి.లలిత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శాస్త్రీయ విజ్ఞానం మానవుడి జీవితంలో ఎన్నో మార్పులు తెచ్చింది రాతి పని ముట్ల నుంచి కృత్రిమ మేధో వినియోగం వరకు సైన్స్ అనేక అద్భుతాలు కారణమైంది. ప్రాచీన కాలం నుంచి మన దేశం విజ్ఞానంలో ఎంతో అభివృద్ధి చెందింది. భారతదేశంలో ఎందరో శాస్త్రవేత్త మార్గదర్శకత్వం పూర్వభివృద్ధి కృషి చేశారు అందులో సివి రామన్ ఆవిష్కరించిన భౌతిక శాస్త్రంలో విప్లవత్ మార్పులు తీసుకొచ్చింది. రామన్ ఎఫెక్ట్ ను కనిపెట్టినందుకు గుర్తుగా ఏటా మన దేశంలో ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ సైన్స్ దినోత్సవానికి ముఖ్య అతిథిగా విశ్రాంతి ప్రధానోపాధ్యాయురాలు యం.సరళ మేడం ,అత్మీయ అతిథులు గా 2003-04పదవతరగతి గుండ్లకట్ట మంచి హైస్కూల్‌లో చదవిన లలిత మేడం శిష్యులు గిరిబాబు,హేమాద్రి, హేమకుమార్, పాల్గొన్నారు. సైన్స్ ప్రాజెక్టు లను తిలకించి సంతోషం వ్యక్తం చేసినారు .వీరు పదవ తరగతి పరీక్షలో మొదట మార్కులు వచ్చిన విద్యార్థికి 10వేల రూపాయల ను, సరళ మేడం 5వేల రుపాయలను నగదు ఇస్తామని ప్రకటించినారు. చివరి అతిథులను సత్కారించినారు,పౌండేషన్ స్కూల్ ,ప్రాథమిక ,ప్రాథమికోన్నత, ఉన్నత స్థాయిలో సైన్స్ నమూనాలు, ప్రాజెక్టు లలో ఉత్తమ ప్రదర్శన బహుమతులు ఇవ్వడం జరిగింది. సుమారుగా 75 పైగా ప్రాజెక్ట్ లను ప్రదర్శించడం జరిగింది. వ్యాసరచన,వక్తృత్వ పోటిలోగెలుపొందిన విద్యార్థులకు కూడ బహుమతులు ప్రధాన చేయడంజరిగింది. ఈకార్యక్రమం సైన్స్ టీచర్స్ దామోదర్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, సుధాకర్, మహేష్, ఆషా, రమాదేవి, కె.అరుణ ప్రత్యేక శ్రద్ధ వహించి భారీ ఎత్తున సైన్స్ దినోత్సవం నిర్వహించారు.

పదవీ విరమణ పొందినా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ మీకు అండగా నిలుస్తుంది : జిల్లా ఎస్పీ

- ఫిబ్రవరి -- 2026లో పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులకు ఘన సత్కారం
- జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు చేతుల మీదుగా జ్ఞాపికల అందజేత
- సుదీర్ఘ సేవలకు అభినందనలు కుటుంబ సభ్యుల సమక్షంలో భావోద్వేగ వీడ్కోలు

తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ : తిరుపతి జిల్లా పోలీస్ శాఖలో సుదీర్ఘకాలంగా విశిష్ట సేవలందించిన అధికారులు ఫిబ్రవరి -- 2026 నెలలో పదవీ విరమణ పొందిన సందర్భంగా, వారికి ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ పదవీ విరమణ పొందిన అధికారుల సేవలను ప్రశంసిస్తూ, పోలీస్ శాఖకు వారు అందించిన అమూల్యమైన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా మాట్లాడుతూ, పదవీ విరమణ పొందుతున్న అధికారులు తమ విధుల్లో క్రమశిక్షణ, నిబద్ధత, ప్రజాసేవా దృక్పథంతో పనిచేసి శాఖకు మంచి

పేరు తీసుకువచ్చారని పేర్కొన్నారు. వారి సేవలు యువ అధికారులకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. అనంతరం వారికి జ్ఞాపికలు అందజేసి, శాలువాలతో సత్కరించి, భవిష్యత్తులో శేష జీవితం మంచి ఆరోగ్యంతో పాటు కుటుంబ సభ్యుల తో సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు. దీర్ఘకాలంగా పోలీస్ శాఖకు విశిష్ట సేవలు అందించారు "పదవీ విరమణ అనేది కేవలం విధుల ముగింపు మాత్రమే గాని, పోలీస్ కుటుంబంతో ఉన్న అనుబంధానికి ముగింపు కాదు. మీరు ఎప్పటికీ పోలీస్ కుటుంబ సభ్యులే. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ మీకు అన్ని విధాలుగా తోడుగా నిలుస్తుంది" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు (అడ్మిన్), శ్రీనివాస్ ఏవో సురేష్ బాబు తదితర అధికారులు అసోసియేషన్ ప్రెసిడెంట్ సోము, జాయింట్ సెక్రెటరీ శంకర్ రెడ్డి వారు పాల్గొని పదవీ విరమణ పొందిన అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు.

స్వర్ణముఖిలో ఆగని ఇసుక దోపిడీ

స్వర్ణముఖిలో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

నదిలోనే టెంట్లు వేసి దందా.. పట్టించుకోని యంత్రాంగం

నాయుడుపేట, మేజర్ న్యూస్: నాయుడుపేట పట్టణానికి ఆనుకుని ఉన్న స్వర్ణముఖి నదిలో ఇసుక అక్రమ రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. శనివారం నిబంధనలకు విరుద్ధంగా కొందరు వ్యక్తులు స్వర్ణముఖి నది నుంచి ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను పట్టణంలోని వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారు. యంత్రాలతో లోతుగా తవ్వకాలు జరపడం వల్ల భూగర్భ జలమట్టం పడిపోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్కడే టెంట్లుఏర్పాటు చేసుకుని తిష్టవేశారు. అధికారులు తనిఖీలు చేపట్టి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

కూలీలు కోరిన చోట పని కల్పించాలి

-వలసల నివారణకు ఉపాధి హామీ పనులు

- సామాజిక తనిఖీలో రూ.40,499 రికవరీ

రొంపిచెర్ల మేజర్ న్యూస్ : కూలీలు కోరిన చోట ఉపాధి సిబ్బంది పని కల్పించాలని పీడీ ఎ. రవికుమార్ తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ బహిరంగ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలసల నివారణకు జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. దీనిని ఉపాధి సిబ్బందికి దృష్టిలో ఉంచుకొని కూలీలు కోరిన చోట పనులు కల్పించి, వలసలు నివారించాలన్నారు. అధికారుల సమక్షంలో పనుల పురోగతి, వ్యయ వివరాలు, పనిదినాల సృష్టి తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. మండలంలో 2040 పనులు చేపట్టినట్లు వెల్లడించారు. వాటి ద్వారా సుమారు 4 లక్షల పనిదినాలు సృష్టించగా, రూ. 13.50 కోట్ల వ్యయం ఖర్చు చేసినట్లు తెలిపారు. అయితే సామాజిక తనిఖీల్లో రూ. 46,499 వృధా అయినట్లు తెలిపారు. వీటిని వెంటనే రికవరీ చేయాలని కోరారు. పనుల నాణ్యత, పారదర్శకత, లబ్ధిదారులకు అందుతున్న ప్రయోజనాలపై చర్చించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. సామాజిక తనిఖీల ద్వారా గ్రామీణ ప్రజలకు పారదర్శకత పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా, గ్రామాభివృద్ధి పనులు సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీడీ ఏ. రవి కుమార్, అంబుడ్స్ పర్సన్ వరదరాజులు, ఏపిడీ ఎస్. శ్రీనివాసులు, ఏపీవో బాలమురళి తదితరులు పాల్గొన్నారు.

రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ కు అధునాతన డ్రోన్ వితరణ

చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్: చిత్తూరు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ కు జనసేన పార్టీ సీనియర్ నాయకులు లోచన్ శ్రీరామ్ అదుధునాతన డ్రోన్ ను వితరణ చేశారు. శనివారం చిత్తూరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి, అడిషనల్ ఎస్పీ డా.తరుణ్ పహ్వా, సమక్షంలో చిత్తూరు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నెట్టికంటయ్య కి డీ జే ఐ 3 ఎస్ అడ్వాన్స్ టెక్నాలజీ డ్రోన్ ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా భద్రతే లక్ష్యంగా ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్న ఈ సమయంలో డ్రోన్ వితరణ పోలీసుల పనితీరుకు మరింత బలం చేకూరుస్తుందని, పోలీసు శాఖకు సహకరించిన లోచన్ శ్రీరామ్ కి జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పేదల ఇంటి గడప దాకా సంక్షేమం

- ఎన్టీఆర్ భరోసాలో కలెక్టర్ పర్యటన

లబ్ధిదారుల ఇళ్లకే అధికారులు

- గుడిపాలలో ఎన్టీఆర్ భరోసా ఘన పంపిణీ

గుడిపాల మేజర్ న్యూస్ : గుడిపాల మండలం 197 రామాపురం, రాంబద్రాపురం, గ్రామంలో ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ నేరుగా చేరాలి. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు వంటి బలహీన వర్గాలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు నిజమైన ఆర్థిక భరోసాగా నిలుస్తున్నాయి. ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలి" అని అధికారులకు సూచించారు. ఎంపీపీ గోళ్ళ హరిప్రసాద్ మాట్లాడుతూ, "గుడిపాల మండలంలో ఒక్క లబ్ధిదారుడూ పింఛన్ లేకుండా మిగలకుండా చూడడమే మా లక్ష్యం. గ్రామ స్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే ప్రభుత్వ పథకాలు ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకొస్తాయి" అని తెలిపారు. గుడిపాల మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ , "ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేద కుటుంబాలకు నెలనెలా అండగా నిలుస్తున్నాయి. ప్రజల ముంగిటకే అధికారులు వచ్చి పింఛన్లు అందించడం పాలన ప్రజల దగ్గరకు వచ్చిందనే సంకేతం. ఇలాంటి కార్యక్రమాలు కొనసాగితే ప్రభుత్వంపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతుందిఅని అన్నారు. ఎంపీడీవో శిరీష మాట్లాడుతూ, "ప్రభుత్వ ఆదేశాల మేరకు పింఛన్ల పంపిణీ ప్రక్రియను మండల స్థాయిలో పకడ్బందీగా అమలు చేస్తున్నాం. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటున్నాం. సమస్యలు ఉంటే వెంటనే పరిష్కారం అందిస్తాం" అని చెప్పారు. గుడిపాల మండల తహసీల్దారు శ్రీనివాసులు మాట్లాడుతూ, "గ్రామ స్థాయిలో లబ్ధిదారుల జాబితాలను పూర్తిగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందేలా అధికారులు సమిష్టిగా పనిచేస్తున్నారు. ఎవరు అర్హులై ఉన్నా పింఛన్ అందకపోతే వెంటనే మా దృష్టికి తీసుకురావాలి. అర్హులెవరూ నష్టపోకుండా చూస్తాం" అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని పింఛన్ల పంపిణీని పర్యవేక్షించారు. కలెక్టర్‌తో పాటు ప్రజాప్రతినిధులు స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందించడం గ్రామంలో మంచి స్పందనకు కారణమైంది. ప్రభుత్వం ప్రజల ముంగిటకే వచ్చి సేవలు అందిస్తోందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

దేశ ఆత్మ నిర్భరతకు ఆవిష్కరణలు బలోపేతం

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ఇంధనం, ఆరోగ్యం, ఎలక్ట్రానిక్స్, రక్షణ వంటి వ్యూహాత్మక రంగాలలో పదార్థ శాస్త్రంలోని ఆవిష్కరణలు దేశ ఆత్మనిర్భరతను బలోపేతం చేస్తాయని విసి ప్రొఫెసర్ టాటా నర్సింగరావు అన్నారు. పద్మావతి మహిళా వర్సిటీ, స్కూల్ ఆఫ్ సైన్సెస్ ఆధ్వర్యంలో శనివారం జాతీయ సైన్సు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కన్వీనర్, డీన్, స్కూల్ ఆఫ్ సైన్సెస్ ప్రొఫెసర్ టి.సుధ థీమ్‌ను వివరించి, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, ఆవిష్కరణా తృకతను పెంపొందించడానికి విశ్వవిద్యాలయ విద్యార్థులకు వివిధ శాస్త్ర సంబంధిత పోటీలు నిర్వహించినట్లు తెలిపారు.రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్.ఉష సభను ఉద్దేశించి మాట్లాడుతూ స్టీమ్ రంగాలలో మహిళల పెరుగుతున్న ప్రాముఖ్య తను ప్రస్తావిస్తూ, విద్యార్థినులు శాస్త్రీయ రంగాల్లో చురుకుగా ముందుకు రావాలని ప్రోత్సహించారు. వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ వి. ఉమ సమాజ అభివృద్ధిలో సైన్స్ ప్రాముఖ్యతను వివరించారు. సైన్సు ఎగ్జిబిషన్లో ప్రదర్శనతో విద్యార్థులు ఉత్సాహభరితమైన పోటీలు నిర్వహించారు. వీసీ టాటా నర్సింగరావు ముఖ్య అతిథిగా పాల్గొని "ట్రాన్స్‌లేషనల్ మెటీరియల్స్ రీసెర్చ్ ఆత్మనిర్భరత వైపు ఒక అడుగు" అనే అంశంపై లోతైన ఉపన్యాసాన్ని అందించారు. అంతర శాఖల సహకారం, ఆధునిక పదార్థాల రూపకల్పన, పరిశ్రమ-అకాడమియా భాగస్వామ్యాల ద్వారా ప్రాథమిక పరిశోధనను ప్రాయోగిక అనువర్తనా లుగా ఎలా మార్చవచ్చో వివరించారు. సమాజ అవసరాలను దృష్టిలో ఉంచుకొని సమస్యాపరమైన పరిశోధనపై విద్యార్థులు దృష్టి పెట్టాలని, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని ప్రేరేపించారు. అనంతరం వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేసి, అతిథులను సత్కరించారు.

ఏపీఎన్జీజీవో నూతన మహిళా కార్యవర్గ ఎన్నిక

ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు కేవి.రాఘవులు

చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్. ఏపీఎన్జీజీవో జిల్లా నగర నూతన మహిళా కార్యవర్గ సమావేశం ఎన్నిక జరిగిందని ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు కే వి రాఘవులు తెలిపారు. శనివారం మహిళా ఉద్యోగ ప్రతినిధులు అందరూ సాయంత్రం 4గం.' హోమ్ నందు హాజరుకావడం జరిగినదని, ఈ సందర్భంగా జిల్లా మహిళా విభాగంను ఎన్నుకోవడం జరిగినది. మార్చి 8న జరుపు అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమము కొరకు కార్యాచరణ రూపొందించి ఎక్కువ మంది మహిళా ఉద్యోగులతో నిర్వహించాలని ప్రతిజ్ఞ చేయడం జరిగినది. ఈ క్రింద కనబరచిన మహిళా విభాగపు సభ్యులను ఏకగ్రీవంగా వివిధ శాఖల నుండి ఎన్నుకోబడినవారు, చైర్ పర్సన్ గా బిఆర్ సుజాత ఏవో జడ్పీ చిత్తూరు,కో చైర్ పర్సన్ వి ఎస్ ధనలక్ష్మి టివో ఐటిఐ చిత్తూరు,వైస్ చైర్ పర్సన్స్, డి రేణుక జూనియర్ అనలిస్ట్, కే స్వర్ణకుమారి సూపరింటెన్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ చిత్తూరు, సి. ప్రేమ కుమారి 19 వ వార్డ్ వెల్ఫేర్,ఎస్ ధరణి అగ్రికల్చర్ డిపార్ట్మెంట్, కన్వీనర్ఎ. కె సుమతి ఏ సిటీవో చిత్తూరు, పబ్లిసిటీ సెక్రటరీ ఏ చంద్రకళ సీనియర్ అసిస్టెంట్ బి ఎన్ ఆర్ పేట ఐటిఐ, జాయింట్ కన్వీనర్స్ గా వి సుధావాణి సీనియర్ అసిస్టెంట్ అనిమల్ హస్బెండ్ డిపార్ట్మెంట్ చిత్తూర్, టి లావణ్య కుమారి సీనియర్ అసిస్టెంట్ జడ్పీ చిత్తూరు, ఎల్ అరుణ్ కుమారి వార్డ్ అడ్మిన్ 16త్ చిత్తూరు, ఎల్ వనిత సీనియర్ అసిస్టెంట్, వరలక్ష్మి జూనియర్ అసిస్టెంట్ ఆర్ అండ్ బి చిత్తూరు నియమించబడ్డారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

పలమనేరు మేజర్ న్యూస్ పలమనేరు మండలంలో 5 సి ఆర్ సి సెంటర్స్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఉర్దూ ఉన్నత పాఠశాల, కొలమాసనపల్లి,దొడ్డిపల్లి,బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని (నేషనల్ సైన్స్ డే) జరుపుకున్నారు. ఈ కార్యక్రమాలకు మండల విద్యాశాఖ అధికారులు పి. లీలారాణి, సి. బాలసుందరం హాజరై పాఠశాలలను, సి.ఆర్.సి సెంటర్లను సందర్శించారు. అక్కడ విద్యార్థు ప్రదర్శిచిన విజ్ఞాన శస్త్ర ప్రదర్శనను పరిశీలించడంజరిగిది. విద్యార్థులందరూ కూడా వారి ప్రదర్శనల గురించి వివరించడం జరిగింది. లీలారాణి మాట్లాడుతూ.... ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న శాస్త్రవేత్త సి.వి. రామన్ గారి "రామన్ ప్రభావం" ఆవిష్కరణను స్మరించుకుంటూ జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని, సృజనాత్మక ఆలోచనలు చేయాలని, పాఠశాల ప్రయోగశాలలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సి. బాలసుందరం, విద్యార్థులకు క్రమశిక్షణ, కష్టపడి చదవడం, పట్టుదల అవసరమని తెలియజేశారు. పాఠ్యపుస్తకాల జ్ఞానంతో పాటు ప్రాయోగిక జ్ఞానాన్ని కూడా అభివృద్ధి చేసుకోవాలని ఉన్నత విద్యలో పోటీ పరీక్షల్లో విజయాలు సాధించాలని ప్రోత్సహించారు. జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా వ్యాసరచన, చిత్రలేఖనం వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అదే విధంగా అత్యుత్తమ ప్రదర్శిన కనబరచిన విద్యార్థుల ఎక్సిహిబిట్స్ బహుమతులు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల,పలమనేరు ప్రధానోపాధ్యాయులు శంషీర్, జాయింట్ సెక్రటరీ రజాక్, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, పలమనేరు ప్రధానోపాధ్యాయులు, సుజాత,జాయింట్ సెక్రటరీ రామారాణి, ఉర్దూ హై స్కూల్ షైక్ సబజు సాహెబ్ , జాయింట్ సెక్రటరీ హరి కృష్ణ,సి ఆర్ పి లు గీత, హరిబాబు, అనిల్ ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఆకట్టుకున్న సైన్స్ పరిశోధన నమూనాలు

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ హథీరాంజీ కాలనీలోని చైతన్య భారతి స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ లో సైన్సు పరిశోధన నమూనాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల పరిశోధన ప్రాజెక్టులు ప్రదర్శించి తమ ప్రతిభను చాటారు. విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ సాంకేతిక పరిశోధన రంగాలపై పట్టు సాధించి భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని రిటైర్డ్ ప్రొఫెసర్ బాలసుబ్రమణ్యం ఆకాంక్షించారు. కరస్పాండెంట్ కే జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ పదో తరగతి అందరు విద్యార్థులకు ఒక ముఖ్యమైన మలుపు అని, ఇష్టంతో కష్టపడి చదివి అటు తల్లిదండ్రులకు ఇటు పాఠశాలకు పేరు తీసుకురావాలన్నారు. చదువుతోపాటు క్రమశిక్షణ సంస్కృతి విలువలు నేర్చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి సురేంద్రనాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ విజ్ఞాన మేళా

రొంపిచెర్ల-మేజర్ న్యూస్: రొంపిచెర్ల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి ఆధ్వర్యంలో జాతీయ విజ్ఞాన మేళా జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు పాల్గొన్నారు. విజ్ఞాన మేళా సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సైన్స్ పట్ల ఆసక్తి కలిగి ఉండాలని చెప్పారు. విద్యార్థులు చేసిన ప్రయోగాలను ప్రదర్శించడం జరిగినది. ప్రదర్శన లో ఉత్తమ ప్రదర్శనలు ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు అందజేసినారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు లక్ష్మి, రిజ్వానా , రామ మూర్తి, పురుషోత్తమ రెడ్డి, రఫిబాషా, లాల్నాఅమరా నాయక్, విజయలక్ష్మి, రమేష్, కళ్యాణి, శ్రీనివాసులు, గిరి, మహమ్మద్ అలీ, సుజాత, రెడ్డయ్య పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

తిరుపతి మేజర్ న్యూస్: నగరంలోని కొత్త వీధిలో ఉన్న వెంకటేశ్వర స్వామి భజన మందిరం వద్ద శనివారం భక్తులకు రాష్ట్ర బీసీ సాధికార సమితి నెంబర్ జగన్నాథం, జయపాల్ రఘు రమేష్ ల చేతుల మీదుగా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా జగన్నాథం మాట్లాడుతూ ప్రతి శనివారం నగరంలోని వెంకటేశ్వర స్వామి ఆలయాల వద్ద భజనలు, ప్రార్థనలు చేయడంతో పాటు అన్నదానం చేయడం ఆనవాయితీగా వస్తోందని అన్నదాన ధాత జగన్నాథం తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వామి, చంద్రబోస్ మిత్ర బృందం పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో సైన్సు దినోత్సవం

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ చిన్న బజారు వీధిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు విజయ హాజరై సైన్సు ఎగ్జిబిషన్ ను ప్రారంభించి విద్యార్థులు తయారుచేసిన నూతన ప్రయోగాలను సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సైన్సు ప్రాముఖ్యతను సైన్స్ ఉపాధ్యాయురాలు సిద్ధమ్మ, లత, తనుజ, శోభారాణి విద్యార్థులకు తెలియజేశారు. సర్ సివి రామన్ గొప్పతనాన్ని రామన్ ఎఫెక్ట్ గురించి సైన్స్ ఉపాధ్యాయులు బోధించారు. సీనియర్ ఉపాధ్యాయిని మల్లీశ్వరి ఫ్రెండ్స్ విజ్ఞానం గురించి తెలియజేశారు. ఎన్సిసి భారతి రాబోయే తరాల్లో సైన్స్ గొప్పతనాన్ని విద్యార్థులు ప్రయోగాల వైపు మగ్గు చూపాలని తెలియజేశారు. వివిధ పోటీలలో గెలుపొందిన వారికి సైన్సు ఉపాధ్యాయులు మెమెంటోలు మెడల్స్, ప్రధాన చేశారు.

పర్యావరణ పరిరక్షణకై ప్లాస్టిక్‌ను నిర్మూలిద్దాం

-కమిషనర్ ఎన్.మౌర్య

తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ : పర్యావరణ పరిరక్షణకై ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. రైల్వే కాలనీలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను శనివారం సాయంత్రం కమిషనర్ పరిశీలించారు. పర్యావరణ పరిరక్షణ – ప్లాస్టిక్ నియంత్రణ పై విద్యార్థులు ప్రదర్శించిన నమోనాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థి స్థాయి నుండి అమలు చేస్తున్న ప్లాస్టిక్–రహిత మరియు వ్యర్థ నిర్వహణ కార్యక్రమాలు చాలా బాగున్నాయని తెలిపారు. సింగిల్–యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులు శాస్త్రీయ అవగాహనతో చేయడం సంతోషకరంగా ఉన్నాయని తెలిపారు ఈ కార్యక్రమాలు కేవలం పాఠశాల స్థాయిలోనే కాకుండా, రాష్ట్రానికి మరియు దేశానికి ఆదర్శంగా నిలిచే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని, విద్యార్థులలో చిన్ననాటి నుంచే పర్యావరణ బాధ్యతను పెంపొందించడం ద్వారా కుటుంబాలు, సమాజం కూడా మారుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములై మానవాళికి ముప్పుగా మారుతున్న ప్లాస్టిక్ నియంత్రణకు కంకణ బద్ధులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో రామకృష్ణ మఠం నిర్వాహకులు స్వామి సత్యానంద మహారాజ్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభతో ఆలోచన శక్తి మెరుగుపరుచుకోవాలి

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్: విద్యార్థులలో దాగివున్న ప్రతిభను ఆలోచన శక్తితో మెరుగుపరచుకొని, సృజనాత్మక శక్తిని పెంపొందించుకొని తద్వారా దేశ ప్రగతికి తోడ్పడుతుందని పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణమ్మ అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు కళాశాలలోని వివిధ సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్విమ్స్ కార్డియాలజిస్ట్ డాక్టర్ వి.వనజ హాజరై నేషనల్ సైన్స్ డే నిర్వహించడం వలన విద్యార్థినులలోని నైపుణ్యాలు బయటికి వస్తాయన్నారు. మహిళల పురోగతి, వివిధ రంగాల్లో మహిళల విజయాల గురించి వివరించారు. స్త్రీలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని కూడా వారి వారి ఆలోచన శక్తిని, ప్రతిభను మెరుగుపరచుకోవాలన్నారు. తద్వారా అన్ని రంగాలలో మహిళా శక్తికి ఎదుగుతారన్నారు. కళాశాల సైన్స్ క్లబ్ కన్వీనర్ డాక్టర్. సి. ఉమాదేవి తన ప్రసంగంలో సైన్స్ డే ప్రాముఖ్యత, భారతరత్న సర్ సి.వి.రామన్ "రామన్ ఫలితం" గురించి విద్యార్థినులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ డాక్టర్.సి.భువనేశ్వరి దేవి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్.జి.భద్రమణి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

ఏపీఎస్పీడీసీఎల్ లో వారి సేవలు అమూల్యం..

తిరుపతి సిటీ,మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఎస్పీడీసీఎల్)లో మెరుగైన సేవలందిస్తూ పదవీ విరమణ పొందిన కంపెనీ సెక్రటరీ బివిఎస్ ప్రకాష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. వెంకటప్రసాద్ ల సేవలు అమూల్యమని ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్లు పి.అయూబ్ ఖాన్, కె. గురవయ్య, కె.రామ మోహన్ రావులు పేర్కొన్నారు. ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో బివీఎస్ ప్రకాష్, వెంకట ప్రసాద్ లకు పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ లో వివిధ హోదాల్లో వారు అందించిన సేవలను కొనియాడారు. విధి నిర్వహణలో మెరుగైన సేవలందిస్తూ సంస్థ అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందించారని కొనియాడారు. అనంతరం పదవీ విరమణ పొందిన బివిఎస్ ప్రకాష్, ఏ. వెంకట ప్రసాద్ లు మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ లో వివిధ హోదాల్లో విధుల నిర్వహణలో తమకు సహకరించిన అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారిని సంస్థ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్చాలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణా దేవి, ఎం. ఉమాపతి, యం. మురళీ కుమార్, యం. కృష్ణా రెడ్డి, జనరల్ మేనేజర్లు వెంకటరాజు, సురేంద్ర రావు, శ్రీకాంత్, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎపిఎస్పిడిసిఎల్ లో పలువురికి పదోన్నతులు : ఎపిఎస్పిడిసిఎల్ లో పలువురికి పదోన్నతులు కల్పిస్తూ ఆ సంస్థ చైర్మన్ ఉ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి ఉత్తర్వులు జారీ చేసినట్లు చీఫ్ జనరల్ మేనేజర్ (హెచ్ఆర్ డి) సిహెచ్ రామచంద్రరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎపిఎస్పిడిసిఎల్ తిరుపతి సర్కిల్ లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న పి. రమేష్ కు, కడప సర్కిల్లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న బి మురళీధర రెడ్డిలకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా పదోన్నతి కల్పించారు. తిరుపతి, కడప, శ్రీ సత్య సాయి సర్కిల్స్ లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా విధులు నిర్వహిస్తున్న జి. వెంకటరమణ, ఎన్. మదన్ మోహన్, ఆర్. ప్రవీణ్ కుమార్ యాదవ్ లకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా పదోన్నతి కల్పించారు. అదేవిధంగా కడప, తిరుపతి, నెల్లూరు సర్కిల్స్ లో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్లుగా విధులు నిర్వహిస్తున్న యు.ఎస్.కె. బర్నబాస్, ఏ. శోభ, ఎం. రమేష్ లకు అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్లుగా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఏర్పేడు మండలంలో పెన్షన్లు పంపిణీ చేసిన బొజ్జల రిషిత రెడ్డి

ఏర్పేడు మేజర్‌న్యూస్ : ఏర్పేడు మండలం మర్రి మంద పంచాయతీలో మండల పార్టీ అధ్యక్షుడు పేరం నాగరాజు నాయుడు ఆధ్వర్యంలో ఫంక్షన్లో పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. రిషిత రెడ్డి రాకతో గ్రామంలో కోలాహలం నెలకొంది. తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టి ఆమెకు సాదర ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా బొజ్జల రిషిత రెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ఆదివారం సెలవు దినం కావడంతో లబ్ధిదారులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఒకరోజు ముందుగానే శనివారం పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రేషన్ పంపిణీలో విప్లవాత్మక మార్పులు వల్ల గత ప్రభుత్వంలో రేషన్ ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి ఉండేదని, కూటమి ప్రభుత్వంలో 1 వతేదీ నుండి 15 వ తేదీ వరకు లబ్ధిదారులు తమకు వీలైన సమయంలో రేషన్ తీసుకునే వెసులుబాటు కల్పించామని పేర్కొన్నారు. బియ్యం, జొన్నలు, చక్కెర ప్రభుత్వం అందిస్తున్నదని తెలియజేశారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 4.5 కోట్ల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశామని, ఒక్క ఏర్పేడు మండలంలోనే దాదాపు కోటి రూపాయల సాయం అందిందని ఆమె గుర్తు చేశారు.కార్యక్రమంలో భాగంగా, మల్లాడి డ్రగ్స్ కంపెనీ సహకారంతో మర్రి మంద ఎస్సీ కాలనీకి చెందిన వెంకటేష్ అనే యువకునికి మూడు చక్రాల ఎలక్ట్రిక్ సైకిల్‌ను రిషిత రెడ్డి అందజేశారు. అనంతరం, జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ప్రదర్శనను ఆమె తిలకించి, విద్యార్థుల ప్రతిభను అభినందించారు.

ప్రజల వెంటే మేమంతా : పేరం నాగరాజు నాయుడు : ఏర్పేడు మండల అధ్యక్షుడు పేరం నాగరాజు నాయుడు మాట్లాడుతూ, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కార్యకర్తలందరూ నిరంతరం ప్రజాసేవలో ఉన్నారని తెలిపారు.మౌలిక సదుపాయాల సంబంధించి మండలంలో నేషనల్ హైవే నుండి పంచాయతీ రోడ్ల వరకు అన్నింటినీ మెరుగుపరుస్తున్నామని, ప్రతి గ్రామంలో అర్.ఓ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నామని ప్రకటించారు. ప్రభుత్వ పథకాలు అందడంలో ఎవరికైనా ఇబ్బందులు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గుడిమల్లం దేవస్థానం చైర్మన్ గిరి నాయుడు, సీనియర్ నాయకులు ధనశేజయలు నాయుడు, నైనూరు పున్నారావు, సూర్య నాయుడు, శివశంకర్ రెడ్డి, మోహన్ నాయుడు, బాబు నాయుడు, మహేష్ రెడ్డి, పాపిరెడ్డి, హేమాక్షి, రాఘవేంద్ర, గాలికృష్ణ వేణి, కేకే రమణ, గుణా యాదవ్, క్రిష్ణప్ప మొదలెయర్, కేశినేని సుబ్రహ్మణ్యం, ముని రెడ్డి, సీతవతి ఆచారి, కేశవరెడ్డి, గిరిధర్ రెడ్డి, మునిరెడ్డి, రాజా ,తిరుపాలు, హేమద్రి, శివ, వరదయ్య, భాస్కర్, శిల్ప, తంబి శేఖర్, కన్నెప్ప ఆచారి, మురళీకృష్ణ, వై మనోహర్ నాయుడు, కూటమి నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ ఏకాంబరం

చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్.

చిత్తూరు నగరంలోని కొంగారెడ్డి పల్లి లోని నారాయణ పాఠశాలలో శని వారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ ఏకాంబరం ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణ పాఠశాల ఏజీఎం ఫణి కుమార్, ఆర్ ఐ జుల్ఫీ, అపోలో యూనివర్సిటీ ప్రొఫెసర్స్ డాక్టర్ తిరుమలేష్, హేమాద్రి రెడ్డి, డాక్టర్ రాజశేఖర్ విచ్చేశారు. కార్యక్రమంలో భాగంగా నారా యణ పాఠశాల ఏజీఎం పని కుమార్ మాట్లాడుతూ విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీయడానికి సైన్స్ ప్రయోగాలను నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఏకాంబరం మాట్లాడుతూ ప్రస్తుత సమాజానికి అనుగుణంగా విద్యార్థులలో దాగి ఉన్న శక్తి సామర్థ్యాలను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ పురుషోత్తం, వైస్ ప్రిన్సిపాల్ షర్మిల రూప ఏవో ప్రసాద్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు శ్రీహరికోట రిటైర్డ్ ఎంప్లాయిస్ వినతిపత్రం

సూళ్లూరుపేట మేజర్, న్యూస్: జిల్లా శ్రీహరి కోట రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వారు శనివారం సూళ్లూరు పేట ఎమ్మెల్యే డాక్టర్ విజయ్ శ్రీ ని కలిసి సూళ్లూరుపేట టౌన్ సమస్యలను గురించి వినతిపత్రం సమర్పిం చారు. రైల్వే అండర్ బ్రిడ్జి పూర్తి చేయాలని దానికి మీ సహకారం కూడ అవసరమున్నారు. షార్ సర్కిల్ (హోలీక్రాస్) రద్దీని గురించి యాక్సిడెంట్లు గురించి ప్రస్తావించారు.

రోడ్ల రద్దీ వలన ట్రాఫిక్కు అధికమవడం షాపులు వాళ్ళు రోడ్డు ను ఆక్రమణ చేయడం వలన జనం రోడ్లమీద తిరగ లేని పరిస్థితి ఉందని తెలియజేశారు. షార్ బస్టాండ్ నుండి వైజంక్షన్ వరకు డబుల్ రోడ్డు విత్ డివైడరు ఏర్పాటుకు సహకరించాలని కోరారు. డిప్యూటీ చీఫ్ మినిస్టర్ పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీ ప్రకారం సూళ్లూరుపేట బుచ్చినాయుడు కండ్రిగ ఆర్ అండ్ బి, రోడ్డు వెడల్పు చేయవలసిన అవసరం ఉందని విన్నవించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సాంబశివరావు, పద్మనాభం , తదితరులు పాల్గొన్నారు.